జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 22 మే 2026 | సంపుటి: 19 | సంచిక: 75 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: అష్టమి - 15:09:36 వరకు నక్షత్రంధనిశ్ఠ - 24:50:46 వరకు కరణంకౌలవ - 15:09:36 వరకు, తైతిల - 27:24:43 వరకు పక్షంశుక్ల యోగంబ్రహ్మ - 26:07:47 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గోవధ

**గోవధ నిషేధ చట్టాల ఉల్లంఘనలు కోకొల్లలు**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు**

హైదరాబాద్,మే21(ప్రజాజ్యోతి): తెలంగాణలో గోవధ నిషేధ చట్టాలు ఉల్లంఘనకు గురవుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

మిగతా1 2లో..

## బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు

**119 నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జిల నియామకం**

హైదరాబాద్,మే21(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కోసం అధినేత కేసీఆర్ ఇన్‌ఛార్జిలను ప్రకటించారు. డిజిటల్ పక్రియలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు జరగనుంది. 119 నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జిలను బీఆర్ఎస్ అధినేత నియమించారు. నియోజకవర్గాల ఇన్ ఛార్జిలకు తెలంగాణ భవన్‌లో ఐటీ నిపుణులతో

మిగతా 2లో..

# కనీస వేతనం అమలు

## కార్మికులకు ప్రభుత్వం శుభవార్త

**కనీస వేతనాలు అమలుకు నిర్ణయం**

**కేబినేట్ సబ్‌కమిటీ నిర్ణయాలకు ఆమోదం**

**లబ్దిపొందనున్న 1. 11కోట్ల మంది కార్మికులు**

**బండి తనయుడు భగీరథను పోలీసులే అరెస్ట్ చేశారు**

**కేసీఆర్ ఇంకా ప్రభుత్వంలోనే ఉన్నాడన్న భ్రమలో ఉన్నారు**

**మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్,మే21: కార్మికులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలను వెల్లడించారు. కార్మికుల కనీస వేతనాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయా రని.. అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించామని అన్నారు. సబ్ కమిటీ నివేదించిన అంశాలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరపున శుభాకాంక్షలు. కార్మికులను నాలుగు కేటగిరీలుగా చేశాం. అన్‌స్కిల్డ్, సెమి స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా విభజించాం. వర్క్ జోన్లను మూడు భాగాలుగా విభజించాం. జోన్-1లో మున్సిపల్ కార్పొరేషన్స్, జోన్-2లో మున్సిపాలిటీలు, జోన్-3లో గ్రామీణ ప్రాంతాలను తీసుకుని కనీసవేతనం నిర్ణయించాం అన్నారు. అన్‌స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనాన్ని రూ.12,750 నుంచి రూ.16 వేలకు పెంచాం. సెమి స్కిల్డ్ కేటగిరీలో రూ.13,152 నుంచి రూ.17 వేలకు.

మిగతా 2లో..




## దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత

- సాంకేతికతను దేశానికి పరిచయం చేసిన రాజీవ్
- రాజీవ్‌కు నివాళి అర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మే21(ప్రజాజ్యోతి): దేశం కోసం ప్రాణాలర్పించిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి సీఎంతో పాటు కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సాంకేతిక విప్లవాన్ని దేశానికి అందించిన గొప్ప దార్శనికుడు అని కొనియాడారు. 'కంప్యూటర్, ఐటీ, టెలికామ్‌లను దేశానికి తీసుకువచ్చింది ఆయనే. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తెచ్చారు. రాహుల్‌గాంధీ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసింది. తెలంగాణ సమాజం సోనియాగాంధీ కుటుంబానికి ఎంతో రుణపడి ఉంది. సోనియా సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ

మిగతా 2లో..

## మణుగూరు-రామగుండం రైల్వే లైన్‌కు ఆమోదం?

**రూ. 5,818.45కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మాణం**

**మారుమూల గిరిజన పల్లెలకు పట్టనున్న మహర్దశ**

**రైల్వే ప్రాజెక్టులపై అశ్వినీ వైష్ణవ్‌తో కిషన్ రెడ్డి చర్చ**



న్యూఢిల్లీ,మే21(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో రవాణా రంగాన్ని సరికొత్త ఎత్తుకు తీసుకెళ్లేలా కేంద్ర ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న కీలకమైన మణుగూరు-రామగుండం కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టుకు ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ అధికారికంగా ఆమోదముద్ర వేసింది. దాదాపు రూ. 5,818.45 కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టును పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యం పద్ధతిలో చేపట్టనున్నారు. ఈ కొత్త లైన్ అందుబాటులోకి వస్తే తెలంగాణలోని మారుమూల గిరిజన ప్రాంతాలకు రైల్వే సౌకర్యం దక్కడంతో పాటు, ప్రముఖ పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకు పెద్ద ఉపశమనం లభించనుంది. మొత్తం 207.8 కిలోమీటర్ల పొడవున

మిగతా 2లో..



## ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

**కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి రాక**

**పుణ్యస్నానాలు ఆచరించిన మంత్రులు సురేఖ, శ్రీధర్ బాబు**

కాళేశ్వరం,మే21(ప్రజాజ్యోతి): సరస్వతీ నది అంత్య పుష్కరాలు వైభవంగా ఆరంభమయ్యాయి. గురువారం ఉదయం కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి, మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ పుష్కరాలను ప్రారంభించారు. వీరంతా తొలుత పుష్కరస్నానం ఆచరించి ప్రారంభంచారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి తొలిసారి అంత్య పుష్కరాలు నిర్వహిస్తోంది. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా భారీ టెంట్లు, కూలర్లు సైతం ఏర్పాటు చేశారు. సరస్వతీ ఘాట్‌తో పాటు ప్రధాన ఘాట్ వద్ద స్నానాలు ఆచరించేవారు దుస్తులు మార్చుకొనేందుకు

మిగతా 2లో..

## కొనుగోలు కేంద్రాల్లో మరణమృదంగం

**రైతులు పిట్టల్లా రాలుతున్నా ధాన్యం కొనరా**

**ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడండి సీఎం గారు!**

**23న జరిగే కేబినేట్ భేటీలో అయినా చర్చించండి**

**సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ**




హైదరాబాద్,మే21(ప్రజాజ్యోతి): పంట కొనుగోళ్ల సంక్షోభంపై ఎన్నాళ్లీ మొద్దునిద్ర ముఖ్యమంత్రి గారూ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేబినెట్ మీటింగ్‌లోనైనా కళ్లు తెరవండి అని హితవు పలికారు. రైతుల ప్రాణాలు పోతున్నా.. పంటలు కొనరా..? కొనుగోలు కేంద్రాల్లో కుప్పకూలుతున్నా కనికరించరా అని మండిపడ్డారు. ధాన్యం తగలబెట్టుకుంటున్నా తండ్లాట తీర్చరా అని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కొనుగోలు కేంద్రాల్లో ఈ మరణ మృదంగ

మిగతా 12లో..

## తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వాన

**ఎండల తీవ్రతతో రికార్డు ఉష్ణోగ్రతలు**

**పిడుగురాళ్లలో 48.1, ముత్తారంలో 46.5 డిగ్రీలు నమోదు**

**రామగుండం.. అగ్నిగుండం, ఎండల తీవ్రతతో ప్రజలు బెంబేలు**



హైదరాబాద్/విజయవాడ, మే21(ప్రజాజ్యోతి): ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ఎండల తీవ్రతతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కుంపటిని తలపిస్తున్నాయి. ఏపీ, తెలంగాణలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగాయి. అంతకంతకూ ఎండ తీవ్రత పెరిగిపోయి రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రజలు బయటకు అడుగుపెట్టాలంటేనే బాబోయో ఎండ అనే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆకాశం నుంచి నిప్పుల వర్షం కురిపిస్తున్నాడా అన్నట్లుగా ఉష్ణోగ్రతలు రోజురోజుకూ రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి. గురువారం రాష్ట్రంలో పలుచోట్ల

మిగతా 12లో..

## విజయ్ కేబినేట్‌లో కొత్తగా 23మందికి చోటు

**ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మంత్రి యోగం**

చెన్నై,మే21(ప్రజాజ్యోతి): తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే పార్టీ అధినేత విజయ్ తన కేబినెట్‌ను విస్తరించారు. కొత్తగా 23 మంది ఎమ్మెల్యేలు నేడు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. 21 మంది టీవీకే ఎమ్మెల్యేలతో పాటు మిత్రపక్షం కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటుదక్కింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, తనకు మద్దతిచ్చిన కాంగ్రెస్‌తో పాటు ఐయూఎమ్ఎల్, వీసీకే పార్టీలకు కూడా సీఎం విజయ్ కేబినెట్ బెర్తు ఆఫర్ చేశారు. అయితే, మరికొంతకాలం తరువాత ఐయూఎమ్ఎల్, వీసీకేలు కేబినెట్‌లో చేరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. సీపీఐ, సీపీఎంలను కూడా సీఎం విజయ్ మంత్రివర్గంలోకి ఆహ్వానించినట్టు మంత్రి ఆధవ్ అర్జున తెలిపారు. వీసీకే చీఫ్




మిగతా 2లో..

# సంపాదకీయం

## రేవంత్ ఆలోచనకు తగ్గట్లుగా ఫ్యూచర్ సిటీ కదిలేనా ?

రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నరేళ్లు దాటింది. ఇక రేవంత్ రెడ్డికి ఉన్నది కేవలం రెండేళ్ల కాలం మాత్రమే. ఈ రెండేళ్లలో ఆయన అనుకున్న పనులు నెరవేరుస్తారా అన్నది అనుమానమే. ఎందుకంటే ఈ రెండున్నరేళ్లలో గట్టిగా ఒక నిర్మాణాత్మక పనికూడా చేపట్టలేదు. ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయాలేదు. ఎందుకంటే కేవలం సంక్షేమాలతో నెట్టుకు వస్తున్నారు. రేషన్ కార్డులు పెంచడం, సన్నబియ్యం ఇవ్వడం, రైతు భరోసా వేయడం వంటివన్నీ అభివృద్ధి కిందకు రావు. ఈ క్రమంలో ఆయన పెద్ద పనిని తలన పెట్టుకున్నారు. అదే ఫ్యూచర్ సిటీ. ఇప్పుడున్న హైదరాబాద్ ఇంతగా పెరగడానికి కొన్ని దశాబ్దాలు పట్టింది. మెల్లాగా ఇది అల్లుకుంటూ పోవడం వల్ల పెరిగందే తప్ప రాత్రికి రాత్రి పెరగలేదు. చంద్రబాబు సైబరాబాద్‌కు బీజం వేసినా, ఇవాళ ఓఆర్ఆర్ వరకు నగరం విస్తరించడానికి దాదాపు రెండున్నర దశాబ్దాల కాలం పట్టింది. అందువల్ల ఒక సిటీని కట్టాలంటే అనుకున్నంత ఈజీగా అమాంతంగా కట్టలేం. అమరావతి కోసం నిధులు ఉండీ చంద్రబాబు నానా తంటాలు పడుతున్నారు. మధ్యలో జగన్ మావిగన్ అంటూ కొత్త పల్లవి అందుకున్నారు. అమరావతి ఇప్పట్లో పూర్తి అయ్యేలా లేదు. పోలవరం కట్టడానికి దాదాపు 15 ఏళ్లు పట్టింది. నిధులు ఉండి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తే ప్రణాళికా బద్దంగా ముందుకు సాగవచ్చు. కానీ ఫ్యూచర్ సిటీ కోసం రూపాయి కూడా వెచ్చించడానికి లేదు. నిధుల లేమి రాష్ట్రాన్ని పట్టి పీడిస్తోంది. అక్కడ భూములు సేకరించి ఉన్నాయి కనుక ఫ్యూచర్ సిటీ కట్టేయలేం. కొన్ని కార్యాలయాలు తరలించినా, కొందరికి భూములు కేటాయించినా ఇది సాధ్యం అయ్యే పనికాదు. దీనికి తోడు కేవలం రెండంటే రెండేళ్ల కాలం మాత్రమే ఉంది. ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, నెట్ జీరో తరహాలో రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇందులో ఎలాంటి రాజీ పడొద్దని కూడా చెప్పారు. ఈ మేరకు ప్రపంచస్థాయి నగరాలను అధ్యయనం చేసి ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. ఇప్పటికే అక్కడ ఓ ఈవెంట్ నిర్వహించి, పెట్టుబడిదారులను ఆహ్వానించినా, అక్కడ ఎలాంటి మౌళిక వసతులు లేకుండా ఎలా అడుగు వేస్తారో అధికారుకలకు కూడా అర్థం కాదు. ఫ్యూచర్ సిటీలో భూ కేటాయింపులు, పరిశ్రమల ఏర్పాటు అంశాలపై ఎన్ని ఆదేశాలు జారీ చేసినా నిర్దిష్ట ప్రణాళిక మేరకు ముందుకు సాగాల్సి ఉంటుంది. ప్రజాప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టుల కోసం 500 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు. మౌలిక సదుపాయాల నిర్మాణం తర్వాతే భూ కేటాయింపులు జరపాలన్నారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకువచ్చేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను కూడా తీసుకొద్దామని, అవసరమైతే ప్రధాని నరేంద్రమోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దామన్నారు. జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమల నిర్మాణం ప్రారంభించేలా నిబంధనలు రూపొందించాలన్నారు. పెట్టుబడులను ఆకర్షించటం కోసం 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరిట ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని, దీనికి లోగో, వెబ్‌సైట్ రూపొందించాలని ఆదేశించారు. పెట్టుబడులకు ముందుకొచ్చేవారికి ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను తీసుకురావాలని, గ్రూప్-1 స్థాయి అధికారులను నియమించాలన్నారు. ఇవన్నీ బాగానే ఉన్నా, అక్కడ మౌళిక వసతులు, ముఖ్యంగా రోడ్లు, నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలను పెద్ద ఎత్తున చేపట్టాల్సి ఉంటుంది. బుల్లెట్ ట్రెయిన్ ప్రాజెక్టు కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసినా, అందుకు కేంద్రం త్వరగా నిధులు విడుదల చేయాల్సి ఉంది. 1500 ఎకరాల్లో డేటా సిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఫ్యూచర్ సిటీ దేనికి ప్రాధాన్యం అన్నది కూడా ముఖ్యమే. ఇప్పటికిప్పుడు అక్కడికి వెళ్లి ఉండలేం. అక్కడ ఎలాంటి మౌళిక వసతులు లేకుండా ఎవ్వరు కూడా ఉండలేరు. ఇది ఓరకంగా చెప్పాలంటే త్రిశంకు స్వర్గాన్ని సృష్టించడమే అవుతుంది. 2029లో జరిగే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని... పదిన్నరేళ్లు సీఎంగా పనిచేసి రికార్డు సృష్టిస్తానని రేవంత్‌రెడ్డి ఇటీవలే ప్రకటించారు. బహుశా ఇదే ధీమాతో మరో పదేళ్లకు దీని గురించి ప్లాన్ వేసుకున్నారా అన్నది తెలియదు. ఒకవేళ సిఎం రేవంత్ రెడ్డిని ప్రజలు మరోమారు గెలిపించక పోతే ఫ్యూచర్ సిటీ ఫ్యూచర్ ఏంటన్నది ప్రశ్నార్థకం. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా ఎవరు సిఎం అన్నది అప్పుడే నిర్ణయిస్తారు. ఒక్క వైఎస్ విషయంలో మాత్రమే రెండో ఆలోచన లేకుండా ఆయనను సిఎం చేశారు. అధిష్ఠానం ఎవరిని నిర్ణయిస్తే వారే ముఖ్యమంత్రి అని ప్రకటించడం కాంగ్రెస్ ఆనవాయితీ. దీనికి భిన్నంగా, వచ్చే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రి అని రేవంత్‌రెడ్డి ప్రకటించుకున్నారు. ఆయన చేసిన ఈ ప్రకటన కొంతమంది కాంగ్రెస్ నాయకులకు మింగుడు పడకపోవచ్చు. అయితే తనకు తాను ఇలా ప్రకటించుకున్నా, పరిస్థితులు మన చేతుల్లో లేవు. తమిళనాడు, కేరళ, బెంగాల్ పరిస్థితులు చూశాం. వచ్చే రెండేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. కొంతమంది మంత్రులు సమాంతర వ్యవస్థలను నడుపుతున్నారన్న విమర్శ ఉంది. కాబట్టి నిర్మాణాత్మక వైఖరి అవసరం. అందుకు అనుగుణంగా కార్యాచారణ కావాలి. ప్రజల్లో ఇమేజ్ సంపాదించాలి. ఇవన్నీ చేసి, మళ్లీ అధికారంలోకి వస్తేనే ఫ్యూచర్ సిటీపై ప్రభావం ఉంటుంది. లేకుంటే ఈ రెండేళ్ల స్వల్ప కాలంలో ఇది మనుగడలోకి రావడం ముమ్మాటికీ సాధ్యం కాకపోవచ్చు.

# కనీస వేతనం అమలు



మొదటిపేజీ తరువాయి..

. స్కిల్డ్ కేటగిరీలో రూ.13,772 నుంచి రూ.18,500కు పెంచాం. హైలీ స్కిల్డ్ కేటగిరీలో రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచాం. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్ 1, 2026 నుంచి అమలవుతుంద ని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారిగా కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం ఇది. గత ప్రభుత్వం తన బాధ్యతను వదిలేసింది. మా ప్రభుత్వం బాధ్యతతో వారి ప్రయోజనం కోసం నిర్ణయం తీసుకుంది. కార్మిక నాయకుడంటే వెంకటస్వామి గుర్తొస్తారు. ఆయన వారసుడిగా మంత్రి వివేక్ వెంకటస్వామి.. కార్మికుల సంక్షేమం కోసం మంచి నిర్ణయం తీసుకున్నారు. యువతకు నేను ఒకటే సూచన చేస్తున్నా. ఐటీ, అమెరికా అనే ఆలోచనను వీడండి. ఉద్యోగాలు రాని, ఉపాధి అవకాశాలు లేని చదువులు వ్యర్థం. సాంకేతిక నైపుణ్యంతో జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి ఇతర దేశాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహిస్తోంది. ఆ దిశగా యువత దృష్టి సారించాలని సూచించారు. ప్రజా సమస్యలను, దేశాల మధ్య యుద్ధాన్ని బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయ కోణంలో చూస్తోంది. అందుకే ఎన్నికలు అయిపోగానే పెట్రోల్, డీజిల్ ధరలను రోజుకోసారి పెంచుతున్నారు. మా ప్రభుత్వం ప్రతి అంశాన్నీ దీర్ఘకాలిక దృష్టితో చూస్తుంది. అందుకే కార్మికుల కనీస వేతనం పెంపుపై నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు పక్రియ 80 శాతం పూర్తయింది. ఇంకా 20 శాతం మిగిలి ఉంది. ఆ పక్రియ కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. బీఆర్ఎస్ నేతలు మానవత్వం మరిచిపోయి వ్యవహరిస్తున్నారు. రైతుల విషయంలో శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. రాజకీయాల కోసం మరీ ఇంత దిగజారి వ్యవహరిస్తారా?. నిజంగా రైతులపై ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. పోక్సో కేసులో బండి భగీరథ్‌ను పోలీసులే అరెస్ట్ చేశారని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడిని అప్పగించి ఉంటే తమ ఇంట్లోనే అప్పగించి ఉండేవారు. పోక్సో కేసులో ఏదో సాధించినట్లు బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే ఎన్నికల్లో ఓడించాలి.. అంతేకాని దిగజారి ప్రవర్తించొద్దు. కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ దొరికినా నోటీసు ఇచ్చి విచారించాం. బండి భగీరథ్ విషయంలోనూ నోటీసులు ఇచ్చి విచారణ చేస్తున్నాం. పోక్సో కేసులో పోలీసులు ప్రొసీజర్ ప్రకారమే వ్యవహరిస్తున్నారు. కేటీఆర్ ఇంకా కల్వకుంట రాజ్యాంగంలోనే ఉన్నానని అనుకుంటున్నారని అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ దిగిపోయి చాలా రోజులు అయ్యింది. పార్టీ మీటింగ్ కోసం జగిత్యాలకు వెళ్లిన కేసీఆర్.. రాష్ట్రంలో ఇంత పెద్ద సంఘటన జరిగితే ఎందుకు బయటకు రాలేదు?. కులగణన విషయంలో సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. తెలంగాణ నిర్ణయాన్ని ఉన్నత న్యాయస్థానం సమర్థించడం మాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాం. తెలంగాణలో జనగణనతో పాటు కులగణన చేసి అన్ని వివరాలు ప్రజల ముందుంచాం. 'జనగణనలో కులగణన' విషయంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచింది. మోదీ ప్రభుత్వం తక్షణమే జనగణనలో కులగణన చేర్చి బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలి' అని అన్నారు.

## దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత

మొదటిపేజీ తరువాయి..

సాకారమైంది. మహిళా రిజర్వేషన్ల అమలు బిల్లులో మోదీ సర్కార్ కుయుక్తులు పన్నింది. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు డీలిమిటేషన్‌తో లింక్ పెట్టారు. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి.. మహిళా బిల్లును ఎన్డీఏ ప్రభుత్వం మళ్లీ పార్లమెంట్‌లో పెట్టాలని సీఎం డిమాండ్ చేశారు. దేశంలో సాంకేతికతను తీసుకొచ్చిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశంలో మహిళా రిజర్వేషన్లు తీసుకొచ్చారని తెలిపారు. సరళీకృత విధానాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ అని చెప్పు కొచ్చారు. సోనియా గాంధీ సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ కల సాకారమైందని సీఎం అన్నారు. తెలంగాణకు గాంధీ కుటుంబంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. అది కుటుంబ సంబంధం కంటే ఎక్కువని తెలిపారు. తెలంగాణ ఉన్నంత వరకు ప్రజలు గాంధీ కుటుంబాన్ని గుర్తు చేసుకుంటారని అన్నారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు తీసుకురావాలన్నారు. తక్షణమే ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేసి లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండియా కూటమి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందన్నారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో రాజకీయాలు చేయాలనుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎంతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు... రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దానం నాగేందర్, అంజన్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

తాత్కాలిక గదులను 300కు పైగా ఏర్పాటు చేశారు. నదిలో లోతులోకి వెళ్లకుండా భద్రతా చర్యల్లో భాగంగా తాళ్లతో హద్దులు ఏర్పాటు చేశారు. జూన్ 1 వరకు ప్రతిరోజు సాయంత్రం హారతి ఉంటుంది. అంత్య పుష్కరాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రాణహిత, గోదావరి నదుల్లో అంతర్వాహినిగా సరస్వతి నది ప్రవహిస్తున్న ప్రాంతంగా కాళేశ్వరం ప్రసిద్ధి చెందింది. దేశంలో సరస్వతి నది ఉన్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, రెండోది కాళేశ్వరంలోనే. అక్కడ కుంభమేళా నిర్వహించటం ఆనవాయితీ. కాగా, తెలంగాణలో తొలిసారి అంత్య పుష్కరాలకు సైతం ప్రాధాన్యమిచ్చి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయటం విశేషం. ఆది పుష్కరాల్లో నది స్నానం ఆచరించటం.. పితృతర్పణాలు ఇవ్వడం ఎలా ఫలితాలొస్తాయో.. అంత్య పుష్కర సమయంలోనూ ఆయా కార్యక్రమాలతో అవే ఫలితాలుంటాయని పండితులు చెబుతున్నారు.



## బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు

మొదటిపేజీ తరువాయి..

డిజిటల్ శిక్షణ ఇవ్వనున్నారు. సభ్యత్వ నమోదు కోసం డిజిటల్ యాప్‌ను రూపొందించారు. తెలంగాణ భవన్‌లో శిక్షణ తర్వాత.. పార్టీ జిల్లా కార్యాలయాల్లో పార్టీ ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జిల ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాలను నిర్వహించనున్నారు. పోలింగ్ బూత్‌కు ఇద్దరు చొప్పున వారం రోజుల పాటు శిక్షణ శిబిరాలు నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. డిజిటల్ సభ్యత్వ నమోదు శిక్షణ పూర్తయిన తర్వాత.. సభ్యత్వ పునరుద్ధరణను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రారంభించనున్నారు.

## హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గోవధ

మొదటిపేజీ తరువాయి..

రాంచందర్ రావు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా హైదరాబాద్‌లో గోవుల అక్రమ రవాణా, వధ జరుగుతోందని అన్నారు. చట్టాలు ఉన్నప్పటికీ కొందరు కావాలనే వాటిని ఉల్లంఘిస్తున్నారని ఆయన మండిపడ్డారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గోవధ జరుగుతోందని రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గోమాత రక్షణ కోసం శాంతియుతంగా పనిచేస్తున్న గోరక్షకులు, బీజేపీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని రాంచందర్ రావు ఆరోపించారు. గోరక్షకులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, అరెస్టు చేసిన కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ కార్యకర్తలపై విధించిన బైండోవర్ చర్యలను వెంటనే రద్దు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రాంచందర్ రావు సూచించారు. గోవధకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ÷రిలీసులు పక్షపాత ధోరణిని విడిచిపెట్టి చట్టాన్ని అందరికీ సమానంగా అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు. గోమాత హిందువుల జీవన విధానంలో పవిత్రమైన భాగమని, పండుగల పేరుతో గోవధ చేస్తే సహించబోమని హెచ్చరించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే శక్తులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో గోవధ నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన తమ కార్యకర్తలను వెంటనే విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

## విజయ్ కేబినేట్‌లో కొత్తగా 23మందికి చోటు

మొదటిపేజీ తరువాయి..

తోల్ తిరుమావళన్ మంత్రివర్గంలో చేరాలని తాము ఆశిస్తున్నట్టు కూడా పేర్కొన్నారు. మే 10న జరిగిన




ప్రమాణస్వీకారంలో విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఇక తమిళనాడు కేబినెట్‌లో గరిష్ఠంగా 35 మంది మంత్రులకు అవకాశం ఉంది. తాజాగా 23 ఎమ్మెల్యేలు మంత్రులుగా చేరడంతో మంత్రి వర్గం సంఖ్య 32కు చేరింది. దీంతో, మరో ముగ్గురు ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటుదక్కే ఛాన్స్ ఉంది.

## మణుగూరు-రామగుండం రైల్వే లైన్‌కు ఆమోదం?

మొదటిపేజీ తరువాయి..



నిర్మించనున్న ఈ సరికొత్త రైల్వే లైన్ మంథని, భూపాలపల్లి, తాడ్వాయి, గోపాలరావుపేటలతో పాటు ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర జరిగే మేడారం మీదుగా వెళ్లనుంది. ప్రస్తుతం మణుగూరు నుండి రామగుండం వెళ్లాలంటే భద్రాచలం రోడ్ (కొత్తగూడెం), కాజీపేట మీదుగా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. కానీ, ఈ కొత్త లైన్ పూర్తయితే మణుగూరు-రామగుండం మధ్య ఏకంగా 90 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. దీనివల్ల ప్రయాణికులకు సమయం, డబ్బు భారీగా ఆదా అవుతాయి. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరతో పాటు, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వెళ్లే భక్తులకు కనెక్టివిటీ మరింత సులభతరం కానుంది. ఈ ప్రాజెక్ట్ ముఖ్యంగా ములుగు, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని వెనుకబడిన మారుమూల గిరిజన ప్రాంతాలకు ఒక పెద్ద వరంగా మారబోతోంది. దశాబ్దాలుగా రైలు ముఖం చూడని ఎన్నో గ్రామాలకు ఈ లైన్ ద్వారా రైల్వే కనెక్టివిటీ లభిస్తుంది. కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, ఈ ప్రాంతంలో లభించే బొగ్గు, ఖనిజాలు, ఎరువులు , ఇతర పారిశ్రామిక సరుకు రవాణాకు ఈ రైల్వే లైన్ అత్యంత కీలకంగా మారనుంది. దీనివల్ల సింగరేణి బొగ్గు గనుల రవాణా మరింత వేగవంతం కానుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేసేందుకు రైల్వే శాఖ సరికొత్త ప్లాన్ సిద్ధం చేసింది. డీపీఆర్ తయారీ, భూసేకరణ, వివిధ ప్రభుత్వ శాఖల నుండి అనుమతులు తీసుకునే బాధ్యతలను రైల్వే శాఖ చూసుకుంటుంది. అయితే, ప్రాజెక్ట్ నిర్మాణం , నిధుల సమీకరణ పనులను ప్రైవేట్ భాగస్వామ్య సంస్థకు అప్పగిస్తారు. దీనికోసం రైల్వే శాఖ త్వరలోనే టెండర్లను ఆహ్వానించనుంది. ఈ ప్రాజెక్ట్ టైమ్‌లైన్ ప్రకారం.. మొదటి ఏడాదిలో పూర్తిగా భూసేకరణ పక్రియను పూర్తి చేసి, ఆ తర్వాత నాలుగు సంవత్సరాల్లో అంటే మొత్తం ఐదేళ్ల వ్యవధిలో ఈ కొత్త రైల్వే లైన్‌ను అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇదిలావుంటే కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించారు. తెలంగాణలో రైల్వేప్రాజెక్టుల పురోగతి, కొత్త ప్రాజెక్టులు, ఎలక్ట్రిఫికేషన్ తదితర ప్రాజెక్టులపై మాట్లాడారు. ఈ సమావేశంలో తెలంగాణలోని 42 ప్రధాన రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులకు సంబంధించి వివరంగా చర్చించారు. హైదరాబాద్ నగరంతో పాటుగా, చుట్టుపక్కల ప్రాంతాల ప్రయాణికులకు కీలకమైన రవాణా సౌకర్యంగా ఉన్న విషయంపై మాట్లాడారు. టైమింగ్స్ రెగ్యులరైజేషన్, సౌకర్యాలను మరింత మెరుగు పరిచేలా చొరవ తీసుకోవాలని తాను కోరానని.. దీనికి కేంద్ర రైల్వేమంత్రి సానుకూలంగా స్పందించారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి తదనుగుణంగా ఎంఎంటిఎస్ మెరుగుపరచడం కోసం చర్యలు తీసుకుంటామని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో కొత్త రైల్వేలైన్లు, హైస్పీడ్ రైల్ కారిడార్ పనుల పురోగతి తదితర అంశాలు కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో తెలంగాణలో రైల్వేల అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి అంకితభావంతో పనిచేస్తోందని వెల్లడించారు. రానున్న రోజుల్లోనూ రైల్వేనెట్‌వర్క్ పెంచడం, ప్రజలకు సౌకర్యాల అభివృద్ధిలో పూర్తి సహకారం ఉంటుందని రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

## శిశు సంక్షేమ కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ నగేష్





**నేరడిగొండ, మే 21 (ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఏర్పాటు చేసిన మాతా శిశు సంక్షేమ కేంద్రాన్ని తల్లులు పిల్లలకు పాలిచ్చే గది ని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల నుంచి ఆసుపత్రికి వచ్చే బాలింతలు, తల్లుల సౌకర్యార్థం ఈ ప్రత్యేక గదిని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రాజు, మాజీ జడ్పిటిసి పతంగి బ్రహ్మానందం, భాజపా మండల అధ్యక్షులు ఆకుల రాజశేఖర్, జిల్లా కార్యదర్శి గాదె శంకర్, దక్షిణ మధ్య రైల్వే బోర్డ్ మెంబర్ గణేష్ భోసారె, గుడిహత్నూర్ భాజపా మండల అధ్యక్షులు శివ, మండల ఉపాధ్యక్షులు అడెపు రమేష్, గూడ రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, మాజీ సర్పంచ్ కోట్నాక్ కోటేశ్వర్ లతో పాటు పలువురు ప్రభుత్వ అధికారులు, వైద్య సిబ్బంది మరియు నాయకులు పాల్గొన్నారు.

## నేరడిగొండలో టిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే



**నేరడిగొండ మే 21 ప్రజా జ్యోతి :** తెలంగాణ రక్షణ సేన (టీఆర్ ఎస్) పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'జెండా పండుగ' వేడుకలు బోథ్ నియోజకవర్గంలో అంబరాన్నంటాయి. పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితక్క ఆదేశాల మేరకు.. ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలో గురువారం జెండా పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బోథ్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు పార్టీ జెండాను సగర్వంగా ఆవిష్కరించారు. ఉద్యమ స్ఫూర్తిని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటిచెప్పేలా సాగిన ఈ ఉత్సవాల్లో పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, మండల కేంద్రాల్లో పార్టీ జెండాలను ఎగురవేసి, తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు మాట్లాడుతూ.. కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపేందుకే ఈ జెండా పండుగను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. ప్రతి గల్లీ, గ్రామం, తండాలు మరియు గూడాలు తోరణాలు, రంగురంగుల జెండాలతో ముస్తాబయ్యాయి. ఉదయం నుంచే ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొని, వేడుకలను విజయవంతం చేశారు.

## గుడిహత్నూర్‌లో రైతులకు.. ఆధునిక వసతులతో మార్కెట్ సౌకర్యం

**- డీసీసీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్**
**- వెజిటేబుల్ మార్కెట్ స్థలం పరిశీలన**



**గుడిహత్నూర్ మే 21, (ప్రజా జ్యోతి) :** గుడిహత్నూర్ మండల కేంద్రంలో రైతులకు ఆధునిక వసతులతో కూడిన మార్కెట్ సౌకర్యాన్ని కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ పేర్కొన్నారు. గుడిహత్నూర్ మండల కేంద్రంలో మంజూరయినా మోడల్ వెజిటేబుల్ మార్కెట్ నిర్మా ణ స్థలాన్ని గురువారం ఆయన స్థానిక నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో ప్రజలు, కూరగా యలు, ఇతర పంటలు సాగు చేస్తున్న రైతుల అవస రాలకు అనుగుణంగా సువిశాలమైన, అన్ని హంగుల తో కూడిన వెజిటేబుల్ మార్కెట్ నిర్మిస్తున్నామని చెప్పారు. స్థానిక ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందుల ను అధిగమించేందుకు ఈ మోడల్ మార్కెట్ నిర్మాణం ఎంతగానో దోహదపడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మార్కెట్ నిర్మాణంతో ఉద్యోగ అవకాశా లతో పాటు మండలంలో నూతన ఉపాధి అవకాశాలు ఏర్పడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిహత్నూర్ సర్పంచ్ ఆడే శీల, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తొడసం దౌలత్ రావు, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మల్యాల కరుణాకర్ మండల కాంగ్రెస్ నాయకులు నాగనాథ్ అప్ప, అంకత్ రవి, కరాడ్ బ్రహ్మానందం, ఆడే జైపాల్, మహేందర్, జాదవ్ రాధే శ్యామల, చిట్యాల గంగన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

**- వొడ్నాల శ్రీనివాస్**



**రామకృష్ణాపూర్, మే 21(ప్రజా జ్యోతి) :** రాజీవ్ గాంధీ దేశాన్ని ఆధునిక భారతంగా తీర్చిదిద్దేందుకు చేసిన సేవలు చిరస్మరణీయమని క్యాతనపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ అన్నారు. గురువారం రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కంప్యూటర్, టెలికాం, ఐటీ విప్లవానికి రాజీవ్ గాంధీ పునాది వేశారని, 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి కృషి చేశారని కొనియాడారు. నెహ్రూ ఆధునిక భారతానికి పునాది వేస్తే, ఇందిరాగాంధీ దేశ సమైక్యత కోసం ప్రాణత్యాగం చేశారని, రాజీవ్ గాంధీ దేశాన్ని 21వ శతాబ్దం వైపు నడిపించారని గుర్తు చేశారు. గాంధీ కుటుంబ త్యాగాలను విమర్శించడం దురదృష్టకరమని, సెక్యులర్ భారత నిర్మాణానికి కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దాముక శిరీష, గుర్రం శ్రీనివాస్, భీమ మల్లేష్, జిల్లా అధికార ప్రతినిధి అబ్దుల్ అజీజ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యాటక అభివృద్ధికి యువ ఇన్ఫ్లుయెన్సర్ల భాగస్వామ్యం అభినందనీయం









**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, మే 21, (ప్రజా జ్యోతి) :** జిల్లాలోని పర్యాటక విశేషాల ను ప్రపంచానికి పరిచయం చే యాలనే లక్ష్యంతో ప్రభుత్వం వినూత్నంగా నిర్వహించిన ప్ర జాపాలన ప్రగతి ప్రణాళికలో భాగమైన "99 రోజుల డిజిట ల్ టూరిజం ఛాలెంజ్ -- రీల్స్ కాంపిటీషన్" విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భం గా గురువారం స్థానిక టి టి డి సి హాల్ లో నిర్వహించిన ప్ర త్యేక కార్యక్రమంలో జిల్లా కలె క్టర్ రాజర్షి షా పాల్గొని విజేత లకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశా రు. ఈ సందర్భంగా జిల్లా కలె క్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని చారిత్రక దేవాలయాలు, అట వీ ప్రాంతాలు, ప్రకృతి అందా లు, గిరిజన సంస్కృతి, సంప్ర దాయాలు, స్థానిక పండుగల ను డిజిటల్ మీడియా వేదిక గా దేశవ్యాప్తంగా పరిచయం చేయడమే ఈ కార్యక్రమం ప్ర ధాన ఉద్దేశమని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా యు వత పర్యాటక రంగ అభివృద్ధి లో భాగస్వాములు కావడం ఆనందదాయకమన్నారు. పోటీలో పాల్గొన్న ఇన్ఫ్లుయె న్సర్లు, కంటెంట్ క్రియేటర్లు రూ పొందించిన వీడియోల నాణ్య త, సమయపాలన, సోషల్ మీడియాలో వచ్చిన అత్యధిక వీక్షణల ఆధారంగా విజేతల ను ఎంపిక చేసినట్లు తెలిపా రు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సృజనాత్మకంగా ఉపయోగిం చి జిల్లాలోని పర్యాటక ప్రదే శాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ డిజిటల్ ప్రచారం ద్వారా హైదరాబాద్ తో పాటు పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర, దేశవ్యాప్తంగా ఉ న్న పర్యాటకులకు జిల్లా ప ర్యాటక విశేషాలు చేరువ య్యాయని తెలిపారు. భవి ష్యత్తులో కూడా ఇలాంటి వి నూత్న కార్యక్రమాలను మ రింత విస్తృత స్థాయిలో నిర్వ హించి జిల్లాను ప్రముఖ పర్యా టక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రథమ బహుమ తి: 1.6 మిలియన్లకు పైగా వీ క్షణలు సాధించిన ఆర్. సాయి కృష్ణ, ద్వితీయ బహుమతి: పెందూర్ కిరణ్, తృతీయ బ హుమతి: జె. రవి, తోడసం కై లాష్ సంయుక్త విజేతలుగా ని లిచారు. ఈ పోటీలో పాల్గొన్న ఇతర క్రియేటర్లందరికీ "సర్టిఫి కేట్ ఆఫ్ పార్టిసిపేషన్" అంద జేసి వారి కృషిని కలెక్టర్ అభి నందించారు. అనంతరం మీడి యా ప్రతినిధులకు నూతన అ క్రిడిటేషన్ కార్డులను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, టూరిజం అధికారి రవి కుమా ర్, డీపీఆర్ఓ విష్ణువర్ధన్, జి ల్లా మీడియా అక్రిడిటేషన్ క మిటీ సభ్యులు, స్థానిక కళాకా రులు, యూట్యూబ్ ఇన్ఫ్లు యెన్సర్లు, తదితరులు పాల్గొ న్నారు.

# రాజీవ్ ఆశయాల సాధనకు కృషి చేయాలి





**- యువతకు సాంకేతికతను చేరువ చేసిన రాజీవ్ గాంధీ**
**- రోగులకు పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నేతలు**

**ఆసిఫాబాద్, మే 21 ప్రజా జ్యోతి :** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజకవర్గ ఇన్‌చార్జ్ అజ్మీర శ్యాం నాయక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ తదితరులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రాజీవ్ గాంధీ దేశ ఆధునికీకరణకు విశేష సేవలు అందించారని, యువతకు సాంకేతికతను చేరువ చేసిన నాయకుడని ఆత్రం సుగుణక్క పేర్కొన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు తరిఖ్, భీమ్‌రావు, ప్రధాన కార్యదర్శి చిన్న మల్లేష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అసిఫ్ మాజీ, ఎంపీపీ బాలేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జక్కన్న, మారుతీ పటేల్, కౌన్సిలర్లు వినోద్, కార్తీక్, గోవింద్, నిఖిల్, కొండు సాయి, హనుమండ్ల సాయి, మాజీ ఎంపీటీసీ సిడాం తిరుపతి, ఆత్మ చైర్మన్ సత్తన్న, వార్డు సభ్యుడు జావీద్, కాంగ్రెస్ నాయకులు రాపర్తి మురళి, చునర్కర్ వాసుదేవ్, షేక్ కాలీం, మర్రి బాలు, హరీష్, ఇమ్రాన్, ఎల్లూరి రాము, వెడ్మ సోము, శ్రీకాంత్, రెబ్బన సాయి తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

**- జైపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి సభ**



**జైపూర్ మే 21 ప్రజా జ్యోతి :** జైపూర్ మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని, రాజీవ్ గాంధీ 35వ వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా విశ్వంభర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఆధునిక సాంకేతిక విప్లవానికి నాంది పలికిన నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు సైతం సాంకేతికతను చేరువ చేయాలనే లక్ష్యంతో ఆయన ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని పేర్కొన్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి మంతెన లక్ష్మణ్ మాట్లాడుతూ యువతే దేశ భవిష్యత్తు అన్న నమ్మకంతో రాజీవ్ గాంధీ పనిచేశారని తెలిపారు. యువతకు రాజకీయ చైతన్యం కల్పించేందుకు ఓటు హక్కు వయస్సును 18 సంవత్సరాలకు తగ్గించడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. వైస్ ప్రెసిడెంట్ పాత ప్రశాంత్, జిల్లా కార్యదర్శి గోనె నర్సయ్య మాట్లాడారు. రాజీవ్ గాంధీ పాలనలో దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో వేగంగా అభివృద్ధి సాధించిందని గుర్తు చేశారు. దేశ సమగ్రాభివృద్ధికి కట్టుబడి పనిచేసిన మహానేతగా రాజీవ్ గాంధీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యువజన కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొని రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకున్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ**

**జన్నారం, మే 21 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వర్ధంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ రెండు పర్యాయాలు భారతదేశనికి ప్రధాన మంత్రి గా పని చేశారని, అతి చిన్న వయస్సులోనే 40 ఏళ్ల కే దేశానికి ప్రధాన మంత్రి అయ్యారన్నారు. దేశానికి టెలికమ్యూనికేషన్స్ వ్యవస్థ, భారతాన్ని ఆధునిక యుగం వైపు నడిపించిన యువ నాయకుడు, ఐటీ రంగానికి పితామహుడుగా, టెలికమ్యూనికేషన్ విప్లవానికి ఆద్యుడుగా, దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లిన దార్శనికుడిగా రాజీవ్ గాంధీ ఎన్నటికీ చెరగని ముద్ర వేశారని కొనియాడారు. గ్రామ స్వరాజ్య సాధనకు పునాదులు వేసి, స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు, యువతకు 18ఏళ్లకే ఓటు హక్కు కల్పించి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కీలక సంస్కరణలు తీసుకొచ్చారు అని, ఆధునిక భారత నిర్మాణంలో రాజీవ్ గాంధీ చూపిన బాట నేడు ప్రతి ఒక్కరు చూపించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నందునాయక్, ఛావీజ చైర్మన్ లక్ష్మీ నారాయణ, పట్టణ అధ్యక్షులు మంద రాజేష్ ,జిల్లా ఉపాధ్యక్షులు, గుర్రం మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇస్సాక్, జిల్లా కార్యదర్శి ముజాఫర్ అలీఖాన్, ముత్యం సతీష్, సీనియర్ నాయకులు, సర్పంచ్ లు, వార్డు సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కెనాల్లో పిచ్చి మొక్కలతో పంటలు పండేదేలా



**మంచిర్యాలరూరల్ మే 21 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వేంపల్లి గ్రామంలోని కొత్తపల్లి శివార్లో ఉన్న వ్యవసాయ భూములకు ప్రధానంగా వర్షాధారమే నీటి వనరుగా మారింది. వర్షాకాలంలో సాగు చేసే పత్తి, వరి పంటలకు కడం కెనాల్ ద్వారా నీరు అందిస్తున్నప్పటికీ, ప్రస్తుతం ఆకెనాల్‌లో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం పెరిగిపోవడంతో నీటి ప్రవాహం సజావుగా సాగడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వేంపల్లి గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో ఇరిగేషన్ అధికారులు ఉపాధి హామీ పథకం పనుల ద్వారా కెనాల్‌లలో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచినట్లు స్థానికులు తెలిపారు. కాని ప్రస్తుతం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి రావడంతో ఉపాధి హామీ పనులు చేపట్టే అవకాశం లేకపోవడంతో కెనాల్‌ల నిర్వహణ నిలిచిపోయిందని రైతులు పేర్కొంటున్నారు. ఈనేపథ్యంలో వర్షాకాలం ప్రారంభానికి ముందే ఇరిగేషన్ అధికారులు స్పందించి కడం కెనాల్‌లో పెరిగిన పిచ్చి మొక్కలు, వెదురు పొదలు, చెత్తాచెదారాన్ని తొలగించి కెనాల్‌ను శుభ్రపరచాలని, తద్వారా రైతుల పంటలకు సాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## కొనుగోలు కేంద్రం నుండి ధాన్యం మాయం



**దిలావర్ పూర్, మే 21, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ గ్రామానికి చెందిన గౌరీ రాజు అనే రైతు యొక్క ఏకరం పోలం లో పండించిన ధాన్యాన్ని అమ్మడానికి కొనుగోలు కేద్రం లో పోశాడు. కొనుగోలు కేంద్రం నుంచి గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. ట్రాక్టర్ ధాన్యం ఎత్తుకెళ్లడంతో రైతు కన్నీరు మున్నీరయ్యారు. ఈ ఘటనతో రైతు ఆందోళనకు గురై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ధాన్యం దొంగతనంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రైతులు తమ పంట భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## నేరడిగొండ పీహెచ్‌సీలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్



**నేరడిగొండ, మే 21 (ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గర్భాశయ ముఖద్వార కేన్సర్ నివారణకు ఉద్దేశించిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా నేడు అర్హులైన బాలికలకు మొత్తం 10 డోసుల టీకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (హెచ్ఈఓ) పవార్ రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్ బాబులు పాల్గొని వ్యాక్సినేషన్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేన్సర్ మహమ్మారి నివారణకు ఈ హెచ్‌పీవీ టీకాలు ఎంతో దోహదపడతాయని, ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు రాణి, గంగమణి, హెల్త్ అసిస్టెంట్ సాయన్న, శ్రీనివాస్ రెడ్డి, ఆశా కార్యకర్తలు పుష్పలత, గంగమణి, భానుప్రియ తదితరులు పాల్గొని వ్యాక్సినేషన్‌ను విజయవంతం చేశారు.

## బెల్లూరిలో విద్యుద్ఘాతముతో నాలుగు ఆవుల మృతి



**ఆదిలాబాద్ టౌన్, మే 21 (ప్రజా జ్యోతి) :** అదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం బెల్లూరి గ్రామంలో మంగళవారం రాత్రి గాలి వాన బీభత్సంతో విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. పంటచెల్లలలో విద్యుత్ స్తంభాలు పడడంతో బుధవారం ఉదయం కోరంగే బాజీరావు చెండ్లో మేతకు వెళ్లిన ఆవులు విద్యుత్ స్తంభాల తీగల కు తగలడంతో విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే నాలుగు ఆవులు మృతి చెందాయి. వాటిలో కొంగల రాకేష్ , దొడ సురేష్, వాగాడే బాలాజి, గంగం పెద్ద రాములు రైతులకు సంబంధించిన ఒక్కొక్క ఆవు ఉన్నాయి. పాలిచ్చే ఆవులు మృతి చెందడంతో రైతులు కన్నీరు మున్నిరయ్యారు. విషయం తెలుసుకున్న వెంటనే సర్పంచ్ ఏలేటి మహాజన్ ప్రవీణ్ రెడ్డి సంఘటన స్థలానికి వచ్చి రైతుల ను ఓదార్చారు. సర్పంచ్ మాట్లాడుతూ ఒక్క ఆవు ధర సుమారు 40000 ఉంటుందని అధికారులు స్పందించి రైతులకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నర్సింహా చారి



**జన్నారం, మే 21 (ప్రజాజ్యోతి) :** అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జన్నారం మండల కేంద్రానికి చెందిన కడార్ల నరసింహ చారిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు నౌ సంతోష్ గారి నియామక పత్రం అందజేశారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జాతి తరఫున ఎన్నో సం వత్సరాలుగా సంఘానికి సేవలందిస్తున్నారు, నిస్వార్థంగా, నిజాయితీగా సేవలందిస్తున్న వారిని గుర్తించి వారికి సముచితమైన స్థానం కల్పిస్తున్నామని నౌండ్ల సంతోష్ చారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన వారికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలంగాణ ఆవిర్భావ దినం నాటికి నూతన ఆరోగ్య కార్డులు హర్షనీయం

-మహిళా ఉద్యోగులకు,సిపిఎస్ రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయం చేయాలి:తపస్ నారాయణ పేట్ జిల్లా శాఖ

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 21 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల ఆరోగ్య భద్రత కోసం ఉత్తర్వులు జారీ చేస్తూ ప్రతిష్టాత్మకంగా ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు చేయాలని ఏర్పాటు చేయాలని నిర్ణయించినందుకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి నరసింహ,రవీందర్ ప్రకటనలో స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు.





తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నాటికి హెల్త్ కార్డుల జారీ కోసం డేటా బేస్ అప్డేట్ ప్రక్రియ వేగవంతంగా జరుగుతున్న క్రమంలో క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయ ఉద్యోగులకు ఎదురవుతున్న రెండు ముఖ్య అంశాలను అందులో తప్పకుండా చేర్చాలని ఆరు డిమాండ్ చేశారు. ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన వాళ్లలో సిపిఎస్ ఉద్యోగులు అధిక సంఖ్యలో ఉన్నారని వారికి ఏ విధంగా ఆరోగ్య కార్డులు అందిస్తారు, వారి పెన్షన్ నుండి ఎలా నిర్ణయం చేసుకుంటారు, వారిపై ఆధారపడిన వారిని హెల్త్ కార్డుల్లో ఎలా చూపించాలో స్పష్టత ఇవ్వలేదు. దీనిపై రిటైర్డ్ సిపిఎస్ ఉద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. అలాగే భార్యాభర్తలు ఇద్దరు ఉద్యోగస్తులైన సమయంలో భార్య తల్లిదండ్రులను తన హెల్త్ కార్డులో చేర్పించుకోవడం కోసం అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. డేటా అప్డేట్ గడువు ముగిసేలోపు వీటిపై పూర్తి స్పష్టత ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో ఉన్న సిపిఎస్ ఉద్యోగులకు, మహిళా ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.

## ఆధునిక భారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ కృషి మరువలేనిది

- రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

- ఎమ్మెల్యే మేఘా రెడ్డి, డిసిసి అధ్యక్షుడు శివసేనా రెడ్డి

వనపర్తి, మే 21 (ప్రజాజ్యోతి):
రాజీవ్ గాంధీ ఆధునిక భారత నిర్మాణ శిల్పి, యువతకు స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, డిసిసి అధ్యక్షుడు శివసేనా రెడ్డి తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆధునిక





భారత నిర్మాణ శిల్పిగా దేశ అభివృద్ధికి విశేష సేవలు అందించారని అన్నారు. దేశంలో కంప్యూటర్ విప్లవానికి నాంది పలికి, సమాచార సాంకేతిక రంగ అభివృద్ధికి బాటలు వేసిన దూరదృష్టి గల నాయకుడని కొనియాడారు. యువతకు స్ఫూర్తిగా నిలిచిన ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణాభివృద్ధి, విద్య, యువత సాధికారత, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదం: డాక్టర్ చిన్నారెడ్డి

- క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యత: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

- యువత క్రీడల్లో రాణించాలి: డీఐజీ ఎల్ఎస్ చౌహాన్

వనపర్తి ప్రతినిధి, మే 21 (ప్రజాజ్యోతి):
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న క్రీడా వారోత్సవాల్లో గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయ మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా సాగింది. పోలీసు, రెవెన్యూ, ప్రెస్ మీడియా, ఉపాధ్యాయుల జట్లు పోటీలో పాల్గొన్నాయి. హోరాహోరీగా జరిగిన పోటీల్లో పోలీసు జట్టు విజేతగా నిలవగా, ఉపాధ్యాయుల జట్టు రన్నరప్‌గా నిలిచింది. రెవెన్యూ జట్టు తరపున జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్వయంగా ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అదనపు ఎస్పీ రాజేష్ మీనా పోలీసు జట్టుకు నాయకత్వం వహించి అర్ధశతకం సాధించారు. జిల్లా ఎస్పీ సునీతారెడ్డి మ్యాచ్‌ను వీక్షించి క్రీడాకారులను అభినందించారు. విజేతలు, రన్నరప్ జట్లకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, డీఐజీ ఎల్ఎస్ చౌహాన్, కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సునీతారెడ్డి ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందిస్తాయని, యువత క్రీడలను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ స్థాయిలో ఉన్న ప్రతిభను వెలికితీసి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు. డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని, క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వివిధ శాఖల అధికారులు, జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బక్రీద్ నేపథ్యంలో గోవుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

- చెక్‌పోస్టులను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, మే 21
( ప్రజా జ్యోతి బ్యూరో )
బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టులను జిల్లా ఎస్పీ దరావత్ జానకి గురువారం మిడ్జిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని, అనుమానాస్పద వాహనాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని సూచించారు. గోవుల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రత్యేక అప్రమత్తతతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లాలో గోవుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు అన్ని చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. అంతర్‌జిల్లా మార్గాల్లో వాహనాల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఎస్పీ మిడ్జిల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని, ప్రజల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. స్కిడ్ అయ్యే ప్రమాదం ఉండటంతో పాటు రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా రైతులు ఇతర వాహనదారులకు



పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఇదే సందర్భంగా రైతులకు ప్రత్యేక విజ్ఞప్తి చేస్తూ రహదారులపై ధాన్యాన్ని ఆరబెట్టరాదని ఎస్పీ సూచించారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వల్ల వాహనాలు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యాన్ని రోడ్లకు దూరంగా ఉన్న సురక్షిత ప్రదేశాల్లోనే ఆరబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల రూరల్ సీఐ మహేష్, మిడ్జిల్ ఎస్సై శ్రీనివాస్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భరోసా కేంద్రాలు దేశానికే ఆదర్శం

- పోక్సో బాధితులకు ఒకేచోట అన్ని సేవలు: రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి,

- యువత క్రీడలు, వ్యాయామంపై దృష్టి పెట్టాలి: ఎమ్మెల్యే మేఘా రెడ్డి

- డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సునీత రెడ్డి

వనపర్తి, మే 21 (ప్రజాజ్యోతి):
పోక్సో, లైంగిక వేధింపుల బాధితులకు వైద్యం, కౌన్సెలింగ్, న్యాయ సహాయం, రక్షణ వంటి



అన్ని సేవలను ఒకేచోట అందించడమే భరోసా కేంద్రాల ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో అద్దె భవనంలో కొనసాగుతున్న భరోసా కేంద్రాన్ని ప్రభుత్వ భవనంలోకి మార్చి, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిమ్‌ను గురువారం ఆయన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సునీత రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ.. మహిళలు, చిన్నారుల భద్రతకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. బాధితుల గోప్యతను కాపాడుతూ తక్షణ సహాయం అందించేందుకు భరోసా కేంద్రాలు సమర్థంగా పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ.. యువత క్రీడలు, వ్యాయామంపై దృష్టి పెట్టాలని సూచించారు. డీఐజీ చౌహాన్ మాట్లాడుతూ తెలంగాణ భరోసా కేంద్రాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు సమగ్ర సేవలు అందుతున్నాయని తెలిపారు. ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ.. మహిళా భద్రతకు తెలంగాణ పోలీస్ శాఖ అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వీరారెడ్డి, రాజేష్ మీనా, డీఎస్పీలు గిరిబాబు, బాలాజీ నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ చరిత్రను తిరగరాసిన నాయకుడు రాజీవ్ గాంధీ : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్, మే 21
( ప్రజా జ్యోతి బ్యూరో )
దేశ చరిత్రను తిరగరాసిన నాయకుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం మహబూబ్‌నగర్ నగరంలోని అశోక్ టాకీస్ చౌరస్తా వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం మొత్తం కన్నీరు పెట్టించిన ఆ దురదినం భారత చరిత్రలో ఎప్పటికీ మరిచిపోలేని రోజుగా నిలిచిపోయిందన్నారు. యువ ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశానికి కొత్త దిశ చూపించారని, ఆయన కళ్లలో ప్రేమ, మాటల్లో మృదుత్వం, వ్యక్తిత్వంలో హుందాతనం స్పష్టంగా కనిపించేవని కొనియాడారు. ఇందిరా గాంధీ హత్య అనంతరం దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో బాధను జీర్ణించుకుని ప్రజలను ఏకం చేస్తూ దేశ పునర్నిర్మాణానికి కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన పాలనలో దేశ ఐక్యతకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని, నాగాలాండ్, మిజోరాం, మణిపూర్ వంటి ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి చర్చలు జరిపి ప్రజలకు గౌరవం కల్పించే నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు.
పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, స్థానిక సంస్థలకు అధికారాల వికేంద్రీకరణ, కంప్యూటర్ మరియు సాంకేతిక రంగాలకు ప్రోత్సాహం ఇవ్వడం వంటి చర్యలు ఆయన దూరదృష్టికి నిదర్శనమని తెలిపారు. భారతదేశంలో కంప్యూటర్ యుగానికి నాంది పలికిన నాయకుడు రాజీవ్ గాంధీయేనని స్పష్టం చేశారు. నేడు దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్న స్థాయికి రావడానికి ఆయన వేసిన పునాదులే కారణమని అన్నారు. ఉగ్రవాద



దాడిలో రాజీవ్ గాంధీ ప్రాణాలు కోల్పోవడం దేశానికి తీరని లోటని పేర్కొన్న ఆయన, ప్రతి సంవత్సరం మే 21ను ఉగ్రవాద వ్యతిరేక దినంగా పాటిస్తూ ఆయన త్యాగాన్ని స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు ఎప్పటికీ ప్రజలకు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. రాజీవ్ గాంధీ కలల భారతదేశ నిర్మాణానికి అందరూ కలిసి పనిచేయాలని కోరారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, నగర మేయర్ గుమ్మాల మమత , డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రీ, ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా, సుధాకర్ రెడ్డి, పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షుడు అజ్మత్ అలి, కార్పొరేటర్లు రమేష్ రెడ్డి, పెద్దగొల్ల నర్సింహులు, గులాం జహీర్, రమేష్ బాబు, ప్రశాంత్, నాయకులు బి.మోహన్ బాబు, రియాజ్, అంజద్, గోవింద్ యాదవ్, తెలుగు గూడెం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మే 21(ప్రజా జ్యోతి ప్రతినిధి):
మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలకు ప్రత్యేక అధికారులుగా నియమితులైన వారు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తూ కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు.గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి మొక్కజొన్న కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,గద్వాల,ఐజ, క్యాతూరు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద పెద్ద మొత్తంలో నిల్వలు ఉండడంతో అదనపు లారీలను ఏర్పాటు చేసి ఈ నెల 26వ తేదీలోగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.ఆయా కొనుగోలు కేంద్రాల్లో గోదాముల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను కూడా వేగవంతం చేసి ఈ నెల 26వ,తేదీలోగా పూర్తి చేయాలని తెలిపారు.తహసీల్దారులు, పంచాయతీ కార్యదర్శులు,వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ఈ నెల 22న నిర్వహించనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు




కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు,భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ,ఆర్డీఓ శ్రీనివాసరావు, మార్క్‌ఫెడ్ డీఎం చంద్రమౌళి,డీటీఓ టీవీ రావు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

- జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, మే 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )
మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం జిల్లా ఎస్పీ దరావత్ జానకి నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో నమోదైన వివిధ నేరాలు, వాటి దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, మహిళలు మరియు చిన్నారులపై నేరాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మత్తు పదార్థాల నియంత్రణ, గంజాయి మరియు అక్రమ రవాణా నివారణ



చర్యలపై సమగ్రంగా సమీక్షించారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లాలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై నిరంతర దాడులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పాత నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచి, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను నిరంతరం పరిశీలించాలని తెలిపారు.
ప్రతి కేసును నాణ్యమైన దర్యాప్తుతో త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. పెండింగ్ వారెంట్లు, పీటీ వారెంట్లు, బైండోవర్ కేసులు, గ్రీవెన్స్ పిటిషన్లు, మహిళా భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై కఠిన అమలు చర్యలు చేపట్టాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో మత్తు పదార్థాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావు లేకుండా కఠిన చర్యలు కొనసాగించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లలో ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, ఫిర్యాదుదారులకు సత్వర సేవలు అందించాలని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు.
ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ ఎన్‌బీ రత్నం, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, బాలాజీ, ఇన్స్పెక్టర్లు అప్పయ్య, ఇజాజుద్దీన్, మొతిరాం, నాగార్జున గౌడ్, కృష్ణయ్య, సీఐలు గాంధీ నాయక్, రామకృష్ణ, ఎస్‌హెచ్‌వోలు, ఐటీ సెల్ ఎస్సై రాఘవేంద్ర తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మే 21(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జిల్లా అధికార యంత్రాంగం గ్రామ పంచాయతీల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వివిధ పురస్కారాలను పొందే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం అందజేసే"పంచాయతీ విత్ గుడ్ గవర్నెన్స్





అవార్డు"కు జిల్లాలోని ఆరు గ్రామ పంచాయతీలు నామినేట్ అయిన నేపథ్యంలో గురువారం కలెక్టర్ తన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామ పంచాయతీల్లో జనన,మరణ నమోదు తదితర ఆన్‌లైన్ సేవలు, పనితీరు అంశాల్లో 100కు 90 మార్కులు సాధించిన గ్రామ పంచాయతీలు ఈ అవార్డుకు ఎంపికయ్యాయని తెలిపారు.మల్దకల్ మండలం కుర్తి రావులచెరువు, ఇటిక్యాల మండలం చాగాపురం,ఎర్రవల్లి మండలం పుటాన్ దొడ్డి,మానవపాడు మండలం బోరవెల్లి,గద్వాల మండలం వీరాపూర్,చెనుగోనుపల్లి గ్రామ పంచాయతీలు నామినేట్ అయ్యాయని పేర్కొన్నారు.నిర్దేశించిన పారామీటర్లలో అవసరమైన మార్పులు,చేర్పులు చేసి ఈ నెల 24వ,తేదీలోగా రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలని అధికారులను ఆదేశించారు.ఎంపికైన గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ నెలలో అవార్డులు అందజేస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,డీఆర్‌డీఓ ముషాహిదా బేగం,డీపీఓ శ్రీకాంత్,సంబంధిత మండలాల ఎంపీడీవోలు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలి

నారాయణపేట ప్రతినిధి మే 21 (ప్రజా జ్యోతి)
నారాయణ పేట జిల్లా కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో ఈ నెల 22 న ఉదయం 9:30 గంటలకు నిర్వహించే జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్యశాఖ, పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడలు, యువజన



సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరవుతున్నారనీ జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక తెలిపారు. జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## రాజీవ్‌గాంధీకి ఘన నివాళి అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు



**హసన్‌పర్తి, మే 21 (ప్రజాజ్యోతి) :** మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా హసన్‌పర్తి మండలంలోని సీతంపేట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మహానేత విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనుగాల వెంకటరామిరెడ్డి, కిసాన్ విభాగం అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ విభాగం అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ దేశాన్ని సాంకేతిక యుగం వైపు నడిపించిన దూరదృష్టి గల నాయకుడని కొనియాడారు. యువతను ఆధునిక పరిజ్ఞానానికి చేరువ చేసి దేశాభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు. దేశ సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన మహానేతగా ఆయన సేవలను స్మరించుకున్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు అవకాశాలు కల్పించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకున్నారని, మహిళా ప్రాతినిధ్యానికి ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. దేశ పురోగతికి మహిళల భాగస్వామ్యం అవసరమనే ఆలోచనతో అనేక సంస్కరణలు చేపట్టారని గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పాటులో ఇందిరాగాంధీ కుటుంబం పాత్ర మరువలేనిదని, ప్రత్యేక రాష్ట్ర సాధనలో సోనియాగాంధీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారులకు అండగా బీజేపీ నాయకులు





**పరకాల, మే 21,(ప్రజా జ్యోతి):** రక్తదానం చేయడం అంటే మరొకరికి జీవితం ఇవ్వడమేనని బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అన్నారు. గురువారం పరకాల ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో ఆయన ఆధ్వర్యంలో బీజేపీ పట్టణ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ తలసేమియా బాధిత చిన్నారులకు ప్రతి నెలా రక్తం అవసరం అవుతుందని, యువత రక్తదాతలుగా మారి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. దేశంలో రక్త కొరత ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రక్తదానం చేసి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావాలన్నారు. రక్తదానం ఉత్తమ దానమని, అత్యవసర పరిస్థితుల్లో బీజేపీ కార్యకర్తలు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ కుక్కల విజయ్‌కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, నాయకులు మెంతుల సురేష్, సంఘ నరేష్, కుంటమల్ల గణేష్, తడక పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## హసన్‌పర్తిలో రాజీవ్ సేవలను స్మరించిన కాంగ్రెస్ నేతలు



**హసన్‌పర్తి, మే 21 (ప్రజాజ్యోతి) :** భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా హసన్‌పర్తి మండల కేంద్రంలో గురు వారం ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఏరుకొండ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశాభివృద్ధికి విశేష సేవలు అందించారని కొనియాడారు. దేశంలో కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ వ్యవస్థ విస్తరణకు ఆయన శ్రీకారం చుట్టారని తెలిపారు. యువత రాజకీయాల్లోకి రావడానికి అవకాశాలు కల్పిస్తూ ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని పేర్కొన్నారు. నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ విద్యాభివృద్ధి కోసం నవోదయ విద్యాలయాలను ప్రారంభించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కానీపర్తి కిరణ్, వెంకన్న, పుల్ల రవీందర్, గొర్రె కిరణ్, వెంకటస్వామి, ఆనంద్, కిషోర్, తిరుపతి, జన్ను రవి, దామెరసాగర్, రాజేందర్, యువరాజ్, బత్తుల రాజేందర్, చింత నవీన్, కస్తూరి రవి, రాకేష్, ప్రశాంత్, గాని శ్రీనివాస్, కిషన్, చందు, పవన్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన సరస్వతి అంత్య పుష్కరాలు









**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 21 (ప్రజా జ్యోతి) :** సరస్వతి అంత్య పుష్కరాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పుష్కరాల తొలి రోజు ఉదయం 5.43 గంటలకు పవిత్ర సంగంలో తొలి పుష్కర పుణ్యస్నానాన్ని కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వాములు, ఐటి పరిశ్ర మలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దంపతులు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో పాటు దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ధార్మిక సలహాదారు శ్రీ గోవింద హరి తదితరులు ఆచరిం చారు. అలాగే భూపాలపల్లి, రంగారెడ్డి నియోజకవర్గాల శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మల్ రెడ్డి రంగారెడ్డి పుష్కర స్నానంలో పాల్గొన్నారు. పుష్కరాల సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చి పవిత్ర స్నానాలు ఆచరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. భద్రత, పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్య సేవలు, రవాణా వంటి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ పుణ్యకాలంలో భక్తులు సౌకర్యవంతంగా, సురక్షితంగా పుష్కర స్నానాలు నిర్వహించుకునేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.



# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**నివాళులు అర్పించిన డిసిసి అధ్యక్షులు, ఎంపీ, ఎమ్మెల్యేలు**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మే 21, (ప్రజాజ్యోతి) :** భారతదేశ ఆధునిక సాంకేతిక విప్లవ పితామహుడు, దేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. హనుమకొండ డీసీసీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ నివాళులర్పించే కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య , పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నాయకులంతా రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, దేశానికి ఆయన చేసిన త్యాగాలను, సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువతకు ఓటు హక్కు కల్పించడంతో పాటు, ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి భారత ముఖచిత్రాన్ని మార్చిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త దేశ సేవలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్రామ్ నరసింహ రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ , మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బంక సరళ , జిల్లా కమిటీ నాయకులు, నాయకురాళ్ళు, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఎంజీఎం సర్కిల్‌లో నివాళులు అర్పించిన డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి డీసీసీ కార్యాలయ కార్యక్రమం అనంతరం, వరంగల్ ఎంజీఎం సర్కిల్ లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు అయ్యూబ్ అలీ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా స్థాయి ప్లే & పార్టిసిపేట్ - స్పోర్ట్స్ డే కార్యక్రమం







**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న రెజ్లింగ్ సెంటర్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం యువజన, క్రీడల వారోత్సవాలలో భాగంగా గురువా రం జిల్లా యువజన క్రీడలశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్లే ఢ పార్టిసిపేట్–స్పోర్ట్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించి, 2026 సీఎం కప్ పోటీలలో పతకాలు సాధించిన క్రీడాకారులను విద్యార్థులను అభినందించి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి బి.రామ్మోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి,వివిధ క్రీడలకు సంబంధించిన కోచ్ లు, క్రీడాకారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టెక్స్‌టైల్ పార్క్‌లో నిరుద్యోగుల ఆవేదన..!





- కిటెక్స్ కంపెనీ వద్ద నిరుద్యోగ మహిళల అవస్థలు..
- కనీస సౌకర్యాలు కరువు..ఎండలో అల్లాడుతున్న అభ్యర్థులు
- ఇంటర్వ్యూల పేరిట కాలయాపన..సెలెక్షన్లలో తీవ్ర పక్షపాతం..

**సంగెం, మే 21 (ప్రజాజ్యోతి) :** టెక్స్‌టైల్స్ పార్క్‌లోని ప్రముఖ 'కిటెక్స్' కంపెనీలో ఉద్యోగాల కోసం వస్తున్న నిరుద్యోగ మహిళలకు తీవ్ర నిరాశే ఎదురవుతోంది. భారీ ఆశలతో, సుదూర ప్రాంతాల నుండి ఉద్యోగ ఇంటర్వ్యూల కోసం వస్తున్న మహిళల పట్ల యాజమాన్యం కనీస మానవత్వం లేకుండా ప్రవర్తిస్తోందని అభ్యర్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.?

**ఎండ తీవ్రతకు చిన్న పిల్లలతో అల్లాడుతున్న తల్లులు :** కంపెనీ ప్రాంగణంలోకి వచ్చే నిరుద్యోగ మహిళలకు కనీసం మంచినీటి సౌకర్యం గానీ,కూర్చోవడానికి నీడ సౌకర్యం గానీ యాజమాన్యం ఏర్పాటు చేయలేదు. భానుడి భగభగలకు తోడు,ఎర్రటి ఎండలో చిన్న పిల్లలను చంకన వేసుకొని గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని మహిళలు కన్నీరు మున్నీరవుతున్నారు."మంచినీరు ఎక్కడ ఉన్నాయి" అని ప్రశ్నిస్తే..అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బంది, హెచ్..అర్ విభాగానికి చెందిన వారు పొంతన లేని సమాధానాలు చెబుతూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు.

**అప్లికేషన్ల ప్రక్రియలో అక్రమాలు..పారదర్శకత శూన్యం :** ఉద్యోగాల ఎంపిక ప్రక్రియ తీవ్ర గందరగోళంగా మారిందని మహిళలు ఆరోపిస్తున్నారు. ముందుగా వచ్చి అప్లికేషన్లు సమర్పించిన వారిని వెనక్కి నెట్టి,వెనుక వచ్చిన వారి అప్లికేషన్లను ముందు పెడుతున్నారని వాపోతున్నారు. ఫోన్లలో ముందే కాంటాక్ట్ అయ్యి,తమకు నచ్చిన వారికి,వెనక నుంచి వచ్చిన వారికే ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు ఇస్తున్నారని,అర్హులైన తమకు అన్యాయం జరుగుతోందని పలువురు అభ్యర్థులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

**ఆర్థిక భారం..ఒకరికే ?300 పైగా ఖర్చు :** ఒక్కో ఇంటర్వ్యూకి రావడానికి జిరాక్స్ ఖర్చులు,ప్రయాణ ఛార్జీలతో కలిపి దాదాపు రూ.300 వరకు ఖర్చవుతోంది. ఇప్పటికే కనీసం 20 సార్లకు పైగా కంపెనీ చుట్టూ తిరిగినా ఉద్యోగం రాలేదు. నిరుద్యోగుల ఆవేదనను యాజమాన్యం సొమ్ము చేసుకుంటోంది తప్ప ఉద్యోగాలు ఇవ్వడం లేదు.

**బాధిత మహిళల ఆవేదన :** నమ్మి వచ్చిన నిరుద్యోగ మహిళలను మానసికంగా, ఆర్థికంగా వేధిస్తున్న కిటెక్స్ కంపెనీ తీరుపై స్థానికంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి,నిరుద్యోగ మహిళలకు కనీస సౌకర్యాలు కల్పించడంతో పాటు, ఉద్యోగాల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చూడాలని బాధిత మహిళలు డిమాండ్ చేస్తున్నారు

# వేసవి వేడికి చెక్

- వరంగల్‌లో మిస్టింగ్ బస్ స్టాప్‌లు
- ఎమ్మెల్యే నాయిని, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ప్రారంభం





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మే 21, (ప్రజా జ్యోతి) :** పెరుగుతున్న ఎండల తీవ్రత నుంచి నగర ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వినూత్నంగా ఏర్పాటు చేసిన మిస్టింగ్ వాటర్ బస్ స్టాప్‌లను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ గురువారం ప్రారంభించారు. హనుమకొండ ప్రభుత్వ మెటర్నిటీ ప్రసూతి ఆసుపత్రి ఆవరణతో పాటు పబ్లిక్ గార్డెన్స్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన మిస్టింగ్ బస్ స్టేషన్‌లను పరిశీలించిన వారు, ప్రజా రవాణా వినియోగదారులకు వేసవి వేడిలో తాత్కాలిక శీతల వాతావరణం కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం, వరంగల్, కరీంనగర్ వంటి నగరాలు ప్రాంతీయ వాణిజ్య, సేవా కేంద్రాలుగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారని చెప్పారు. ఉద్యోగాలు, విద్య, వైద్య అవసరాల కోసం ప్రజలు అధికంగా బస్సులపై ఆధారపడుతున్నారని, ముఖ్యంగా పీక్ అవర్స్ సమయంలో బస్ స్టాప్‌ల వద్ద తీవ్ర ఎండలో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆరోగ్యం, భద్రత, ప్రయాణ సౌకర్యాన్ని మెరుగుపర్చేందుకు మిస్టింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధిక పీడన నాజిల్స్ ద్వారా విడుదలయ్యే సూక్ష్మ నీటి బిందువులు గాలిలో ఆవిరై పరిసర ఉష్ణోగ్రతను 5 నుంచి 10 డిగ్రీల వరకు తగ్గించగలవని వివరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, నాయకులు బిన్నీ లక్ష్మణ్, తోట పవన్, మనోహర్, ఉద్యానవన అధికారి రమేష్, ఈఈ రవికుమార్, డీఈ రాజ్‌కుమార్, ఏఈ హరి తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేయాలి..!

- సంగెం మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు డీ.చంద్రమౌళి(సి.ఎం)
- కొనుగోల్ కేంద్రాల్లో గన్నీ బ్యాగులు లారీలు అందుబాటులో ఉంచాలని సంగెం ఎంఆర్‌ఓకు వినతి



**సంగెం, మే 21 (ప్రజాజ్యోతి) :** మండలంలోని వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, రైతుల నుంచి ప్రతి గింజను వెంటనే కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ(బీజేపీ)డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో స్థానిక ఎంఆర్ఓ కి బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు ధామెరుప్పుల చంద్రమౌళి(సి.ఎం)ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ..కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు,గన్నీ బ్యాగులు,హమాలీలు మరియు లారీల కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి అన్ని వసతులను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని,కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగంపేట సర్పంచ్ శేషాద్రి,జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టి కుమారస్వామి,ప్రధాన కార్యదర్శి పవన్ సాయి,గొర్రెల కాపరుల సంఘం ప్రతినిధి జక్క చేరాలు,ఓబిసి మాజీ అధ్యక్షులు రంగరాజు కృష్ణ,నాయకులు నాలం చంద్రశేఖర్,సంఘ సూరయ్య,దాసరి నరేష్,బెజ్జంకి రాజు,మడ్డి చేరాలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు త్వరగా సదరం సేవలు

ప్రత్యేక క్యాంపులను పరిశీలించిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మే 21, (ప్రజా జ్యోతి) :** జిల్లాలో దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు, యుడిఐడి కార్డులను త్వరితగతిన అందించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. గురువారం ప్రభుత్వ ఎంజీఎం ఆసుపత్రి, ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ప్రత్యేక సదరం--యుడిఐడి క్యాంపులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు, అసెస్‌మెంట్ ప్రక్రియ, అప్లోడ్ విధానం తదితర అంశాలను పరిశీలించి, దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని సూచించారు. క్యాంపులకు వచ్చే వారికి త్రాగునీరు, కుర్చీలు, ప్రత్యేక కౌంటర్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. సదరం ప్రక్రియ పూర్తైన అనంతరం యుడిఐడి కార్డులను లబ్ధిదారుల ఇళ్లకే స్పీడ్ పోస్టు ద్వారా పంపించేలా చర్యలుతీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సేవలు దివ్యాంగులకు సులభంగా అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ మేన శ్రీనివాస్, ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భరత్ కుమార్, ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్ర రెడ్డి, డీపీఎం శ్రీనివాస స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సస్యరక్షణతోనే రైతుకు లాభం

'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అవగాహన కార్యక్రమం





**పరకాల, మే 21, (ప్రజా జ్యోతి) :** అధిక ఖర్చులు, పురుగుల ఉధృతి కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సమగ్ర సస్యరక్షణ చర్యలను తప్పనిసరిగా పాటించాలని శాస్త్రవేత్త శ్రీనివాస్ నాయక్ సూచించారు. గురువారం మాదారం ప్యాక్స్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి అధ్యక్షతన నిర్వహించిన 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు--అన్నదాత అవగాహన కార్యక్రమం'లో ఆయన మాట్లాడారు. రైతులు విచ్చలవిడిగా పురుగుమందులు వాడడం వల్ల పురుగుల్లో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు, పంట ఉత్పత్తులపై రసాయన అవశేషాలు మిగిలి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఈ సమస్యల నివారణకు లోతైన దుక్కులు, విత్తన శుద్ధి, సేంద్రియ ఎరువుల వినియోగం వంటి సమగ్ర సస్యరక్షణ పద్ధతులను అనుసరించాలని సూచించారు. వేపనూనె పిచికారీ, రంగు జిగురు పట్టాల వినియోగం, పత్తిలో బంతి–ఆముదం మొక్కలు, మిరపలో జొన్న–సజ్జ వంటి అడ్డుపంటల సాగుతో పురుగులు, వైరస్ తెగుళ్లను నియంత్రించవచ్చన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అభివృద్ధి చేసిన వరి రకాలను సాగు చేస్తే అధిక దిగుబడితో పాటు ప్రభుత్వ బోనస్ కూడా లభిస్తుందని తెలిపారు. మొక్కజొన్న, వరి పంట అవశేషాలను కాల్చకుండా పొలంలోనే కలియదున్నడం ద్వారా భూసారానికి మేలు జరుగుతుందని రైతులకు సూచించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు అరుణ్ కుమార్, ఏఈఓ శైలజ, ప్యాక్స్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

- పరకాలలో కాంగ్రెస్ నేతల ఘన నివాళి



**పరకాల, మే 21, (ప్రజా జ్యోతి) :** దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పరకాల కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షుల ఆధ్వర్యంలో గురువారం పట్టణ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నివాళు లర్పించారు. మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి, ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి భారతదేశ అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేసిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త దేశ సేవలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు చిన్నాల గోనాథ్, ఎండీ యాకుబ్ పాషా, మండల అధ్యక్షుడు కోలపాక చందు, కౌన్సిలర్లు కొయ్యాడా శ్రీనివాస్, బండి శ్రీధర్, అల్లె దశరథం, పాలకుర్తి శ్రీనివాస్, సమన్వయ కమిటీ సభ్యులు ఏకు విద్యాసాగర్, బొచ్చు సాల్మాన్, మేరుగు శ్రీశైలం, ఎండీ రంజాన్ అలీ, మార్క రఘుపతి, నల్లెల్ల అనిల్, కొక్కిరాల తిరుపతిరావు, బొమ్మకంటి చంద్రమౌళి, గడ్డం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దోపిడిని అరికట్టాలి

## ఐకెపి కేంద్రాల వద్ద నిరసన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

తుంగతుర్తి, మే 21,(ప్రజా జ్యోతి): ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ మాజీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల



పరిధిలోని రావులపల్లి, వెంపటి గ్రామాలలో వడ్ల కేంద్రాలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ...ధాన్యం కొనుగోళ్లలో రైస్ మిల్లర్లు, ప్రైవేటు వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు అనుసరిస్తున్న విధానాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వీటిని వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు.మిల్లుల వద్ద దిగుమతి వెంటనే చేసుకొని తరుగు కోతలు లేకుండా డబ్బులు చెల్లించాలన్నారు. వానాకాలం సీజన్ ప్రారంభం కానున్న దృష్ట్యా వెంటనే ధాన్యం సేకరణ పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు చింతకుంట్ల మనోజ్, తప్పట్ల ఎల్లయ్య, నాయకులు తునికి సాయిలు, యాకు నాయక్, కొండగడుపుల నాగయ్య, ప్రసాద్,సురేష్,భాస్కర్, వెంకన్న, తుం బిక్షం, వీర స్వామీ, నర్సయ్య,రాము, యాదయ్య. అంబేద్కర్, పరశు రాములు,సత్తయ్య,నవీన్ లింగయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం

## గ్రామ స్వరాజ్యానికి రాజీవ్ గాంధీ పునాది : వేమాన్ రెడ్డి

మల్లేపల్లి, మే 21, (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమాన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశాన్ని ఆధునిక



పథం వైపు నడిపించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. దేశంలో సాంకేతిక రంగ అభివృద్ధికి పునాది వేసి, నేటి ఐటీ విప్లవానికి మార్గదర్శకుడిగా నిలిచారని పేర్కొన్నారు. యువతకు ఓటు హక్కు కల్పించడంతో పాటు వారికి వివిధ రంగాల్లో అవకాశాలు కల్పించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. అధికార వికేంద్రీకరణ ద్వారానే గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందని రాజీవ్ గాంధీ విశ్వసించారని గుర్తు చేశారు.దేశ ప్రగతి కోసం దూరదృష్టితో పనిచేసిన మహానేత రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని వేమాన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

# కోదాడలో దారుణం: తమ్మర వాగు వద్ద ఎక్స్పైరీ బిస్కెట్ ప్యాకెట్ల కుప్పలు

**మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం పై ఆగ్రహం**

**చిరు వ్యాపారస్తులతో తమ్మర వాగు చెత్త డంపింగ్ యార్డ్ గా మారి కంపు**

**చూసి చూడనట్టు మున్సిపాలిటీ అధికారుల పనితీరు**

కోదాడ టౌన్,మే 21 ( ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని తమ్మర వాగు వద్ద ఎక్స్పైరీ అయిన బిస్కెట్ ప్యాకెట్లను పడిసిపోవడంతో పరిసరాలు దారుణంగా తయారయ్యాయి.



మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందని ప్రజా ఆరోగ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని ప్రతిరోజు చెత్తను సేకరించే ప్రక్రియ ఉన్నప్పటికీ వాగుల వద్ద ఇలా వ్యర్థాలు పడేయడం మున్సిపాలిటీ అధికారులు పర్యవేక్షణ లోపాన్ని స్పష్టం చేస్తోంది. వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న, ముందస్తు నిబంధనలను జారీ చేయడంలో గాని, జరిమానాలను విధించడంలో గాని అధికారులు విఫలమవుతున్నారు. మున్సిపల్ మరియు ఆహార భద్రతాధికారులు పట్టణంలోని దుకాణాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి. మున్సిపల్ అధికారులు ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవడంలో అశ్రద్ధ వహిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

# పునాదుల్లోనే అభివృద్ధి

**17 నెలలు గడిచినా ఇంకా పునాదుల్లోనే భవనాలు**

**ఉత్తమ్ నిధులు కేటాయిస్తున్న పనుల్లో జాప్యం**

**మండలం కేంద్రంగా ఏర్పడి 9 సంవత్సరాలు**

**నత్తనడకన కొనసాగుతున్న అభివృద్ధి పనులు**

చింతలపాలెం, మే 21 (ప్రజా జ్యోతి) : పునాదుల్లో ఉన్న ఈ భవనం ఏమనుకుంటున్నారు. మన చింతలపాలెం తహశీల్దార్ కార్యాలయం అండి. అదేంటి దీనికి శంకుస్థాపన వేసి 17 నెలలు గడిచింది కదా ఇంకా పునాదుల దశలోనే ఉందని అనుకుంటున్నారా... ఇది మన వ్యవస్థల పనితీరు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మండలంలో పరిపాలన సౌలభ్యం కోసం పలు ప్రభుత్వ భవనాలకు నిధులు మంజూరు చేసి 2024 నవంబర్ 24న అంగరంగ వైభవంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. వీటిలో తహశీల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి భవనాలు, పలు రహదారి అభివృద్ధి పనులు ఉన్నాయి. అయితే వీటిలో చింతలపాలెం – మేళ్లచెరువు రహదారి మినహా మిగతా పనులు మాత్రం ఇప్పటికీ ముందుకు సాగడం లేదు. ప్రభుత్వ భవనాలకు మండల




కేంద్రంలోని 24వ సర్వే నంబర్లో భూమి కేటాయించారు. అయితే కబ్జాలో ఉన్న రైతులు అడ్డుకోవడంతో పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. వారికి ప్రత్యామ్నాయ భూములు కేటాయించడంలో ఆలస్యం కావడంతో ప్రభుత్వ భవనాల నిర్మాణాలు పునాదుల్లోనే మిగిలిపోయాయి.

**అభివృద్ధి చెందేనా..?**

తెలంగాణ సరిహద్దు మండలమైన చింతలపాలెం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2016లో ప్రభుత్వం కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటులో భాగంగా చింతలపాలెంను మండల కేంద్రంగా ప్రకటించింది. పేరుకు మండల కేంద్రం అయినా మౌలిక వసతుల కల్పనలో మాత్రం ఇంకా వెనుకబడి ఉంది. మండల కేంద్రంగా ఏర్పడి 9 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ పలు ప్రభుత్వ కార్యాలయాల్లో సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎండాకాలం కావడంతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వృద్ధులు, మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. క్రిష్టపట్టి నుంచి మండల కేంద్రానికి వచ్చే రహదారులు అధ్వానంగా



మారాయి. దీంతో కొత్తగా ఏర్పడిన మండల కేంద్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాల్సింది పోయి ఇంకా సమస్యల మధ్యనే నిలిచిపోయింది. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి 17 నెలలు దాటినా నిర్మాణాలు పూర్తికాకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యమో, నాయకుల అలసత్వమో గానీ ప్రభుత్వ భవనాల నిర్మాణాలు మాత్రం పునాదుల దశ దాటడం లేదు. అధికార యంత్రాంగం, సంబంధిత శాఖల సమన్వయ లోపం కలిసి చింతలపాలెం అభివృద్ధిని నత్తనడక కంటే అధమ స్థితికి నెట్టేశాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ తీసుకుని అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# దళిత బంధు నిధులు ఇప్పించాలని మంద కృష్ణ కు వినతి

మోత్కూరు, మే 21 (ప్రజా జ్యోతి): మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు సంబంధించిన దళిత బంధు లబ్ధిదారులు గురువారం హైదరాబాద్ లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు.తేదీ :28/01/2025 న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఎండి 2వ విడత దళిత బంధు నిధులకు గ్రౌండింగ్ పూర్తి చేసి లబ్ధిదారులకు నిధులు విడుదల చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆర్డినెన్స్ జారీ చేశారనీ, కొన్ని జిల్లాల కలెక్టర్లు సక్రమంగా ఆర్డినెన్స్ ను అమలు చేశారు కానీ యాదాద్రి జిల్లా కలెక్టర్, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు రెండున్నర సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేస్తున్నారనీ మందకృష్ణ మాదిగ కి వివరించడం జరిగింది. అనంతరం ఆర్డినెన్స్ కాపీలను మంద కృష్ణ మాదిగకి అందించడం జరిగింది. మంద కృష్ణ మాదిగ సానుకూలంగా స్పందించి సంబంధిత మంత్రితో ప్రత్యక్షంగా మాట్లాడతానని, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 2వ విడత దళిత బంధు నిధులు విడుదల అయ్యేలా చొరవ చూపుతానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుషిబాక గణేష్, బాలెంల నరేందర్, జిల్లా శివాజీ, చెడే సైదులు, జక్కుల గిరిబాబు, బుషిపాక సంజీవ ,బండి వెంకటేష్,



శ్రీరాములు, ప్రదీప్, కొండ్ర ప్రభు, నాగరాజు, నిరంజన్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శంకరమ్మ కు సన్మానం

మోత్కూరు, మే 21 (ప్రజా జ్యోతి): తెలంగాణ అమర వీరుడు కాసోజు శ్రీకాంతాచారి మాతృమూర్తి శంకరమ్మ హైదరాబాద్ బుద్ధ భవన్ లో తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డిసిసి యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు వంగాల సత్యనారాయణ



ఆధ్వర్యంలో పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొడిచేడు గ్రామ ఉప సర్పంచ్ బండ లింగయ్య, పొడిచేడు మాజీ ఉప సర్పంచ్ కప్పే వెంకటేశం, పొడిచేడు వార్డు సభ్యులు నల్ల రామ నరసయ్య, అనాజిపురం గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు బీసు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన అన్నదాతలు..

## ధాన్యం తగలబెట్టి వినూత్న నిరసన.. నత్త నడకన సాగుతున్న ధాన్యం కొనుగోళ్లు

## లారీలు రాకపోవడంతో ఆగ్రహానికి గురైన రైతులు

## 30 రోజుల నుంచి కొనుగోలు చేయడం లేదంటున్న రైతులు

## లారీలు రాకనే కొనుగోలు ఆలస్యం అంటున్న సెంటర్ నిర్వాహకులు

నాంపల్లి, మే,21(ప్రజాజ్యోతి): మండలంలోని చిట్టంపహడ్ లో ఎఫ్పీఓ ఆధ్వర్యంలో



ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో గురువారం అన్నదాతలు లారీలు రాక ధాన్యం కొనుగోలు కాక ఆగ్రహానికి గురయ్యారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగుతుందని అన్నదాతలు తీవ్ర వ్యక్తం చేస్తున్నారు. విసిగిపోయిన రైతులు ప్రధాన రహదారిపై రోడ్డుకు అడ్డంగా కంప మండలు వేసి దాన్యం తగలబెట్టి వినుత్నంగా నిరసన తెలిపారు. అనంతరం పలువురు రైతన్నలు మాట్లాడుతూ సీరియల్ నెంబర్ ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం లేదని, రాత్రిపూట దళారుల వ్యవస్థ నడుస్తుందని అన్నారు. రైతుల ధాన్యం గత 30 రోజుల నుండి కొనుగోలు చేయడం లేదని, ధాన్యం కొనుగోలు చేయమంటే నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని రైతులు అన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట వర్షం వస్తే తడిసి తమ ధాన్యం నష్టపోతామని రైతులు తెలిపారు. ఎవరికి తమగోడును చెప్పుకోవాలో తెలియక లారీలు రాక రైతన్నల ధాన్యం కొనుగోలు కాక ప్రధాన రహదారి పై ధాన్యం బస్తాలు తగలబెట్టి నిరసన తెలిపారు. ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదని తెలిపారు. పండించిన పంటను త్వరగా కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేయకపోతే తమ పంటను తామే తగుల పెట్టుకుంటామని హెచ్చరించారు. రోడ్డుపై రైతన్నలు నిరసన తెలపడంతో కాసేపు ఎక్కడ వాహనాలు అక్కడే నిలిచిపోయి అంతరాయం ఏర్పడింది. ఎప్పుడు వర్షం పడుతుందో తెలియని పరిస్థితిలో రైతులు ఆందోళన చెందుతున్నారు. లారీలు రాక ధాన్యం కొనుగోలు ఆలస్యం అవుతుందని, దళారుల వ్యవస్థ లేదని సెంటర్ ఇంచార్జి పురుషోత్తం తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు అబ్బనబోయిన నరసింహ, బచ్చనబోయిన శంకర్, ఈదయ్య, సత్తయ్య, దండిగ నరసింహ, ఆంజనేయులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరపాలి.!

మిర్యాలగూడ, మే 21,(ప్రజాజ్యోతి): జూన్ 2వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరపాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు కోరారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బి ఎల్ ఆర్ )ని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు ఖాజా హామీదుద్దీన్, తెలంగాణ ఉద్యమ నాయకులు మారం శ్రీనివాస్, మహమ్మద్ అస్లాం, మాలోతు దశరథ నాయక్, బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రతినిధులు ఎమ్మెల్యేతో ఆవిర్భావ వేడుకలపై చర్చించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున ఉద్యమంలో పాల్గొన్న ముఖ్య నాయకులను, ఉద్యమ కారులను సన్మానించాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను,ఉద్యమంలో పాల్గొన్న నాయకుల త్యాగాలను నేటి తరానికి గుర్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ ఫోరం నాయకులు మంద సైదులు, చీదళ్ల సత్యనారాయణ,ఇక్బాల్, లింగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# రైస్ మిల్లు యజమానిపై ఎమ్మెల్యే ఆగ్రహం

## ప్రభుత్వ కార్యాలయాల పనులు వేగవంతం చేయాలి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఐలయ్య

ఆలేరు మే 21( ప్రజా జ్యోతి): భువనగిరి రైస్ మిల్లు యజమాని తీరు బాగాలేదని రైతులకు సమాధానం సరిగ్గా ఇవ్వడంలేదని వారు వెంటనే మాట తీరు మార్చుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఫైర్ అయ్యారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతుల కష్టానికి తగిన గౌరవం దక్కేల ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నూతనంగా నిర్మాణంలో ఉన్న



మండల ప్రజా పరిషత్ కార్యాలయం మరియు తాసిల్దార్ కార్యాలయం నిర్మాణ పనులను పరిశీలించి పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పెట్రోల్ డీజిల్ ధరల పెరుగుదలకు నిరసనగా యాదగిరిగుట్ట పట్టణం నుండి మోటకొండూరు మండలం వరకు సైకిల్ యాత్ర చేపట్టారు. ఆరెగూడెం, మోట కొండూరులో ప్రజలతో మాట్లాడుతూ ప్రజా సమస్యలపై తనదైన శైలిలో స్పందిస్తూ సామాన్య ప్రజల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం గా నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నెలరోజులపాటు ఎలక్ట్రానిక్ వెహికల్స్ సైకిల్ మీద ప్రయాణం చేస్తామన్నారు. మోడీ ప్రభుత్వం ఎన్నికలు అయిపోయాక పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం సరికాదు అన్నారు. మోడీ ప్రభుత్వానికి ప్రజలు తొందరలోనే బుద్ధి చెప్తారన్నారు. అందుకు నిరసనగా పెట్రోల్ డీజిల్ వాడకుండా సైకిల్ యాత్ర చేస్తున్నామన్నారు. యాదగిరిగుట్ట నుండి సైకిల్ మీద బయలుదేరి మోటకొండూర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించేంతవరకు సైకిల్ తీరని శపథం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తర్వాతనే సైకిల్ యాత్ర ముగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఈరసారపు గిరి, మండల పార్టీ అధ్యక్షుడు గంగపురం మల్లేష్, సర్పంచులు భూమండ జయమ్మ శ్రీనివాస్, దివ్య మకరజ్యోతి కార్తీక్, ఆకుల శ్రీనివాస్, నాగేష్, లింగారెడ్డి, ఉప సర్పంచ్ లు నికిత మహేందర్, లతా నాగరాజు, పట్టణ అధ్యక్షులు కొమురయ్య, మాజీ ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం, ఝాన్సీ, కవిత, తదితరులు పాల్గొన్నారు

### భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి

## కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ ఘన నివాళి





**కమ్మర్‌పల్లి (ప్రజాజ్యోతి) మే - 21 :** భారతరత్న, దేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కమ్మర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ ఆధునిక భారత స్వాప్నికుడని, దేశంలో సంస్కరణల సృష్టికర్త అని కొనియాడారు. నేడు ప్రపంచంలో భారతదేశం సాంకేతికంగా అగ్రగామిగా నిలిచిందంటే నాడు రాజీవ్ గాంధీ గారు తీసుకువచ్చిన ఐటీ, టెలికమ్యూనికేషన్ విప్లవమే కారణమన్నారు. దేశాన్ని 21వ శతాబ్దంలోకి నడిపించిన దార్శనికుడు ఆయనేనని గుర్తుచేశారు. గ్రామ స్వరాజ్య సాధన కోసం స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా, యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీదేనని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు ఎన్నటికీ చెరగని ముద్ర వేసుకున్నాయని, ఆధునిక భారత నిర్మాణంలో ఆయన చూపిన బాట నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకేట బుచ్చెన్న, మాజీ మండల అధ్యక్షుడు సుంకేట రవి, డీసీసీ నాయకులు మురళి, తక్కురి దేవేందర్, తిప్పిరెడ్డి శ్రీనివాస్, బోనగిరి లక్ష్మణ్, కమ్మర్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు సల్లూరి గణేష్ గౌడ్, పార్టీ నాయకులు బుచ్చి మల్లయ్య, అలకుంటా రాజేష్, వన్నెలా రాజేశ్వర్, నిమ్మ రాజేంద్రప్రసాద్, శివసరం గణేష్, సుమన్, మారుపక నరేష్, సుంకరి విజయ్, కౌడా శైలేందర్, అజర్, పాషా తదితరులు పాల్గొన్నారు.

### ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విద్యాలయం

## వారు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహణ





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) మే. 21** ఇందల్వాయి మండల కేంద్రంలోని లోలం గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని 30 ఏప్రిల్ 2026 నుండి 23 మే 2026 వరకు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లాలోని ఇందల్వాయి గ్రామం లో చెరుకు వరి పరిశోధనా స్థానం రుద్రూరు శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయంలో లాభదాయకత పెంచేందుకు రైతులు పద్ధతులను అనుసరించడం అవసరం. యూరియా వినియోగాన్ని తగ్గించడం ద్వారా ఖర్చులను నియంత్రించవచ్చు. ముఖ్యంగా యూరియా వినియోగాన్ని అవసరానికి మించి వేయకుండా పరిమితం చేయాలి. అధికంగా యూరియా వాడడం వల్ల నేలలోని సహజ పోషకాలు దెబ్బతిని పంటల దిగుబడి పై ప్రతికూల ప్రభావం పడుతుంది అని తెలిపారు. కాబట్టి సమతుల్య ఎరువుల వినియోగం ద్వారా ఖర్చులను తగ్గించడంతోపాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. రాబోయే వానాకాలం సీజన్లో ముఖ్యంగా రైతులు ప్రభుత్వం సూచించిన 8 సన్న రకాల వరి వంగడాలు అయిన బిపిటి - 5204, ఆర్ ఎన్ ఆర్ -15048, కే ఎన్ ఎం - 1638, జైశ్రీరామ్ హెచ్ఎంటి డబ్ల్యూ జి ఎల్ 962, డబ్ల్యూ జి ఎల్ -44, జేజిఎల్ -1798, దొడ్డు రకాలు అయిన ×=-64, ఎం టి యు -1010, కే ఎన్ ఎం -118 రకాలు మాత్రమే వేయాలని మాట్లాడడం జరిగినది, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏవో శ్రీకాంత్ డాక్టర్ శ్వేత సైంటిస్ట్ కెవికె రుద్రూర్. కె వంశీకృష్ణ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్ వ్యవసాయ విస్తరణ అధికారి లోనూ క్లస్టర్ పాల్గొన్నారు

## ఆర్థికసాయం అందజేసిన పదవ తరగతి మిత్రులు



**ప్రజాజ్యోతి బాల్కొండ మే 22** బాల్కొండ మండల కేంద్రానికి చెందిన భోజగోళ్ళ లింగం కొన్ని సంవత్సరాల క్రిందట అనారోగ్యం తో మరణించారు. అతనికి ఇద్దరు ఆడపిల్లలు చిన్నవయస్సు వారు కావడంతో అతని బ్యాచ్ మేట్స్ 1997-1998 సం, పదవతరగతి బ్యాచ్ మిత్రులు అందరు కలిసి తల ఒక చెయ్యి వేసి 40,000రూపాయలు జమచేసి పిల్లల పేరిట పోస్ట్ ఆఫీస్ లో ఒక్కరికి 20,000ల వంతున ఇద్దరికి 40,000ఫిక్సిడ్ డిపాజిట్ చేసారు. మానవత్వం తో తోటి స్నేహితుని కుటుంబానికి బాసటగా నిలిచిన 97-98 బ్యాచ్ మిత్రులను స్థానికులు అభినందించారు. లింగం కుటుంబసభ్యులకు ఎల్లప్పుడూ ఆర్థికంగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమం లో 97-98 బ్యాచ్ మిత్రులు అంబటి నవీన్, ఇరాయి రాజ్ కుమార్, తెడ్డు రాజేశ్వర్, పిప్పెరా భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**ప్రజాజ్యోతి, బాల్కొండ మే 21** నవ భారత నిర్మాత, యువతకు స్ఫూర్తి ప్రదాత, భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఈరోజు బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద గ్రామ శాఖ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఘణ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశం కోసం ప్రాణాలు సైతం ఇచ్చారని ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి మహమ్మద్ యూనిస్,ఉప సర్పంచి గాండ్ల రాజేందర్,మాజీ ఉపసర్పంచి షేక్ వాహబ్,వార్డు సభ్యులు పుల్లాయి నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం రవి, సయ్యద్ రియాజ్ అలీ, నల్లూరి హరికృష్ణ,మల్లేష్ యాదవ్,షేరు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత సైకిళ్ల అందజేత



**రుద్రూర్, మే 21 (ప్రజా జ్యోతి) :** బాన్సువాడ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదివి 10 వ తరగతిలో మండల్ టాపర్ గా వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిల్స్ పంపిణీ చేశారు. ఇందులో భాగంగా రుద్రూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో మండల్ టాపర్ గా నిలిచిన విద్యార్థి అద్నాన్ కు గురువారం కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిల్ ను అందజేశారు. అనంతరం విద్యార్థి తండ్రి ఎండి నసీమ్ ఉద్దీన్ కు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోనేరు చారిటబుల్ ట్రస్ట్ బృందం మార్నెల్లి ప్రకాష్ పటేల్, సున్నం సాయిలు,వడ్ల శేఖర్,ప్రశాంత్ గౌడ్, కటిక రామ రాజు, బోజిగొండ అనిల్, రాజేష్ బాబు, ఏముల నవీన్, ఆలపాటి హరికృష్ణ, గోవురు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ డేలో స్వర్ణం సాధించిన జనగామ రోహిత్ రెడ్డి



**కామారెడ్డి ప్రతినిధి మే 21. (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక "99 రోజుల కార్యాచరణ ప్రణాళిక -- యువజన వారోత్సవాలు"లో భాగంగా జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలో స్పోర్ట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా యువజన మరియు క్రీడల అధికారి (డీవైఎస్వో) రంగ వెంకటేశ్వర్ గౌడ్ హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అలాగే జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు యోగా రాంరెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. క్రీడా పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. జనగామ రోహిత్ రెడ్డి స్వర్ణ పతకం సాధించి ప్రత్యేక ప్రతిభ కనబరిచారు. విజేతలకు పతకాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, యువత క్రీడలను జీవితంలో భాగంగా చేసుకుని శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పతక విజేతలందరికీ అభినందనలు తెలిపారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**కామారెడ్డి ప్రతినిధి మే 21. (ప్రజాజ్యోతి)** జిల్లా కేంద్రంలోని నిజాం సాగర్ చౌరస్తా ప్రాంతంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్. ఈ సందర్భంగా వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వారి సహాయకులకు భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ, యువతకు ఆయన ఒక ఆదర్శమూర్తి అని పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ అతి చిన్న వయసులోనే ప్రధాన మంత్రి పీఠం అధిరోహించారని, యువత రాజకీయాలలో, ఇతర రంగాల్లో ముందుండాలని కోరుకునే వారని, దానికి అనుగుణంగానే ఓటు హక్కు వయసును 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు అవకాశలు కల్పించారని, అలాగే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో కొత్త ఒరవడులు సృష్టించి యువతకు ఉద్యోగ అవకాశలను కల్పించడంలో ముందున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అలే మల్లికార్జున్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సందీప్,మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్,కౌన్సిలర్లు అన్వర్, షేరు, రామ్మోహన్, గణేష్, సత్యం, సిద్దిక్, వాజిద్, అంజాద్, లడ్డు, సాయిలు, జావీద్, బబ్లు,మోతిలాల్, కో-ఆప్షన్ సభ్యులు గొనె సునీత శ్రీనివాస్,మాజీ పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు,చాట్ల రాజేశ్వర్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం



**రామారెడ్డి మే 21(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్స రాని కి గాను ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్లు ప్రారంభమైనాయి. కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సిఇసి, ఈ గ్రూపులో తెలుగు మీడియంలోనూ, ఇంగ్లీష్ మీడియం లోనూ బోధించడం జరుగుతుంది. కావున మండలంలోని విద్యార్థిని విద్యార్థులు అందరూ కళాశాలలో అడ్మిషన్ తీసుకోగలరని కళాశాల సిబ్బంది తెలపడం జరిగింది. కళాశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం తరపున ఎస్సీ, ఎస్టీ 5000/- ,బీసీ 3500-4000/- వరకు విద్యార్థులకు స్కాలర్షిప్స్ సౌకర్యము కలదు, ఉచితమైనటువంటి పూర్తి ఉచిత విద్య అకాడమీ పుస్తకాలు నోటు బుక్కులు మరియు డ్రెస్సులు (2)అకాడమీ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుంది. మండలంలోని విద్యార్థిని విద్యార్థులు ప్రథమ సంవత్సరంలో ఆసక్తి కలిగినటు వంటి గ్రూపులలో అడ్మిషన్ తీసుకోగలరని తెలియజేశారు.ఈ సంవత్సరం నూతనంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉదయం అల్పాహారము మరియు మధ్యాహ్న భోజన పథకం కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూన్ 2 నుండి ప్రారంభించబోతున్నది. ఈ అవకాశాన్ని ప్రథమ సంవత్సరం విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని కోరనైనది.

## మండల టాపర్‌కు సైకిల్ బహుమతి

### - యువతకు క్రికెట్ కిట్లు అందజేత





**బాన్సువాడ ఆర్‌సి, మే 21, ప్రజా జ్యోతి:** బీర్కూర్ మండల కేంద్రంలో విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ, యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించే కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. పదవ తరగతిలో మండల టాపర్‌గా నిలిచిన సున్నం సాయిలు కుమారుడు సుశాంత్‌కు కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిల్‌ను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎన్నారై కోనేరు శశాంక్ సహకారం అందించారు. బీర్కూర్ గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ చేతుల మీదుగా సుశాంత్‌కు సైకిల్ అందజేయగా, గ్రామ యువతకు రెండు క్రికెట్ కిట్లను కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధర్మతేజ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ భావనతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కష్టపడి చదివిన వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు. అలాగే యువత క్రీడల్లోనూ రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ప్రకాష్ పటేల్, వేముల నవీన్, ఆలపాటి హరికృష్ణ, గోవుర్ రమేష్, కృష్ణ, రాజు, మహేష్, తరుణ్, నాగు, సున్నం సాయిలు తదితరులు, యువకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం

### - ప్రజా ప్రతినిధులు పాత్రికేయ మిత్రులు

### - జిల్లా అధికారులు తదితరులను ఆహ్వానించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి ప్రతినిధి మే 21. (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి సమావేశం నేడు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు.ఈ సమావేశం నేడు ఉదయం 10.00 గంటలకు కామారెడ్డి పట్టణంలోని సత్య కన్వెన్షన్ హాల్‌లో జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల పురోగతి, 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, శాఖల సిబ్బందినీ ఆహ్వానిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.

### ఉపాధి హామీ కూలీలకు

## మజ్జిగ పంపిణీ చేసిన సర్పంచ్



**రుద్రూర్, మే 21 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండలంలోని చిక్కడపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు గ్రామ సర్పంచ్ మచ్కురి రమేష్ మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ.. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలీల ఆరోగ్య రక్షణ కోసం మజ్జిగ పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. వేసవి కాలంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కళ్యాణ్, వార్డు మెంబర్లు జల్ల సాయిలు, కుర్మరాజు, బెగరి గోపి, సావిత్రి, పద్మ, జ్యోతి, మంజుల, ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు, గ్రామ పెద్దలు, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ సెంటర్ ఆకస్మిక తనిఖీ

### - డాక్టర్ సురేష్



**రామారెడ్డి మే 21(ప్రజా జ్యోతి)** మెడికల్ ఆఫీసర్ డా. ఎం. సురేష్ అడ్లూర్ ఎల్లారెడ్డి సబ్ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించారు.అన్ని ఆరోగ్య పారామీటర్ పైన సమీక్ష నిర్వహించారు. విధుల టైమ్‌టేబుల్‌ను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.హైపర్‌టెన్షన్, మధుమేహం, కేసుల స్క్రీనింగ్ 100% పూర్తి చేయాలని ఆదేశించారు.వేడి కారణంగా వచ్చే అనారోగ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంఎస్, ఆశా కార్యకర్తలు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### పోక్సో కేసులో

## నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

### - లక్ష రూపాయల జరిమానా

### - కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



**కామారెడ్డి ప్రతినిధి మే 21. (ప్రజాజ్యోతి)** ఫిర్యాదుదారురాలు తేదీ 05-08-2022 నాడు తన కుమార్తె ఉదయం ఎప్పటిలాగే స్కూల్‌కు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లినట్లు తెలిపింది. అయితే సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే స్కూల్‌కు వెళ్లి విచారించగా, ఆమె ఆ రోజు స్కూల్‌కు రాలేదని తెలిసింది. దీంతో బంధువుల ఇళ్లలో, సమీప గ్రామాల్లో కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టినా ఆమె ఆచూకీ లభించలేదు. అనంతరం ఫిర్యాదుదారురాలు తాడ్వాయి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.కేసు వివరాల్లోకి వెళితే..,మహమ్మద్ అబ్దుల్ రహీం (20), తండ్రి మహమ్మద్ అమీర్ హుస్సేన్, ఆటో నడుపుతూ జీవనం సాగించేవాడు. అప్పుడప్పుడు టెంట్ హౌస్‌లో కూడా పనిచేస్తుండేవాడు. టెంట్ హౌస్ సమీపంలోని ఐస్‌క్రీమ్ దుకాణానికి మైనర్ బాలిక తరచూ రావడం గమనించిన నిందితుడు, ఆమెతో మాట్లాడేందుకు ప్రయత్నిస్తూ చనువు పెంచుకున్నాడు. తన స్వార్థ ప్రయోజనాల కోసం పదవ తరగతి చదువుతున్న అమాయక బాలికను లక్ష్యంగా చేసుకుని, ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి "నిన్ను పెళ్లి చేసుకుంటాను" అని నమ్మబలికాడు. బాలిక తాను మైనర్‌నని, తన వెంట పడవద్దని పలుమార్లు చెప్పినా వినకుండా, ఆమెను ఎలాగైనా తన వశం చేసుకోవాలని పథకం పన్నాడు.తన మాటలను నమ్మిన బాలిక వయసు రీత్యా ఏమి జరుగుతుందో పూర్తిగా అర్థం చేసుకోలేని పరిస్థితిని ఆసరాగా తీసుకుని, నిందితుడు ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అంతటితో ఆగకుండా, ముందస్తు ప్రణాళికతో ఆమెను పూర్తిగా తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని నిర్ణయించుకుని, పెళ్లి చేసుకుంటానని మభ్యపెట్టి, భయపెట్టి బలవంతంగా లైంగికంగా వేధించాడు.05-08-2022 నాడు స్కూల్‌కు వెళ్తున్న సమయంలో మాయమాటలు చెప్పి మైనర్ బాలికను కామారెడ్డి రైల్వే స్టేషన్‌కు తీసుకెళ్లి, అక్కడి నుంచి ఢిల్లీకి తీసుకెళ్లాడు. అక్కడ కొంతకాలం వివిధ ప్రాంతాల్లో ఉంటూ ఆమెపై లైంగిక వేధింపులను కొనసాగించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టి, చివరకు ఢిల్లీలో మైనర్ బాలికను గుర్తించి సురక్షితంగా రక్షించారు. అనంతరం బాలిక వాంగ్మూలం ఆధారంగా నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.బాధితురాలి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలను విచారించి నిందితుడు మహమ్మద్ అబ్దుల్ రహీం, తండ్రి అమీర్ హుస్సేన్, తాడ్వాయి గ్రామానికి చెందిన వ్యక్తిని అరెస్ట్ చేశారు. అనంతరం అన్ని రకాల సాక్ష్యాధారాలు సేకరించి పోక్సో చట్టం మరియు ఎస్సీ/ఎస్టి చట్టం కింద కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు.కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికలను పరిశీలించిన జిల్లాలోని ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు (రేప్ ఒ పోక్సో కేసుల విచారణ కోర్టు) జిల్లా న్యాయమూర్తి డా. సిహెచ్. వివిఆర్ వరప్రసాద్ నిందితుడిపై అభియోగాలు రుజువయ్యాయని తేల్చి, అతనికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో సమర్థవంతమైన దర్యాప్తు నిర్వహించి, బలమైన సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించిన అప్పటి డీఎస్పీ ఏ. శ్రీనివాసులు, ప్రస్తుత డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు, పోలీసు తరఫున వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కె. శేషు, సూర్యప్రసాద్, కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత ఎస్‌హెచ్ఓ వై. నరేష్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ రామేశ్వర్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ టి. సాయిబాబులను జిల్లా ఎస్పీ అభినందించారు.

## కంప్యూటర్ యుగానికి బాటలు వేసిన గొప్ప నాయకుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ

– మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, టౌన్ అధ్యక్షులు



**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 21 :** మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందుగుల గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మున్సిపల్ చైర్మన్ శ్రీమతి కానుగు రాధికా భూపతి రాజు మాట్లాడుతూ కేవలం 40 సంవత్సరాలకే చిన్న వయసులోనే భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశాన్ని ఆధునిక భారతదేశంగా నడిపించిన దూరదృష్ట నాయకుడన్నా రు. రాజీవ్ గాంధీ దేశంలోనే సాంకేతిక విద్యకు ప్రాధాన్యం ఇచ్చి కంప్యూటర్ యుగానికి బాటలు వేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ దేశం కోసం గాంధీ కుటుంబం తమ రక్తాన్ని అర్పించింది భారత మాజీ ప్రధానులు శ్రీమతి ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ లు దేశ సమగ్రత కోసం వారి ప్రాణాలే త్యాగం చేశారని కొనియాడారు. పట్టణ పార్టీ అధ్యక్షులు మందుగుల గంగాధర్ మాట్లాడుతూ నేటికీ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అమరులై 30 సంవత్సరాలు పూర్తి అయ్యాయి 1991 మే 21న తమిళనాడులోని పేరంబుదూర్ లో ఎన్నికల ప్రచార సభలో ఎల్ టీ టీఈ ఉగ్రవాదుల ఆత్మాహుతి బాంబు దాడిలో ఆయన మరణించడం దేశానికే తీరని లోటని ఈ మహానేతకు ఘనమైన నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానుగు భూపతి రాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ గారు, సయ్యద్ ఉమర్, బుడ్డ రాజు, పిల్లి కొట్టాల నాగరాజు, దేవుల నాయక్, బాలరాజు యాదవ్, ఎండి ముజామిల్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అమర్ హై! రాజీవ్ గాంధీ! అమర్ హై! అమర్ హై!! అంటూ నినాదాలు చేశారు.!

## తహసీల్దార్ హామీతో రాస్తారోకోకు బ్రేక్

– లారీల కోసం తహసీల్దార్ కార్యాలయానికి తరలివచ్చిన రైతులు

– ధర్నాను అడ్డుకొనేందుకు దిగిన క్యూ ఆర్ టీం



**కొల్చారం (ప్రజాజ్యోతి ) మే 21 :** లారీలు రాక ధాన్యం కల్లాలపై కొనుగోలు కేంద్రం వద్ద గత పదిహేను రోజులుగా మిల్లులకు తరలించక పోవడంతో అగ్రహించిన రైతులు గురువారం మండల కేంద్రం కొల్చారంలో ధర్నా రాస్తారోకో నిర్వహిస్తామని అంసాన్ పల్లి , కొంగోడు, పోతిరెడ్డి పల్లి, జాలాల్ పూర్ నుంచి భారీ ఎత్తున ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలనీ బుధవారం పిలుపునిచ్చారు. ఇది గమనించిన పోలీస్ అధికార యంత్రాంగం ధర్నా చేయకుండా నివారించాలని క్యూ ఆర్ టీం ను ముందుగానే గురువారం ఉదయం దింపింది. పిలుపు నిచ్చిన రైతులు, సర్పంచ్ లు నేరుగా తహసీల్దార్ కార్యాలయం కు వెళ్లి తహసీల్దార్ శ్రీనివాస్ చారికి ఎస్సై మహమ్మద్ మోహినోద్దీన్ లకు లారీల రాకపోవడం వల్ల రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని రైతుల తరపున వివరించారు. రైతన్నల గోసను చూసి లారీలు పంపాలనగ తహసీల్దార్ స్పందిస్తూ లారీలను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా రాస్తా రోకో ను విరమించకొని తిరిగి వెళ్లిపోయారు.తహసీల్దార్ కార్యాలయం వద్ద కొంగోడు సర్పంచ్ స్వామి, పోతిరెడ్డి పల్లి ఉప సర్పంచ్ రాం శశిధర్ గౌడ్, అంశాన్ పల్లి సర్పంచ్ భర్త రమేష్, మండల బీజేపీ అధ్యక్షులు హరీష్, సొసైటీ చైర్మన్ మన్నే రాములు, మాజీ వైస్ ఎంపీపీ సంగమేశ్వర్, సత్యనారాయణ గౌడ్, రవీందర్ గౌడ్, నర్సాగౌడ్, ప్రవీణ్ గౌడ్,దుర్గ గౌడ్ తదితరులు రైతులు ఉన్నారు.

## పట్టణ అధ్యక్షుడు గంగన్నకు సన్మానాల వెల్లువ

– పార్టీ ఏదైనా ఆ కుర్చీ అయనదే

– పట్టణ అధ్యక్షుడికి చైర్మన్ వైస్ చైర్మన్‌ల సన్మానం



**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 21 :** పార్టీ ఏదైనా అధ్యక్షుడు ఆయనే ఎందుకంటే పార్టీ ఆదేశాలను తుచ తప్పకుండా అంకిత భావంతో పాటిస్తు ప్రజాప్రతినిధులు, నాయకుల సహకారంతో ఏ కార్యక్రమాన్ని అయినా అమలు చేసే వ్యక్తి కనుక ఆ కుర్చి అయననే వరిస్తుంది. వయసుతో పనిలేదు ఏ సమావేశంలో అయినా ముందు గానే మైక్ అందుకుంటాడు ఆయనే ప్రస్తుత కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మందుగుల గంగన్న కాగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మందుగుల గంగాధర్ ని నియమించినందున గురువారం మెదక్ మున్సిపల్ చైర్మన్. కానుగు రాధిక భూపతిరాజు , వైస్ చైర్మన్. దొంతి నరేష్ , శాలువాలతో ఘనంగా సన్మానించారు ..రాష్ట్ర నాయకులు మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు మరియు మెదక్ శాసనసభ్యులు రోహిత్ రావు నాయకత్వంలో మెదక్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పథకాలను ప్రజల మధ్యలోకి తీసుకెళ్లి పార్టీ పట్ల ప్రజల ఆదరణ ఉందే విధంగా వారు సూచించారు. సన్మానం చేయడం పట్ల పట్టణ అధ్యక్షులు గంగాధర్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్. రాగి అశోక్ , భూపతి రాజు , సయ్యద్ ఉమర్ , పెల్లి కొట్టాల నాగరాజు , బుడ్డ రాజు, బాలరాజు యాదవ్, దేవుల నాయక్, మహమ్మద్ ముజాంబిల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి భారతీయుడు హింసకు వ్యతిరేకం

సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్



**కౌడిపల్లి ప్రజా జ్యోతి, మే 21:** ప్రతి భారతీయుడు హింసకు వ్యతిరేకంగా ఉండాలని జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు, కౌడిపల్లి గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ అన్నారు. గురువారం కౌడిపల్లి బస్టాండ్ ఆవరణంలో భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ దేశ సమగ్రత, శాంతి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశవ్యాప్తంగా రాజీవ్ గాంధీ వర్ధంతిని “ఉగ్రవాద వ్యతిరేక దినం”గా నిర్వహిస్తూ శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమమే అసలైన రాజకీయమని నమ్మిన రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.అలాగే రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో చేపట్టిన విప్లవాత్మక సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలను ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కౌడ శ్రీనివాస్ గుప్తా, విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు పుండరీకం గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రాగుల భూమయ్య పటేల్, అశోక్ నాయి, నాన్ల వెంకటేశం గుప్తా, కుర్మ లక్ష్మణ్, సత్యనారాయణ గౌడ్, దర్జీ చంద్రం, సంబరపు తిరుమలేష్, మక్బూల్, రమేష్ నాయక్, దేవేందర్ కుమార్, మురళి నాయక్, వెంకటేశ్వర్లు, వడ్ల శ్రీనివాస్ చారి, కౌడిపల్లి కారోబర్ ఎల్లం, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు తప్పని ధాన్య గండం!

– కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి కన్నీటి నిరీక్షణ.! – వేగంగా తూకాలు వేసి ఆదుకోవాలని రైతన్నల వినతి.!





**నర్సాపూర్/మెదక్ మే 21 (ప్రజాజ్యోతి)** నేలతల్లిని నమ్ముకుని, చెమటను నెత్తురుగా మార్చి, కంటిమీద కునుకు లేకుండా ఆరుగాలం శ్రమించిన అన్నదాత.. తాను పండించిన బంగారు పంటను అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాల ముంగిట నరకయాతన అనుభవిస్తున్నాడు. దేశానికి వెన్నుముకగా నిలిచి ప్రపంచానికి అన్నం పెట్టే ఆ రైతన్న, మెదక్ జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాల వద్ద రోజుల తరబడి తూకాల కోసం కల్లల్లో ఒత్తులు వేసుకుని నిరీక్షిస్తున్నాడు. శ్రమకోర్చి గింజ గింజ పోగుచేసిన ఆ కర్షకుడు, నేడు కొనుగోలు ప్రక్రియలో ఎదురవుతున్న ఒడిదుడుకులకు దిక్కుతోచని స్థితిలో విలవిలలాడుతున్నాడు.

**కళ్ల ముందే కష్టం కరుగుతుందేమోనని ఆందోళన..!**

మానవ మనుగడకై మండుటెండలను సైతం లెక్కచేయకుండా అహర్నిశలు శ్రమించిన రైతన్నకు.. పంట చేతికొచ్చే వరకు ఒక భయమైతే, తెచ్చిన ధాన్యాన్ని గట్టెక్కించడం మరో ఎత్తుగా మారింది. కేంద్రాల్లో తగినన్ని తార్పాలిన్లు అందుబాటులో లేకపోవడంతో, ఆకాశంలో కారుమబ్బులు కమ్మినప్పుడల్లా ఆ కర్షకుని గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఎక్కడ అకాల వర్షాలు ముంచెత్తి తన కష్టాన్ని కన్నీటి పాలు చేస్తాయోనని భయాందోళన చెందుతున్నాడు. నీడ లేని కల్లాల్లో, రాత్రింబవళ్లు ధాన్యపు కుప్పలకు కాపలా కాయాల్సిన దుస్థితి నేడు అన్నదాతకు దాపురించింది.

**సమన్వయంతోనే.. సమస్యకు పరిష్కారం!**

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో తూకాలు వేగవంతం కాకపోవడం, మిల్లులకు తరలింపు ఆలస్యం కావడం వల్లనే ఈ కన్నీటి నిరీక్షణ తలెత్తుతోంది. ఒకవైపు ప్రకృతి కన్నెర్ర జేస్తుంటే, మరోవైపు అధికార యంత్రాంగం నెమ్మదిగా వ్యవహరిస్తోందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్నదాతలు సైతం ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం ధాన్యాన్ని ఆరబెట్టి, తేమ శాతం తగ్గించి అధికారులకు సహకరిస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, యుద్ధప్రాతిపదికన కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, తార్పాలిన్ల కొరత తీర్చాలని క్షేత్రస్థాయిలో కర్షక లోకం ముక్తకంఠంతో కోరుతోంది. పాలకులు తక్షణమే స్పందించి తూకాలను పూర్తి చేస్తేనే.. ఆ అన్నదాత కన్నీరు తుడిచి, వారి కష్టానికి తగిన ప్రతిఫలాన్ని, గౌరవాన్ని అందించినట్లవుతుందని సమాజంతో పాటు ప్రకృతి కూడా ఆకాంక్షిస్తోంది.

# ప్రభుత్వ బడిలో కార్పొరేట్ స్థాయి సదుపాయాలు

– ప్రతి రోజు బడికి వచ్చేలా ప్రత్యేక చర్యలు – విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్న ప్రభుత్వ బడి

– ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్










**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 21:** తూప్రాన్ ఉన్న ఎంపీపీ ఎస్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యా రంగంలో కొత్త మార్పులకు శ్రీకారం చుడుతోంది. చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించి, నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, వ్యక్తిగత శ్రద్ధ, ఆధునిక సదుపాయాలతో విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది.ప్రీ ప్రైమరీ విద్యార్థులకు బోధన అందించేందుకు టిటిసి పూర్తి చేసిన ప్రత్యేక టీచర్‌తో పాటు ఒక ఆయాను నియమించారు. చిన్నారులకు పూర్తిగా ఆంగ్ల మాధ్యమంలో బోధన చేయడంతో పాటు ఆటపాటల ద్వారా ఆనందకరమైన విద్యను అందిస్తున్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటూ, ప్రతిరోజూ హోంవర్క్ ఇచ్చి చదువుపై ఆసక్తి పెంచుతున్నారు.పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత కల్పించారు. ప్రతి తరగతి గదిలో ఫర్నిచర్ ఏర్పాటు చేసి సౌకర్యవంతమైన వాతావరణంలో బోధన కొనసాగిస్తున్నారు. ఏఐ ఆధారిత కంప్యూటర్ శిక్షణతో విద్యార్థులను భవిష్యత్తు సాంకేతిక ప్రపంచానికి సిద్ధం చేస్తున్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన అందిస్తున్నారు.ప్రతి విద్యార్థి ప్రతిరోజూ పాఠశాలకు హాజరయ్యేలా ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతున్నారు. ముఖ్యంగా ప్రతిరోజూ సాయంత్రం 6:30 గంటల నుంచి 8:30 గంటల వరకు ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్ స్వయంగా విద్యార్థుల ఇళ్లకు వెళ్లి చదువుపై పర్యవేక్షణ చేయడం విశేషం.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ఉచితంగా రెండు జతల యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజనం, పోషకాహారమైన రాగి జావా అందిస్తున్నారు.ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా మా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నాం. తూప్రాన్ గ్రామ ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్ కోరారు.

## మహిళా కమిషన్ సభ్యులకు ఘన సత్కారం

– చాకలి ఐలమ్మ, అమరవీరుడు శ్రీకాంత చారి కుటుంబాలకు సముచిత గౌరవం





**దౌల్తాబాద్, మే 21 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేత, తెలంగాణ అమరవీరుడు శ్రీకాంత చారి తల్లి శంకరమ్మలను హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి, స్వచ్ఛభారత్ పితామహుడు గాడ్గే బాబా జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వం కోసం పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ కుటుంబానికి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు శ్రీకాంత చారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన గుర్తింపు ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజా పోరాట యోధులు, ఉద్యమకారుల కుటుంబాలకు ప్రజా పాలనలో సముచిత స్థానం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్‌లో బాధ్యతలు స్వీకరించడం ద్వారా మహిళల సంక్షేమం, సాధికారత, హక్కుల పరిరక్షణకు మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజంలో మహిళల అభివృద్ధికి కృషి చేయాలని సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి నారాయణ (రిటైర్డ్ ఏసీపీ), ముత్యాల నరసింహులు, ఆకారం సత్యం, సుద్దాల రాజుతో పాటు పలువురు ప్రముఖులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 50% రాయితీపై జనుము విత్తనాల పంపిణీ




**కొండపాక మే 21 (ప్రజా జ్యోతి ):**–మండలంలోని కుకునూర్‌పల్లి అగ్రోస్ రైతు సేవా కేంద్రంలో ఈరోజు 50 శాతం రాయితీపై పచ్చిరొట్ట జనుము విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులకు మొత్తం 45 క్వింటాళ్ల జనుము విత్తనాలు అందుబాటులో ఉంచారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి గోవిందరాజు మాట్లాడుతూ 40 కిలోల జనుము బస్తా ధర రూ.3110 మాత్రమేనని, రైతులు రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విత్తనాల కోసం రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, సెల్ నెంబర్ తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు శ్రీహరి, రమ్యశ్రీతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## పేదలకు భరోసాగా సీఎం సహాయనిధి



**దౌల్తాబాద్, మే 21 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి పేద మరియు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు వరంగా మారిందని కాంగ్రెస్ నాయకుడు గణేష్ పంచమి అన్నారు. గురువారం మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సూరంపల్లి లింగవ్వకు రూ.45,000, ఎర్ర రాంబాబుకు రూ.27,500 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గణేష్ పంచమి మాట్లాడుతూ ప్రజలు వైద్య చికిత్సలు, అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, ముఖ్యంగా పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అందించే సహాయం వారికి భరోసా కల్పిస్తుందని తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పంచమి రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంచమి వినోద్, వార్డు సభ్యుడు పంచమి రామస్వామి తో పాటు శ్రీనివాస్, బాబు, భాను, అనిల్, స్వామి పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై దాడులు

ఇబ్రహీంనగర్‌లో అక్రమ మద్యం స్వాధీనం



**చిన్నకోడూరు, మే21, (ప్రజాజ్యోతి)** బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని చిన్నకోడూరు ఎస్ఐ చంద్రమోహన్ హెచ్చరించారు. గురువారం నాడు టాస్క్ ఫోర్స్, చిన్నకోడూరు పోలీసులు ఇబ్రహీంనగర్ గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో గ్రామానికి చెందిన గౌరీశెట్టి శ్రీనివాస్, పంతం లక్ష్మణ్ ల వద్ద ఉన్న అక్రమమద్యాన్ని స్వాధీనం చేసుకొని నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా అసాంఘిక, అక్రమ కార్యకలాపాలు జరిగితే వెంటనే 8712667447 నంబర్ కు సమాచారం అందించాలని సూచించారు.

## పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత అందించిన మిరియాల ప్రీతమ్



**శేరిలింగంపల్లి, మే 21 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వెంకుంట చందానగర్ ఎంపీహెచ్ఎస్ ఉర్దూ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసి పై చదువుల కోసం ముందుకు సాగుతున్న పేద విద్యార్థులకు మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిరియాల ప్రీతమ్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ ...చదువే నిజమైన ఆస్తి. విద్యార్థుల ప్రగతే మా లక్ష్యం.మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ విద్యార్థులకు అండగా నిలుస్తుంది అని తెలిపారు.అనంతరం పాఠశాల హెచ్.ఎం ఫిర్దోస్ బేగం మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తు కోసం మిరియాల ప్రీతమ్ గారు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ వారికి ప్రోత్సాహం అందించడం ఎంతో గొప్ప విషయమని,ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సానుభూతిపరులు మహమ్మద్ గౌస్,మల్లెల జయ, పుట్టల శాంత, మీసాల కవిత,సంగీత,నాజియా బేగం,తన్వీర్ బేగం పాల్గొన్నారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు ఫిర్దోస్ బేగం హెచ్.ఎం.ఉర్దూ మీడియం, మహ్మద్ ఫైసల్ పాషా, షహానా బేగం, మస్రత్ టీచర్, నిఖత్ ఫాతిమా,మహ్మద్ అహ్మద్ డిప్యుటేషన్,సిద్ధిక్ నగర్ పాఠశాల,లక్ష్మణ్ నాయక్ .ఎంహెచ్.ఎం తదితరులు పాల్గొన్నారు.

## మీ సురక్ష కార్యక్రమానికి సహకరించండి పని మనుషులు



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 21(ప్రజాజ్యోతి) :** మల్కాజ్ గిరి కమిషనర్ సుమతి(ఐపీఎస్) మల్కాజ్ గిరి కమిషనరేట్ లో మీ సురక్ష అనే కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయడం జరిగిందని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపారు. అపార్ట్ మెంట్ లలో, కాలనీలో ఇతర పని ప్రదేశాల్లో మనకు తెలియని కొందరు వ్యక్తులను ఇంటి పని మనుషులుగా, సెక్యూరిటీ గార్డులుగా ఇతరుల పనులకు మన వద్ద నియమించుకుంటామని, కొందరు కొన్ని నెలలు ఇంటి యజమానులకు నమ్మకంగా పనిచేసి అదను చూసుకొని ఇళ్లలో అపార్ట్మెంట్లలో చోరీలకు పాల్పడి నగలు,డబ్బు, ఇతర విలువైన వస్తువులను తస్కరించి వెళ్లిపోతారన్నారు.ఆ తరువాత ఇంటి యజమానులు వారిని పట్టుకోవడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా కూడా నిరాశే మిగులుతుం దన్నారు. అందుకే చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం కన్నా ముందు చూపుతో పని మనుషులను, సెక్యూరిటీ గార్డులను, ఇతరులను పనిలో చేర్చుకునే ముందు వారికి సంబంధించిన ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, రేషన్ కార్డు ఇతర ఏదైనా గుర్తింపు కార్డును దగ్గర ఉంచుకుంటే భవిష్యత్తులో ఎప్పు డైనా ఎవరైనా నేరాలకు పాల్పడితే పట్టుకోవడానికి సులువుగా ఉండేందుకు కమిషనర్ సుమతి మీ సురక్ష అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని సంక్షేమ కాలనీల అధ్యక్షులు, అపార్ట్మెంట్స్ ఓనర్స్, ఇతరులు పైన ఉన్న ఫోటోలోని స్కానర్ కు వారి వివరాలను అందించవచ్చునని అన్నారు. మరింత సమాచారం కోసం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ 8712662640, అడ్మిన్ ఎస్ఐ నరసింహ ఫోన్ నెంబర్ 8712662284, ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ ఫోన్ నెంబర్ 8712662301,లేదా డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ 8712662282 ఫోన్ నెంబర్లలో సంప్రదించి ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవచ్చన్నారు. ప్రజల భద్రత కోసం మల్కాజ్ గిరి కమిషనరేట్ సిపి సుమతి తీసుకువచ్చిన ఒక మంచి కార్యక్రమం అన్నారు. వివిధ కాలనీల అధ్యక్షులు ఈ కార్యక్రమానికి సహకరించి నేర రహిత కాలనీలుగా తీర్చిదిద్దేందుకు ముందుకు రావాలని అన్నారు.

## దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివి

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్**



**శామీర్ పేట, మే 21, (ప్రజా జ్యోతి) :** దేశ అభివృద్ధికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ అన్నారు. గురువారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతిని పురస్కరించుకొని కొల్తూరులో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్‌తో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లేశం, మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ బసవ రెడ్డి, జైపాల్ రెడ్డి, అనంతరెడ్డి, గురువయ్య, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, యాదగిరి, అఖిలేష్ రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

**- ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**చేవెళ్ల, మే 21(ప్రజా జ్యోతి):** మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేని అని కొనియాడారు.

దేశంలో ఆధునిక ఆర్థిక సంస్కరణలకు రాజీవ్ గాంధీ శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. సాంకేతిక రంగ అభివృద్ధికి, యువతకు అవకాశాల కల్పనకు ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. గ్రామీణాభివృద్ధి, సమాచార సాంకేతిక రంగాలకు బలమైన పునాది వేసిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 13వ వార్డులో ప్రమాదకర విద్యుత్ తీగల సమస్యకు శాశ్వత పరిష్కారం

**కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీ ఫిర్యాదుతో స్పందించిన విద్యుత్ శాఖ**







**పరిగి, మే 21 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు ఖాన్ కాలనీలో ప్రమాదకరంగా వేలాడుతూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్న విద్యుత్ తీగల సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది. స్థానిక కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీ చేసిన ఫిర్యాదుపై స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు అవసరమైన చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించారు. వివరాల్లోకి వెళితే.. ఖాన్ కాలనీలో విద్యుత్ స్తంభాలకు అనుసంధానమైన కొన్ని తీగలు ఇండ్ల మధ్యగా వెళ్లుతూ గోడలకు తాకడం, కొన్ని చోట్ల నేలకు సమీపంగా వేలాడటం వంటి పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో షార్ట్ సర్క్యూట్ ఘటనలు చోటుచేసుకోవడంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. కాలనీలో చిన్నారులు ఎక్కువగా సంచరిస్తుండటంతో తల్లిదండ్రులు భయపడుతూ వచ్చారు. ఈ సమస్యను గత ఏడాది నవంబర్ నెలలో అప్పట్లో మాజీ కౌన్సిలర్ గా వున్న మీర్ తాహేర్ అలీ విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి లిఖితపూర్వకంగా తీసుకెళ్లారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీపడకుండా వారు చేసిన ఫిర్యాదుపై స్పందించిన అధికారులు గత ఫిబ్రవరి నెలలో సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించి ప్రమాదకరంగా ఉన్న తీగలను స్తంభాలకు బిగించి తాత్కాలిక భద్రతా చర్యలు చేపట్టారు. తాజాగా గురువారం మరో విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి తీగలను సక్రమంగా అమర్చడంతో సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. సమస్య పరిష్కారంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై స్పందించిన మీర్ సమీనా తాహేర్ అలీ సేవాభావాన్ని స్థానికులు ప్రశంసించారు. అలాగే సమస్యను పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో చిన్నారులు సురక్షితంగా సంచరించే పరిస్థితి ఏర్పడటంతో తల్లిదండ్రులు ఊపిరిపీల్చుకున్నారు.

# మైల్వార్ గ్రామంలో గ్రామ సభ

- ఇంటి నిర్మాణానికి పర్మిషన్ తప్పనిసరి తీసుకోవాలి
- అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి
- సర్పంచ్ సీమ సుల్తాన్




**బషీరాబాద్ మే 21 ప్రజా జ్యోతి :** అందరి సహకారంతోనే గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని మైల్వార్ గ్రామ సర్పంచ్ సీమ సుల్తాన్ అన్నారు. బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామంలో గురువారం సర్పంచ్ సీమా సుల్తాన్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ నూతనంగా ఎవరైతే ఇంటి నిర్మాణం చేపడతారో వారు తప్పకుండా గ్రామపంచాయతీలో పర్మిషన్ తీసుకోవాలని అన్నారు. గ్రామసభలో అభివృద్ధి పనుల గురించి చర్చించుకొని కొన్ని ముఖ్యమైన అంశాలను తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. గ్రామంలో భూగర్భ మురుగునీటి మార్గం వేయడం జరుగుతుందని త్వరలో మ్యానువల్స్ ఫిటింగ్ చేసి డ్రైనేజ్ లైన్ కలెక్షన్ ఇవ్వటం జరుగుతుందని పేర్కొన్నారు, మైల్వార్ తండాలో సీసీ రోడ్డు 5 లక్షల నిధులతో వేయడం జరిగింది. జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ కాంపౌండ్ వాల్ రెండు లక్షలతో కంప్లీట్ చేయడం జరిగిందని ఎస్ హెచ్ ఎస్ సి భవనం 10 లక్షల నిధులతో, ఎస్సీ వాడా ప్రైమరీ స్కూల్లో కంపడ్వాల్ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వాటర్ గురించి న్యూ మోటార్స్ ఫిటింగ్ చేయడం జరిగిందని, కొన్ని వార్డులలో నీటి సమస్యను కూడా సాల్వ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు, ఇంకా ఏమన్నా సమస్యలున్న ఎమ్మెల్యే ద్వారా నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అందరి సహకారంతో అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. **గ్రామసభలో ఇంటి స్థలం లొల్లి :** గ్రామ సభలో ఇంటి స్థలం గురించి లొల్లి చేసుకోవడం జరిగింది. అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు స్థలం నాదంటే నాది అని గ్రామ సభలో ఒకరిపై ఒకరు వ్యక్తిగతంగా దూషించుకోవడం జరిగింది. నా దగ్గర పర్మిషన్ ఉంది నా దగ్గర పర్మిషన్ ఉంది అని ఇద్దరు వ్యక్తులు గ్రామ సెక్రెటరీ ఫిర్యాదు చేసుకోవడం జరిగింది. ఇద్దరి డాక్యుమెంట్ తీసుకొని పై అధికారులకు నివేదిక పంపి దీనిపై చర్యలు తీసుకుంటామని సెక్రటరీ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ నరసింహులు గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ తమన్న, బిచ్చిరెడ్డి సికిందర్ ఖాన్, ఖలీల్, హనుమంత్ రెడ్డి, హెల్త్ సిబ్బంది, గ్రామ వార్డు మెంబర్స్, ఆశ వర్కర్, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి



- దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిన మహానీయుడు
- ఘనంగా భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు
- ప్రతి యువత రాజీవ్ గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి

-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పి.మహిపాల్ రెడ్డి

**పెద్దేముల్ మే 21 ప్రజా జ్యోతి :** భారత మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు పెద్దేముల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి. మహిపాల్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షురాలు కే. శోభారాణి

మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే భారత దేశానికీ ప్రధానమంత్రి భాధ్యతలు చేపట్టి భారతదేశానికి సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ, టెలికమ్యూనికేషన్ వ్యవస్థను దేశానికీ పరిచయం చేసిన మహనీయుడు అని గుర్తు చేశారు. ప్రపంచ దేశాలకే అగ్రగామిగా దేశాన్ని నిలపాలన్న ఆయన కలలను నిజం చేసిన నాయకుడు అన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపారని కొనియాడారు. ఆయన చేసిన సేవలు మరువలేనివని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రాజీవ్ గాంధీ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని నేటి యువతకు ఆదర్శనీయుడు అన్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలో ఇందిరా గాంధీ విగ్రహ ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన సర్పంచులు అరుణ, చంద్రకళ,నారాయణ గౌడ్, నాగిరెడ్డి,విజయ్, పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు లాల్ రెడ్డి, ఎల్లారెడ్డి, జైతేందర్ రెడ్డి, వై. శ్రీనివాస్ రెడ్డి,ప్రవీణ్ కుమార్,ఎర్ర బాలప్ప,టీపీసీసీ మైనారిటీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కన్వీనర్ ఎం.డి. రియాజ్, వెంకటేష్,రామ్ శెట్టి, ఎం.డి. సాబేర్,డి.వై.నర్సింలు,పడ గాళ్ళ బుజమ్మ,రవిశంకర్, ఇక్బాల్, ఇస్మాయిల్, జైపాల్ రెడ్డి, బాలు,యాదవ్,చందు తదితరులు ఉన్నారు.

## కుకుబీ ప్లే జోన్ అండ్ పార్టీ అరేనా నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** బండ్లగూడ నాగోల్‌లో కుకుబీ ప్లే జోన్ అండ్ పార్టీ అరేనా నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ప్రోటోకాల్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ హార్కర వేణు గోపాల్ రావు హాజరై నిర్వాహకులతో కలిసి నూతన బ్రాంచ్‌ను ప్రారంభించారు. అనంతరం అతిథులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల మానసిక, శారీరక వికాసానికి ఆట స్థలాలు ఎంతో అవసరమని అన్నారు. పిల్లలు సురక్షిత వాతావరణంలో ఆడుకుంటూ ఆనందంగా గడిపే విధంగా ఆధునిక సదుపాయాలతో ఈ ప్లే జోన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కుటుంబ సభ్యులు కలిసి సంతోషంగా గడిపే వేదికగా ఈ పార్టీ అరేనా నిలవాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు మరిన్ని విజయాలు సాధించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం నాగోల్‌లో ఎల్ బీ నగర్, ఏసీపీ కృష్ణయ్య, నాగోల్ సిఐ మక్బుల్ జానీ, అక్షయ్, దినేష్, చందన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి అభివృద్ధికి నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

**- పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్**



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** నాగోల్‌లోని స్వాగత్ గ్రాండ్‌లో మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పనులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజ్గిరి కార్పొరేషన్‌లో తాగునీరు, డ్రైనేజీ, సెంట్రల్ లైట్స్, లా అండ్ ఆర్డర్, చెరువుల్లోకి మురుగు నీరు చేరడం వంటి సమస్యలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనికి శాశ్వత పరిష్కారం అవసరమని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి లక్ష్మారెడ్డి రాజశేఖర్ రెడ్డి మల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్లు ప్రజాప్రతినిధులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



**బషీరాబాద్ మే 21 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి ఆధునిక సాంకేతిక రంగాల పురోగతికి విశేష కృషి చేశారని కొనియాడారు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం గ్రామ అభివృద్ధి సమాచార సాంకేతిక రంగానికి ప్రాధాన్యత ఇవ్వడంలో ఆయన కీలకపాత్ర పోషించరని తెలిపారు. దేశ సమగ్ర ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం అని పేర్కొన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల రాజ వర్ధన్ రెడ్డి, సర్పంచ్ వెంకటేష్ మహారాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, పవన్ ఠాకూర్, నాయక్ సాయిలు గౌడ్, సిద్ధార్థ, ఆర్ఎంపీ డాక్టర్ నర్సింలు, దన్సింగ్, నారాయణ, రియాజ్, గోవర్ధన్ రెడ్డి, రాజు, రాము,సతీష్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్న గుండె గణేష్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి, మే 21 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి మదినగూడ గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో బీజేపీ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జాజి రావు, శ్రీను, రాము, శివ తదితరులు పాల్గొన్నారు.ఈ మహోత్సవానికి రమేష్ ముదిరాజ్ గ్రామస్తులను దేవాలయం కమిటీ సభ్యులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత భారత్ లక్ష్యంగా జాతీయ ఏఐ మౌలిక వసతుల నిర్మాణం




**హైదరాబాద్, మే 21 (ప్రజా జ్యోతి) :** భారత దేశాన్ని 2047 నాటికి 'వికసిత్ భారత్'గా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా హైదరాబాద్‌కు చెందిన ఉర్సా గ్రూప్‌కు చెందిన ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఉర్సా కంప్యూట్ కీలక ముందడుగు వేసిందని ఆ సంస్థ ప్రతినిధులు గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యాక్సిలరేట్ కంప్యూట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ, ఇండియా ఏఐ మిషన్ మాజీ జీఎం(కంప్యూట్) అభిషేక్ దాస్ తో కలసి వారు మాట్లాడుతూ మాట్లాడుతూ 3 వేలకు పైగా బ్లాక్‌వెల్ జీపీయూలతో దేశంలోనే అత్యాధునిక సార్వభౌమ ఏఐ కంప్యూట్ వ్యవస్థను నిర్మిస్తున్నాం అన్నారు. 17 బిలియన్ నుంచి 675 బిలియన్ పరామితుల వరకు ఉన్న ఏఐ మోడళ్లను ప్రాసెస్ చేసే సామర్థ్యం ఈ క్లౌడ్ ప్లాట్‌ఫారమ్‌కు ఉంటుందని తెలిపారు. స్టార్టప్‌లు, పరిశోధకులు, విద్యా సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమలు దేశీయ అవసరాలకు అనుగుణంగా ఎల్ఎంఎం, ఎల్ఎల్ఎంలు, ఎస్ఎల్ఎంలు, డేటాసెట్‌లు, ఏఐ పరిష్కారాలను అభివృద్ధి చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

## కేర్ హాస్పిటల్స్‌లో క్లిష్టమైన గుండె శస్త్రచికిత్స



**హైదరాబాద్, మే 21 (ప్రజా జ్యోతి) :** అత్యవసర వైద్య సేవల్లో ప్రతి నిమిషం ఎంత కీలకమో చాటి చెప్పేలా కేర్ హాస్పిటల్స్ వైద్యులు విజయవాడకు చెందిన 48 ఏళ్ల పంతంగి ధనుంజయుడు ప్రాణాలను కాపాడినట్లు బంజారా హిల్స్ కేర్ హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అభినవ్ జోషి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హాస్పిటల్స్ క్లినికల్ డైరెక్టర్, కార్డియాలజీ విభాగాధిపతి, డాక్టర్ వి.సూర్య ప్రకాశ రావు తోకలసి ఆయన మాట్లాడుతూ 100 కిలోలకు పైగా బరువున్న రోగి తీవ్రమైన శ్వాస ఇబ్బంది, ప్రమాదకరంగా తగ్గిన ఆక్సిజన్ స్థాయిలు, వేగంగా క్షీణిస్తున్న గుండె పనితీరు, పలు ఇతర అనారోగ్య సమస్యలతో ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి చేరుకున్నారని తెలిపారు. మధుమేహం సంబంధిత కిడ్నీ వ్యాధి, తీవ్రమైన ఊబకాయంతో బాధపడుతున్న ఆయనకు గుండె చుట్టూ పేరుకుపోయిన సుమారు 750 మిల్లీలీటర్ల ద్రవాన్ని విజయవంతంగా తొలగించినట్లు తెలిపారు. దీంతో గుండెపై ఒత్తిడి వెంటనే తగ్గి, గుండె పనితీరు క్రమంగా పునరుద్ధరించ బడిందని తెలిపారు.

# కరీంనగర్ కార్పొరేషన్ కు నిధుల వరద

- యూసీఎఫ్ కింద రూ.840 కోట్ల విలువైన పనులకు ఆమోదం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో నిధులు
- హర్షం వ్యక్తం చేసిన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు

కరీంనగర్ బ్యూరో, మే 21( ప్రజాజ్యోతి ) కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు నిధుల వరద రానుంది. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) స్కీం కింద కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం రూ.840 కోట్ల విలువైన పనులకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ మేరకే కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ కార్యదర్శి హీరాలాల్ మిశ్రా నుండి తాజాగా రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ అందింది. ఈ నిధులతో కరీంనగర్ లో స్కై వాక్ లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు, మోడల్ రోడ్లను నిర్మించనున్నారు.డ్రైయిన్లనుపునరుద్దరించనున్నారు. వరద నీటి నివారణ చర్యలకు సంబంధించిన కార్యక్రమాలను అమలు చేయనున్నారు. మొత్తంగా ఈ నిధులు సద్వినియోగమైతే కరీంనగర్ రూపురేఖలే మారబోతున్నాయి. హైదరాబాద్ తరువాత అధునాతన సౌకర్యాలు కరీంనగర్ లో అందుబాటులోకి రానున్నాయి. పట్టణ రవాణా మెరుగుదలకు మోడల్ రోడ్లు, జంక్షన్ల అభివృద్ధి, స్కైవాక్‌లు, నాన్-మోటరైజ్డ్ ట్రాన్స్‌పోర్ట్ సదుపాయాలతోపాటు ఫుట్ ఓవర్ బ్రిడ్జల నిర్మాణం, అభివృద్ధి కోసం రూ. 630 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించగా ఆ ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదం తెలిపింది. అట్లాగే డ్రెయిన్ల పునరుద్దరణ, వరద




నివారణ చర్యల కోసం రూ.130 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించగా ఆమోదం లభించింది. అట్లాగే కరీంనగర్‌లో సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణ రూ.80 కోట్లకు ఆమోదం తెలిపింది. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కు చెందిన అపెక్స్ కమిటీ ఈనెల 11న ఢిల్లీలో సమావేశమై ఈ ప్రతిపాదనలకు సూత్రప్రాయంగా ఆమోదం తెలపడంతోపాటు కమిటీ ఆదేశాల మేరకు గత శనివారం నాడు కేంద్ర అధికారుల బృందం కరీంనగర్ లో పర్యటించి వెళ్లిన విషయం తెలిసిందే. తాజాగా ఆయా ప్రతిపాదనలకు తుది ఆమోదం తెలపడం గమనార్హం. పట్టుపట్టి యూసీఎఫ్ నిధులను సాధించుకున్న బండి సంజయ్ తొలుత రాష్ట్ర ప్రభుత్వం పంపిన యూసీఎఫ్ ప్రతిపాదనల జాబితాలో కరీంనగర్ లేదు. వరంగల్ కార్పొరేషన్ ప్రతిపాదనలను మాత్రమే యూసీఎఫ్ స్కీంలో చేర్చారు. ఖమ్మం- వరంగల్- కరీంనగర్ కారిడార్ ను కూడా ఈ స్కీంలో చేర్చారు. అందులో భాగంగా ఆయా ప్రతిపాదనలకు సంబంధించి డీపీఆర్ (సమగ్ర ప్రాజెక్టు నివేదిక)ను కూడా కేంద్రానికి పంపారు. ఈ విషయం తెలుసుకున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను సైతం యూసీఎఫ్ జాబితాలో చేర్చాల్సిందేనని పట్టుపట్టారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కరీంనగర్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్న వెంటనే కరీంనగర్ అభివృద్ధి, ఆధునీకరణ లో భాగంగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఆగమేఘాల మీద ప్రతిపాదనలు రూపొందించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రానికి పంపారు. ఇదే అంశంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ లను కలిసి ఈ ప్రతిపాదనలను ఆమోదించాలని కోరారు. పలుమార్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతోనూ చర్చించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కరీంనగర్ ప్రతిపాదనలను ఆమోదించాలంటూ పట్టుపట్టారు. బండి సంజయ్ పట్టుదల నేపథ్యంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ నుండి వచ్చిన 3 ప్రతిపాదనలకు యూసీఎఫ్ నేషనల్ అపెక్స్ కమిటీ ఆమోదం తెలిపింది. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) స్కీంలో భాగంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు రూ.840 కోట్ల నిధుల మంజూరు కావడంపట్ల కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ కార్పొరేటర్లు హర్షం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ లకు ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్ కు ఇంత పెద్ద ఎత్తున నిధులు రావడం వెనుక కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ క్రుషి మర్చిపోలేనిదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒత్తడి తేవడంతోపాటు కేంద్రాన్ని ఒప్పించి యూసీఎఫ్ జాబితాలో కరీంనగర్ ను చేర్పించి ఆయా ప్రతిపాదనలకు ఆమోదింప జేయడంలో బండి సంజయ్ ఎనలేని క్రుషి చేశారని పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగాలి

అడిషనల్ కలెక్టర్ లత

కొడిమ్యాల, మే 21 (ప్రజాజ్యోతి): ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగాలని అడిషనల్ కలెక్టర్ లత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఆర్‌డీఓ రఘువరన్‌తో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి





రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు.
అనంతరం శ్రీ దుర్గ మండల సమాఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు పద్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సంఘాల అధ్యక్షులకు శాసనబద్ధ బాధ్యతలపై సీనియర్ సీఆర్పీల ద్వారా శిక్షణ ఇచ్చారు.
ఈ సందర్భంగా డీఆర్‌డీఓ రఘువరన్ మాట్లాడుతూ బ్యాంక్ లింకేజీ ద్వారా పేదలకు రుణాలు అందించి ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలను సజావుగా నిర్వహించాలని, స్నేహ కిశోర బాలికల సంఘాలు ఏర్పాటు చేయాలని, ఎంటర్‌ప్రైజెస్ సభ్యులకు ఉద్యమ్ ఆధార్ నమోదు చేయించాలని, వీఓ భవనాల నిర్మాణంపై దృష్టి పెట్టాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరేష్, ఎంపీడీవో స్వరూప, ఏపీఎం మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం అన్ లోడింగ్ కోసం హమాలీల సంఖ్య పెంచాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ధాన్యం కొనుగోలు ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే-21:(ప్రజాజ్యోతి ) ధాన్యం అన్ లోడింగ్ చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, హమాలీల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ధాన్యం సేకరణ, తూకం వేసిన బస్తాల తరలింపు, వాహనాలు, హమాలీల సంఖ్య పెంచడం, మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ



వేగవంతం చేయడం, తదితర అంశాలపై గురువారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, వ్యవసాయ, తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ముఖ్యంగా ఇప్పటికే లారీలు, ట్రాక్టర్ల ద్వారా మిల్లులకు అపరెల్ పార్క్ కు తరలించిన వాహనాలు అన్ లోడ్ చేయడం వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎన్ని వాహనాలు మిల్లుల వద్ద ఉన్నాయో సంబంధిత అధికారులను ఆరా తీశారు. గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. వర్షాలు పడితే కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

కథలాపూర్, మే 21(ప్రజాజ్యోతి): ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. కథలాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. కలికోట, అంబారిపేట, తాండ్రియాల, గంబీర్‌పూర్ గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్, ధాన్యం సేకరణ ప్రక్రియపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ, రవాణా ప్రక్రియల్లో నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. రైతులు విక్రయించిన ధాన్యానికి సంబంధించిన వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి, రైతుల ఖాతాల్లో సకాలంలో నగదు జమ అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా మిల్లుల వద్ద ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం త్వరితగతిన మిల్లులకు చేరేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, డీసీఓ మనోజ్ కుమార్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## శిక్షణ వినియోగించుకొని.. ఆర్థికంగా ఎదగాలి

ఆర్ సెటీ శిక్షణ కోర్సులతో యువతకు మేలు.... జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆర్ సెటీ శిక్షణా కేంద్రం ప్రారంభం

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే -21 (ప్రజాజ్యోతి) ఉచిత శిక్షణను యువతీ యువకులు వినియోగించు కోవాలని, ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ, బ్యాంకుల సహకారంతో ఆర్ సెటి (రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్) ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ శిక్షణా కేంద్రంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ప్రారంభించారు.
శిక్షణ ఇచ్చే, ట్రైనింగ్, వసతి గదులను ప్రారంభించి.. పరిశీలించారు. ఈ సందర్భంగా మగ్గం వర్క్ కింద శిక్షణ పొంది పలువురు అభ్యర్థులు సిద్ధం చేసిన వస్త్రాలను పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజూ ఎన్ని గంటలు శిక్షణ పొందుతున్నారో ఆరా తీశారు. మగ్గం వర్క్ తర్ఫీదు పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు.
జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో ఉమ్మడి జిల్లా కేంద్రంలోనే ఆర్ సెటీ కేంద్రాలు ఉండేవని, ఇప్పుడు మన జిల్లాలో కూడా అందుబాటులోకి



వచ్చిందని తెలిపారు. జిల్లాలోని యువతీ యువకులు ఇక్కడ అందించే ఉచిత వసతి, భోజనం, శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. శిక్షణలో భాగంగా అందించే ప్రతి మెలకువను ఎంతో శ్రద్ధ, ఆసక్తితో నేర్చుకొని.. స్వయం ఉపాధిలో ఆ అంశాలు వినియోగించాలని సూచించారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ.. ఆర్థిక స్వాతంత్రం సాధించాలని ఆకాంక్షించారు. మరో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపు నిచ్చారు. మార్కెట్, పరిశ్రమల అవసరాలు, అభ్యర్థుల డిమాండ్ కు అనుగుణంగా నూతన కోర్సులు ప్రారంభించాలని, ఏడాది అంతా శిక్షణ అందించాలని నిర్వాహకులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, యూబీఐ డీజీఎం నటరాజ్, ఏజీఎం శ్రీనివాసరావు, ఎల్ డీ ఎం మల్లికార్జున రావు, శిక్షణ కేంద్రం బాధ్యులు, బ్యాంక్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుక లు తుమ్ మధు ఆధ్వర్యంలో కార్యక్రమం

ఐటీవిప్లవం,18ఏళ్లకేఓటుహక్కు రాజీవ్ గాంధీ దూరదృష్టికి నిదర్శ నం:మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.

వేములవాడ,మే,21:ప్రజాజ్యోతి. భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. వేములవాడ పట్టణ అధ్యక్షులు తుమ్ మధు ఆధ్వర్యంలో తిప్పాపురం రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తుమ్ మధు మాట్లాడుతూ.. దేశ సాంకేతిక, సామాజిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశ ప్రగతి కోసం ఆయన చేసిన త్యాగాలు వృథా పోనివ్వబోమని స్పష్టం చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ భారతదేశాన్ని ఆధునిక ప్రపంచం వైపు నడిపించడంలో రాజీవ్ గాంధీ పోషించిన పాత్ర చారిత్రాత్మకమైనదన్నారు. భారతదేశంలో నేడు మనం చూస్తున్న సమాచార సాంకేతిక (ఐటి ) రంగ వృద్ధికి, టెలికాం విప్లవానికి రాజీవ్ గాంధీ అప్పట్లోనే పునాది వేశారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందనే నమ్మకంతో ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించి దేశ రాజకీయాల్లో యువతకు పెద్దపీట వేశారు. అధికార వికేంద్రీకరణ ద్వారా గ్రామీణ ప్రాంతాలు స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి ఆయన ఎనలేని కృషి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు నాణ్యమైన, ఉచిత వసతితో కూడిన విద్యను అందించడం కోసం దేశవ్యాప్తంగా జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేసిన ఘనత ఆయనదేనని నాయకులు కొనియాడారు. దేశంలో అంతర్గత భద్రత, శాంతిని పెంపొందించడానికి అస్సాం, మిజోరాం, పంజాబ్ ప్రాంతాలలో చారిత్రాత్మక శాంతి ఒప్పందాలను కుదుర్చుకున్నారని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపూ రాకేష్, కౌన్సిలర్లు ఏల శ్రీనివాస్, కొక్కుల బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, పీర్ మొహమ్మద్, దుర్గం పరశురాం, కట్కూరి శ్రీనివాస్, ఇన్నారెడ్డి, ముప్పిడి శ్రీధర్, అక్కనపల్లి నరేష్, నాగుల విష్ణు, దండుగుల తిరుపతి, నాగుల మహేష్, నాగుల రవీందర్, అంబాటి చందు, దాడి మల్లేశం, కూర దేవయ్య, దేవేంద్ర, పల్లెపు రాజేందర్, పాల్గొని రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించారు.



## రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

జమ్మికుంట, మే 21(ప్రజాజ్యోతి): మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం గాంధీచౌరస్తాలో ఘనంగా నివాళులర్పించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ములుగురి సదయ్య మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి సాంకేతిక రంగంలో విశేష సేవలు అందించారని తెలిపారు. టెలిఫోన్, సెల్‌ఫోన్, ఇంటర్నెట్ రంగాల అభివృద్ధికి ఆయన తీసుకొచ్చిన సంస్కరణలే కారణమని పేర్కొన్నారు. యువతకు ఓటు హక్కు వయస్సును 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి రాజకీయాల్లో భాగస్వామ్యం కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని కొనియాడారు. యువతే దేశ భవిష్యత్తు అని భావించి వారికి ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు.రాజీవ్ గాంధీ



ఆశయాల సాధన కోసం రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, దుబ్బ మల్లన్న, ముద్దమల్ల రవీందర్, రాజేశ్వరరావు, చందా రాజు, కుదాడి తిరుపతి, మాచర్ల రాజు, ఉగ్గు రమేష్, పాతకాల అనిల్, పొన్నగంటి రవీందర్, బొంగోని వీరన్న, రామ్‌రెడ్డి, పంజాల అజయ్, దొడ్డ శ్రీకాంత్, పొన్నగంటి మధు, సలీం, గంగారపు మహేష్, ఎలగందల శ్రీహరి, దేవనూరు వినయ్, లింగారావు, పోతుల శ్రీనివాస్, చిన్నింటి నాగేందర్, పవన్, ప్రవీణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కారాగారా సందర్శకులకు న్యాయ సహాయ కేంద్రం ప్రారంభం

కరీంనగర్ బ్యూరో, మే 21( ప్రజాజ్యోతి ) నగరంలోని జిల్లా కారాగారంలోని ఖైదీలను కలవడానికి వస్తున్న సందర్శకులకు న్యాయ సహాయం అందించడానికి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే రాణి జిల్లా కారాగారం లో ములాఖాత్ కోసం వస్తున్న సందర్శకుల న్యాయ సహాయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కే రాణి మాట్లాడుతూ కారాగారం లోని ఖైదీల కే కాకుండా ఖైదీలను సందర్శించడానికి వస్తున్న సందర్శకులకు న్యాయ సలహాకైనా, న్యాయసహాయానికైనా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ



ముందుంటుందని తెలియజేశారు. డిప్యూటీ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ సందర్శకులకు న్యాయ సలహాలు అందించారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె రాణి గారితో పాటు లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, జైలర్ లు శ్రీనివాస్, రమేష్ డిప్యూటీ జైలర్ సుధాకర్ రెడ్డి తో పాటు కారాగార సిబ్బంది పాల్గొన్నారు

## తెర్లుమద్ది 5వ వార్డులో నీటి సమస్యకు తక్షణ పరిష్కారం -

సర్పంచ్ బైతి దుర్గమ్మకు కాలనీవాసుల అభినందనలు

ముస్తాబాద్, మే 21 ( ప్రజా జ్యోతి): తెర్లుమద్ది గ్రామం 5వ వార్డులో గత కొన్ని రోజులుగా నెలకొన్న తాగునీటి సమస్యకు గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ ఆధ్వర్యంలో తక్షణ పరిష్కారం లభించింది. నీటి సమస్య కారణంగా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, వారు తమ సమస్యను సర్పంచ్ బైతి దుర్గమ్మ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను గుర్తించిన సర్పంచ్ వెంటనే స్పందించి పాలకవర్గ సభ్యులు మరియు గ్రామ కార్యదర్శి సౌజన్య తో చర్చించి తక్షణ చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఈరోజు సింగిల్ ఫేజ్ మోటారును కొనుగోలు చేసి సంబంధిత ప్రాంతానికి అందజేశారు. అనంతరం మోటారును వెంటనే ఏర్పాటు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. దీంతో 5వ వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ సర్పంచ్ బైతి



దుర్గమ్మ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు స్పందించడం అభినందనీయమని కాలనీవాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బద్ధ రాములు, చిర్రం రమేష్, కొమ్మెట రాజు, కొమ్మెట రాజలింగయ్య, కొండం విష్ణు, జంపెల్లి తిరుపతి, మామిండ్ల కానుకవ్వ శ్రీనివాస్, గోక దివ్య స్వామి, గ్రామ కార్యదర్శి సౌజన్యతో పాటు కాలనీవాసులు శంకర్, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల్లో చిన్నారుల చేరికలు పెంచాలి

ముస్తాబాద్, మే 21 ( ప్రజా జ్యోతి ): ముస్తాబాదు మండలంలోని గ్రామాల్లో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లతో గురువారం రోజున మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నుంచి ఐదు సంవత్సరాల వయస్సు గల పిల్లలు తప్పనిసరిగా అంగన్వాడీ లోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఐదు సంవత్సరాలు పూర్తయిన



పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. బడి బయట పిల్లలు జూన్ నెల తర్వాత ఎవరూ ఉండకూడదని, ప్రతి చిన్నారి విద్యను పొందేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామాల్లో తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను అంగన్వాడి మరియు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయినులు పద్మ, స్రవంతి, జయలక్షి , అనురాధతో పాటు ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

# కిష్టారం సొసైటీ అధ్యక్షుడిగా చింతాల లక్ష్మీనారాయణ

- ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన చింతాల
- సొసైటీ అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకున్న డైరెక్టర్లు






**సత్తుపల్లి మే21(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సొసైటీ అధ్యక్ష పదవులు పదవీకాలం పెంచడంతో, మండల పరిధిలోని కిష్టారం సొసైటీ డైరెక్టర్ల ఆధ్వర్యంలో చింతాల లక్ష్మీనారాయణ ను అందరూ కలిసి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యక్ష పదవికి సహకరించిన స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. గతంలో సొసైటీ డైరెక్టర్ గా పనిచేశానని,నాపై నమ్మకంతో మరింత బాధ్యత పెంచినందుకు ఖచ్చితంగా రైతులకు మెరుగైన సేవలందిస్తానని, రైతుల పంట కొనుగోలు విషయంలో, వారికి అందించే రుణాలలో, జీలుగు విత్తనాలలో ఎటువంటి స్వార్థం లేకుండా మంచి పరిపాలన వారికి అందజేస్తానని తెలిపారు. సొసైటీ పరిధిలోని ఏ నిర్ణయం తీసుకున్న అందరి సమక్షంలో రైతుల అభివృద్ధి కోసం,కలిసి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పదవి రావడం పట్ల రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆయనను శాలువాతో అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో జగన్మోహన్ రెడ్డి, డైరెక్టర్లు నరుకుల్ల అప్పారావు, పల్లె రామకృష్ణ,జువ్వాజి అప్పారావు, బొమ్మరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి,కుమారి,దుర్గ, లోకేశ్వరరావు,కుంజా రాము, సిబ్బంది రాంబాబు,గణపతి రెడ్డి,కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వరరావు ఉన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం: మంత్రి పొంగులేటి

- ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**సత్తుపల్లి మే21(ప్రజా జ్యోతి)** స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 36వ వర్ధంతి వేడుకలను పట్టణంలోని మెయిన్ రోడ్ లో గల మున్సిపల్ కార్యాలయం ముందు, స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన వర్ధంతి వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశ ప్రజల సేవ పట్ల అంకితభావంతో పనిచేసి, నిరుపేదల అభివృద్ధి ఎలా జరగాలి అనే బృహత్తర ప్రణాళికతో దేశాన్ని ముందుకు నడిపించారని, నమ్మకద్రోహంతో ఆయన ప్రాణాలు తీసుకున్నారని, అలాంటి మహానుభావుడుకు నివాళులర్పించడం బాధాకరమని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా నిరుపేదలబ్దికోసం విద్యా విధానం,ఉపాధి హామీ, మహిళా సాధికారత, స్కాలర్షిప్ పథకం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదల అభివృద్ధి అనేది చూపించిన మహానుభావుడని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు దోమ ఆనంద్ బాబు, నీరజ ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ కౌన్సిలర్లు, కొత్తూరు సర్పంచ్,ఉప సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# భానుడి ప్రతాపం మండుతున్న ఎండలతో నిర్మానుష్యంగా మారిన ఖమ్మం వీధులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉదయం 9 గంటల నుంచే సూర్యుడు నిప్పుల చెరుగుతుండటంతో ఎండ తీవ్రత రికార్డు స్థాయిలో నమోదవుతోంది. ఉదయం నుంచే మొదలవుతున్న తీవ్రమైన వడగాల్పులు, ఎండ వేడికి ప్రజలు బయటకు రావడానికే జంకుతున్నారు. సాధారణంగా నిత్యం వేలాది మందితో, వాహనాల రాకపోకలతో ఎప్పుడూ రద్దీగా ఉండే నగరంలోని ప్రధాన కూడళ్ళు ప్రస్తుతం జనం లేక వెలవెలబోతున్నాయి. ఎండ తీవ్రత ఏ స్థాయిలో ఉందంటే నగరంలోని రోడ్లన్నీ జనసంచారం లేక "జనగణమన" అంటూ వెక్కిరిస్తున్నట్లుగా పూర్తిగా నిర్మానుష్యంగా మారిపోయాయి. ముఖ్యంగా నగరంలో అత్యంత కీలకమైన ప్రాంతాలైన పాతలు బస్టాండ్ సెంటర్ కొత్త బస్టాండ్ ఆవరణ ఎన్టీఆర్ సర్కిల్‌జడ్పీ సెంటర్ వంటి ప్రధాన కూడళ్లలో ఎక్కడ చూసినా రోడ్లన్నీ బోసిపోయి కనిపిస్తున్నాయి. వ్యాపార సముదాయాలు సైతం కస్టమర్లు లేక వెలవెలబోతున్నాయి. మధ్యాహ్నం సమయం కాకముందే రోడ్లపై కర్ఫ్యూ వాతావరణం తలపిస్తోంది. అత్యవసర పనులు ఉంటే తప్ప ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావడం లేదు. ప్రయాణికులు లేక అటు బస్సులు, ఇటు ఆటోలు కూడా ఖాళీగా దర్శనమిస్తున్నాయి. రాగల కొన్ని రోజుల పాటు ఎండలు ఇలాగే కొనసాగే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా నీరు,మజ్జిగ, కొబ్బరిబొండాలు ఎక్కువగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు మధ్యాహ్నం వేళల్లో బయటకు రాకుండా ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు.

# రోగులకు ఉత్తమసేవలు అందించాలి

- వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి
- వైస్ చైర్మన్ జూపల్లి, మున్సిపల్ కమిషనర్ దీపక్ రెడ్డి
- ప్రభుత్వహాస్పటలలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసిన వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్





**అశ్వారావుపేట, మే 21, ప్రజాజ్యోతి** : ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద రోగులకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, మున్సిపల్ కమిషనర్ దీపక్ రెడ్డి అన్నారు. గురువారం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ వార్డులను సందర్శించి, రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది ఖచ్చితమైన సమయపాలన పాటించాలని,ప్రభుత్వ ఆసుపత్రులను నమ్ముకుని వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని,విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి వారికి అందుతున్న వైద్యం, మందుల పంపిణీ, అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్న వారు ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మందులు ఉచితంగా, సకాలంలో అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో డా. మౌనిక, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు మిండా హరిబాబు, చిన్నంశెట్టి శ్రీను, నార్లపాటి మౌనిక, నార్లపాటి దివాకర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూపల్లి ప్రమోద్, తాడేపల్లి రవి, నంద్రు రమేష్,కాసాని పద్మ శేఖర్, పలువురు వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం: మంత్రి పొంగులేటి

- జూన్ 2 నుంచి రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ప్రారంభం
- అటవీ - రెవెన్యూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి చర్యలు
- ధరణి సమస్యల పరిష్కారానికి భూ భారతి ద్వారా రీ సర్వే
- సత్తుపల్లిలో రెవెన్యూ, గృహ నిర్మాణం, అటవీ భూముల సమస్యల అంశాలపై నిర్వహించిన సదస్సులో పాల్గొన్న మంత్రి పొంగులేటి















**సత్తుపల్లి మే21(ప్రజా జ్యోతి)** ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని,రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం సత్తుపల్లిలోని ఎంఆర్ గార్డెన్స్‌లో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలా లకు సంబంధించి రెవెన్యూ, గృహ నిర్మాణం, అటవీ భూముల సమస్యల అంశాలపై నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమం లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అండగా నిలిచే ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలు ఎన్నుకున్నారని, అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ,ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గురుకులాల్లో డైట్ ఛార్జీలు, కాస్మొటిక్ ఛార్జీల పెంపు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా, సంక్షేమాన్ని ఆపకుండా రైతును రాజుగా చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోనే 72 వేల ఉద్యోగాలు కల్పించామని, త్వరలో కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని పేర్కొన్నారు. 22 వేల 500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, ఇప్పటివరకు 1.25 లక్షల ఇండ్లు పూర్తయ్యాయని, జూన్ నాటికి మరో లక్ష ఇండ్లు పూర్తవుతాయని తెలిపారు. జూన్ 2న ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత ప్రారంభమవు తుందని వెల్లడించారు. ఇల్లు నిర్మించుకుంటున్న పేదల ఖాతాల్లో నేరుగా రూ ..5లక్షల రూపాయల సహాయం జమ చేస్తున్నామని, ప్రతి సోమవారం నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. పాలేరు ప్రజాదర్బార్‌లో వచ్చిన 22 వేల దరఖాస్తుల్లో 9,500 దరఖాస్తులు గృహాలకు సంబంధించినవేనని చెప్పారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. అటవీ-రెవెన్యూ సరిహద్దు వివాదాలు, రెవెన్యూ శాఖలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. ధరణి కారణంగా ఏర్పడిన భూములకు సంబంధించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. బేతుపల్లి, నారాయణపురం పరిసర గ్రామాల్లోని భూములను అధికారులు సర్వే చేసి, పొజిషన్‌లో ఉన్న అర్హులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించాలని ఆదేశించారు. రుద్రాక్షపల్లి, బుగ్గపాడు, వెంకటగిరి, తదితర గ్రామాల్లో ఉన్న అటవీ-రెవెన్యూ సరిహద్దు వివాదాలను వర్షాకాలం లోపు జాయింట్ సర్వే ద్వారా పరిష్కరించాలని సూచించారు. ఇసుక, మట్టి వంటి చిన్న చిన్న కారణాలతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయవద్దని అధికారులను ఆదేశించారు. ముల్కలపల్లిలో కొత్త ఇసుక రీచ్ మంజూరు చేశామని, అక్కడి నుంచి నాణ్యమైన ఇసుక సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వ అధికారులు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని, న్యాయబద్ధమైన ప్రతి సమస్య పరిష్కారం తన బాధ్యత అని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ సత్తుపల్లి పరిధిలోని రెవెన్యూ, గృహ నిర్మాణం, అటవీ భూముల సమస్యలపై సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. పాలేరు నియోజకవర్గ ప్రజా దర్బార్ కార్యక్రమంలో 22 వేల దరఖాస్తులు అందాయని, వాటిలో 14 వేల దరఖాస్తుల విచారణ పూర్తయిందన్నారు. ప్రతి దరఖాస్తును అర్హత ఆధారంగా పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలు రీ సర్వే ద్వారా పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. తిరుమలాయపాలెం మండలంలో రీ సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామాలకు కనీస స్థాయిలో కూడా ఇండ్లు మంజూరు కాలేదన్నారు. గతంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు కూడా రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక వసతులకు ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే కల్పించామని తెలిపారు. మొదటి విడతలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, వాటిలో 1,500 ఇండ్ల గృహప్రవేశాలు నిర్వహించామని, రాష్ట్రం లోనే ఇందిరమ్మ పథకం అమలులో సత్తుపల్లి నియోజకవర్గం ముందంజలో ఉందన్నారు. జూన్ 2 నుంచి ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత ప్రారంభమవుతుందని చెప్పారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న 18 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇండ్ల స్థలాలుగా మార్చి భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేసేలా ప్రభుత్వం అనుమతించాలని మంత్రిని కోరారు. అటవీ శాఖ అధికారులు చిన్న, చిన్న అంశాలకు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఈ విధానం మారాలని అన్నారు. చంద్రాయపాలెం, బుగ్గపాడు, రామచంద్రపురం, ఏరుగట్ల గ్రామాలలో అటవీ-రెవెన్యూ శాఖలు సంయుక్త సర్వే నిర్వహించి రైతులకు పట్టాలు అందించాలని, నారాయణపురం గ్రామంలోని ఆర్ఎస్ఆర్ సమస్యను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వాల వల్ల ఏర్పడిన భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం భూ భారతి పోర్టల్‌ను ప్రవేశపెట్టిందన్నారు. లైసెన్స్ సర్వేయర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి లైసెన్సులు మంజూరు చేసినట్లు చెప్పారు. పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని, సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల్లో ఉన్న రెవెన్యూ, అటవీ భూ వివాదాల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గతంలో పట్టా ఉండి ప్రస్తుతం పట్టాలు లేని రైతులకు వెంటనే పట్టాదారు పాస్ పుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసిపి వసుంధర యాదవ్, సత్తుపల్లి ఎఫ్.డి.ఓ. మంజుల, సత్తుపల్లి మునిసిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, ఏఎంసి లు నీరజా ప్రభాకర్, దోమ ఆనంద్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్ల, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక వారోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

- పర్యాటక ప్రాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలి - జిల్లా కలెక్టర్ అంకిత్





**కొత్తగూడెం కలెక్టరేట్, మే 21,(ప్రజా జ్యోతి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న పర్యాటక వారోత్సవాల సందర్భంగా జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఐడిఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, పర్యాటక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సహజ సిద్ధమైన అటవీ ప్రాంతాలు, జలాశయాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు, పర్యావరణ పర్యాటక ప్రాంతాలు విస్తారంగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన కిన్నెరసాని, భద్రాచలం దేవస్థానం, తుమ్మలచెరువు, బెంగాలపాడు, పర్ణశాల తదితర ప్రాంతాలను సోషల్ మీడియా వేదికల ద్వారా దేశవ్యాప్తంగా ప్రజలకు చేరవేయాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు తమ వీడియోలు, ఫొటోలు, ప్రత్యేక కథనాల ద్వారా పర్యాటక ప్రాంతాల విశిష్టతను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, చిన్న వ్యాపారులు, హస్తకళాకారులు, గిరిజన ఉత్పత్తుల విక్రేతలకు ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు . జిల్లాలోని పర్యాటక ప్రదేశాల సహజ సౌందర్యం, ఆధ్యాత్మిక ప్రాధాన్యత, చారిత్రక విశేషాలను ఆకర్షణీయంగా ప్రజలకు చేరవేస్తే మరింత మంది పర్యాటకులు జిల్లాకు వచ్చే అవకాశముందని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా పర్యాటక ప్రాంతాల ప్రచారం వేగంగా విస్తరిస్తోందని, యువత ఎక్కువగా డిజిటల్ వేదికలను వినియోగిస్తున్న నేపథ్యంలో ఇన్‌ఫ్లుయెన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రత పరిరక్షణ, ప్రకృతి సంరక్షణ, స్థానిక సంప్రదాయాలకు గౌరవం కల్పించేలా ప్రచారం చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి పర్యాటక ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పర్యాటక వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని పర్యాటక ప్రాంతాల విశేషాలు, చారిత్రక ప్రాధాన్యత, సందర్శనీయ స్థలాల వివరాలతో రూపొందించిన గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యటక శాఖ, జిల్లా క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి , వివిధ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మధుబాబు యూత్ సభ్యులు



**సత్తుపల్లి మే21(ప్రజా జ్యోతి)** గంగారం గ్రామపంచాయతీ లో గల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మట్టా దయానంద్, దాసరి మధుమోహన్ రెడ్డి యువసేన సభ్యుడు బెజవాడ మనోజ్ కుమార్ వారి మేనకోడళ్ళు నూతన వస్త్ర అలంకరణ శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మధుబాబు యూత్ సభ్యులు హాజరై, చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో మధుబాబు యూత్ సభ్యులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## పాల్వంచలో రెండు రోజులపాటు నీటి సరఫరా అంతరాయం

**పాల్వంచ, మే 21, ప్రజాజ్యోతి:** పాల్వంచ పట్టణంలోని బిసిఎం రోడ్డు అంబేద్కర్ సెంటర్ ప్రధాన కూడలి వద్ద మంచినీటి పైప్‌లైన్ మరమ్మత్తు పనులు చేపట్టనున్న నేపథ్యంలో పట్టణంలో రెండు రోజులపాటు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. మే 22 మరియు 23 తేదీల్లో నిర్వహించనున్న మరమ్మత్తు పనుల కారణంగా నీటి సరఫరా నిలిపివేయాల్సి వస్తుందని తెలిపారు. అందువల్ల పట్టణ ప్రజలు ముందస్తుగా అవసరమైన మేరకు మంచినీటిని నిల్వ చేసుకుని అధికారులకు సహకరించాలని కోరారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

పరకాల, మే 21,( ప్రజా జ్యోతి):
పరకాల పురపాలక సంఘం పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ తెలిపారు. టీయూఎఫ్ఐడీసీ నిధులతో రూ.42.50 లక్షల వ్యయంతో సీఎస్ఐ స్కూల్ నుంచి పిడుగుబండ వరకు సీసీ రోడ్డు నిర్మాణ



పనులను ఆయన ప్రారంభించారు. ఈ రోడ్డు పూర్తయిన తర్వాత శ్మశాన వాటికలకు సౌకర్యవంతమైన రాకపోకలు కలుగుతాయని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి మున్సిపాలిటీ కట్టుబడి ఉందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు దుబాసీ వెంకటస్వామి, బొచ్చు శ్యామల, బెజ్జంకి పూర్ణచారి, గుడేల్లి సదన్ కుమార్, కుక్కల విజయ్‌కుమార్, బండి శ్రీధర్, కొయ్యడ శ్రీనివాస్, పాలకుర్తి శ్రీనివాస్, సూదమల్ల రమేష్, అల్లె దశరథం, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సీహెచ్ రంజిత్, గంజి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య సమావేశంలో గ్రామాభివృద్ధి, స్వావలంబనపై అవగాహన

రాయికోడ్ మే 21 (ప్రజాజ్యోతి)
మండల కేంద్రంలో ఈ రోజు నిర్వహించిన మండల మహిళా సమాఖ్య (ఐకేపీ) సమావేశంలో మహిళల ఆర్థిక స్వావలంబన, గ్రామాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపుపై సభ్యులకు విస్తృతంగా




అవగాహన కల్పించారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా గ్రామీణాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని సమావేశంలో సూచించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ద్వారా చేపట్టవలసిన ఆదాయ వృద్ధి కార్యక్రమాలు, ఉపాధి హామీ పనుల్లో భాగస్వామ్యం, చిన్న వ్యాపారాల ప్రోత్సాహం, పశుసంవర్ధక మరియు గ్రామీణ జీవనోపాధి కార్యక్రమాలపై సభ్యులకు వివరించారు. గ్రామీణ మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న రుణ సదుపాయాలు, వడ్డీ రాయితీలు, బ్యాంకు లింకేజీ కార్యక్రమాలు, సామాజిక భద్రత పథకాలు మరియు ఇటీవల ప్రకటించిన సంక్షేమ పథకాల గురించి సమావేశంలో తెలియజేశారు. అర్హులైన ప్రతి మహిళ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందేలా సంఘ నాయకులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళలు ఐక్యంగా ముందుకు వచ్చి సంఘాల బలోపేతానికి కృషి చేయాలని, గ్రామీణాభివృద్ధిలో మహిళల పాత్ర మరింత పెరగాలని సమావేశంలో ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంఎం షరీఫ్, ఎంపీఓ అంజలి దేవి, ఇన్చార్జి ఏపిఎం శివయ్య, సీసీలు నర్సింలు, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## ఎండలు బీభత్సం.. తట్టుకోలేక ప్రజల ఇక్కట్లు

- ఉక్క పోతతో ఉక్కిరిబిక్కిరి
- అమ్మానుషంగా మారిన రోడ్లు
- మధ్యాహ్నం బయటకు రావాలంటేనే భయం

రాయికోడ్ మే 21 (ప్రజా జ్యోతి):
మండలంలో ఎండలు రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తున్నాయి. ఉదయం నుంచే మండుతున్న ఎండలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మధ్యాహ్న సమయానికి ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో రోడ్లు అమ్మానుషంగా మారాయి. అత్యవసర పనులు



ఉన్నవారు తప్ప ప్రజలు బయటకు రావడానికి భయపడుతున్నారు. ప్రధాన రహదారులు, బస్టాండ్లు, మార్కెట్ ప్రాంతాలు మధ్యాహ్న సమయంలో నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. ఎండ వేడి కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి కోసం ప్రజలు అవస్థలు పడుతుండగా, పలుచోట్ల చల్లని పానీయాల దుకాణాల వద్ద రద్దీ పెరిగింది. ఎండ తీవ్రత కారణంగా రోడ్లపై ప్రయాణించే వాహనదారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్విచక్ర వాహనదారులు తలకు గుడ్డలు కట్టుకుని ప్రయాణిస్తున్నారు. కూలీలు, రైతులు ఉదయం, సాయంత్రం సమయాల్లోనే పనులకు వెళ్తున్నారు. వైద్యులు ప్రజలకు అవసరం లేకపోతే మధ్యాహ్న సమయంలో బయటకు రావద్దని సూచిస్తున్నారు. ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు తీసుకోవాలని, చిన్నపిల్లలు, వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా ప్రభుత్వం తాగునీటి సౌకర్యాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వాన

మొదటిపేజీ తరువాయి..

రికార్డు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏపీలో అత్యధికంగా పిడుగురాళ్లలో 48.1, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా ముత్తారంలో 46.5, సూర్యాపేట జిల్లా మునగాలలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మార్కాపురం జిల్లా కనిగిరిలో అత్యధికంగా 48.3 డిగ్రీలు నమోదు కాగా, కృష్ణా జిల్లా కంకిపాడులో 47.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలోని 18 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. 20 జిల్లాల్లోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సోమవారం వరకు ఎండల తీవ్రత కొనసాగనుందని అధికారులు తెలిపారు. తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లిలో 46.4, మహబూబాబాద్ జిల్లా కురవిలో 46.3, ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లో 46.2, సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్‌లో 46.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని 20 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు దాటాయి. భానుడి భగభగలతో జనం ఇంటి నుంచి కాలు బయట పెట్టడానికి భయపడుతున్నారు. ఏమైనా అత్యవసర పరిస్థితి



నమోదయ్యాయి. ఏలూరు జిల్లా చింతలపూడిలో 47.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు, పల్నాడు జిల్లా అచ్చంపేటలో 47.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు, ఎన్టీఆర్ జిల్లా నందిగామలో 47.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు, ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో 46.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు, బాపట్ల జిల్లా ఇంకొల్లులో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యాయి. ఏపీలోని వేటపాలెం (బాపట్ల), నందివాడ (కృష్ణా)ల్లో 47.6 డిగ్రీలు, ఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడు, ప్రకాశం జిల్లా అద్దంకిలో 47.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏలూరు జిల్లా అల్లిపల్లిలో 47.3 డిగ్రీలు, నందనమారెళ్ల (మార్కాపురం)లో 46.6, కూనవరం (పోలవరం)లో 46.5, కావలి (శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు)లో 46.4, తెనాలి (గుంటూరు)లో ఎదురైనా ఎండలకు హడలిపోతున్నారు. గత వారం నుంచి ఉదయం మొదలు కొని సాయంత్రం వరకూ తీవ్రమైన ఉక్కపోతతో పాటు సెగలు కక్కే ఎండే కనిపిస్తూ ఉండటంతో సాధారణమైన పనులు చేసుకోవడానికి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వృద్ధులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఈ ఎండలకు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. ఏసీలు ఉన్న వారు ఏసీ చాటను, ఫ్యాన్లు ఉన్నవారు ఫ్యాన్ల మాటునే సేద తీరుతూ ఊపిరి పీల్చుకుంటున్నారు. సాయంత్రం ఆరు దాటితే గానీ ఎండ తీవ్రత తగ్గకపోవడంతో ఈ ఎండల నుంచి ఎప్పుడు ఉపశమనం పొందుతామా అని ఎదురుచూస్తున్నారు ప్రజలు.

## ఎబోలా వైరస్ విజృంభణ

### ఇండియా-ఆఫ్రికా సమిట్ వాయిదా
### ఎయిర్‌పోర్ట్‌లో అడ్వయిజరీ జారీ

న్యూఢిల్లీ,మే21(ప్రజాజ్యోతి):
ఆఫ్రికాలో ఎబోలా వైరస్ విజృంభిస్తోంది. ముఖ్యంగా కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ వంటి దేశాల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది. ఈ పరిణామాల నడుమ దిల్లీ వేదికగా ఈ నెల 28-31 తేదీల మధ్య జరగాల్సిన 'ఇండియా - ఆఫ్రికా ఫోరమ్ సమిట్' వాయిదా పడింది. భారత్, ఆఫ్రికన్ యూనియన్ కలిసి ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. కొత్త తేదీలను పరస్పర సంప్రదింపుల ద్వారా ఖరారు చేస్తామని తెలిపింది. ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రజారోగ్యానికి సంబంధించి విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సమస్య పరిష్కారానికి ఆఫ్రికా సీడీసీ, సంబంధిత సంస్థలకు మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని విదేశాంగశాఖ పేర్కొంది. మరోవైపు.. ఎబోలా వైరస్ వ్యవహారంలో దిల్లీ ఎయిర్‌పోర్టు అధికారులు కీలక అడ్వైజరీ జారీ చేసిన విషయం తెలిసిందే. కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ నుంచి వచ్చే ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జ్వరం, తలనొప్పి, నీరసం, కండరాల నొప్పులు తదితర సమస్యలు కనిపిస్తే వెంటనే ఎయిర్‌పోర్టు వైద్య బృందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎబోలా కారణంగా ఇప్పటివరకు 139 మంది మృతి చెందారు. దాదాపు 600 అనుమానిత కేసులను గుర్తించారు.



కాంగోలో వైరస్ వ్యాప్తిని ఎదుర్కొనేందుకు తమకు మరింత సామగ్రి, సిబ్బంది అవసరమని అధికార వర్గాలు, సహాయక బృందాలు కోరాయి. మొదటి మరణం నమోదైన బునియా ప్రాంతానికి దాదాపు 20 టన్నుల సహాయ సామగ్రిని తరలించినప్పటికీ.. ఐసొలేషన్ గదుల కొరత కారణంగా వైద్యులు సాధారణ వార్డుల్లోనే ఎబోలా అనుమానిత రోగులకు చికిత్స అందిస్తున్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో మరణమృదంగం

మొదటిపేజీ తరువాయి..

మేంటని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు లేడు.. రాస్తారోకో జరగని రహదారి లేదని అన్నారు. ఇవాళ బూతులు తిడుతున్న రైతులే.. రేపు వాతలు పెడతారని హెచ్చరించారు. కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు రైతు చేతిలోనే కౌంట్ డౌన్ మొదలైందని అన్నారు. రైతుకు రక్షణగా కేసీఆర్ అమలుచేసిన ఒక్కో పథకానికి గత రెండేన్నరేళ్లుగా పాతరేసిన మీరు మీ చేతకానితనంతో అన్నదాత వెన్నువిరిచారు. ఇవాళ మీ అరాచక పాలన ఆనవాళ్లు పరాకాష్టకు చేరాయి. అష్టకష్టాలు పడి పండించిన పంటను కొనే దిక్కులేక రెండునెలలుగా రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆర్థనాదాలు చేస్తున్నారు. చేతకాని మీ సర్కారు నిర్వాకం వల్ల తెలంగాణ వ్యాప్తంగా ఏ మూలన చూసినా ఈరోజు రైతులు నిత్యం ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలతో హోరెత్తిస్తున్నారు. పంట అమ్ముకుందామనే ఆశతో వచ్చిన రైతులు రోజుల తరబడి పడిగాపులు పడలేక కొనుగోలు కేంద్రాల్లోనే గుండెపగిలి కుప్పకూలుతున్నా మీ సర్కారుకు చీమకుట్టినట్టు కూడా లేదు. 70 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టడంలో మీకున్న శ్రద్ధలో ఒక్క శాతం రైతులపై పెట్టి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. మీ కుర్చీని కాపాడుకోవడానికి ఢిల్లీకి మూటలు మోయడం తప్ప రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనాలన్న సోయి మాత్రం మీలో కనిపించడం లేదు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద దాదాపు పదిమంది రైతులు వడదెబ్బకు తోడు సర్కారు చేసిన ద్రోహానికి తమ నిండు ప్రాణాలు కోల్పోయారు. ధాన్యం కుప్పలు మీ అసమర్థతకు ప్రత్యక్ష సాక్ష్యాలు. విలువైన భూములను తెగనమ్మి వేలకోట్లు దోచుకోవాలన్న ఉత్సాహం తప్ప రైతుల పంటలను కొనాలన్న ధ్యాస మీలో ఏమాత్రం కనిపించడం లేదు. వరంగల్ నుంచి ఖమ్మం దాకా అనేక జిల్లాల్లోని కొనుగోలు కేంద్రాల్లో




రోజుకు కనీసం ఒక్కటంటే ఒక్క లారీ లోడ్ కూడా ఎత్తడం లేదు. చివరికి గన్నీ బ్యాగు కోసం రైతులే 50 రూపాయల చొప్పున డిపాజిట్ చేసే దుస్థితి తెచ్చినందుకు మీరు, మీ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి. అన్నదాతలు అడుగడుగునా పడిగాపులు పడుతుంటే వాటిని వదిలేసి, పర్యాటక వారోత్సవాలు నిర్వహించాలన్న మీ సర్కారుకు ప్రాధాన్యతలే కాదు, చివరికి పోయి కూడా లేదని తేలిపోయింది. కేసీఆర్ హయాంలో మూడు నెల ముందు నుంచే పంటల కొనుగోలు ప్రణాళికలను పకడ్బందీగా అమలుచేసే వారు. గన్నీ బ్యాగుల నుంచి మొదలుకుని రైతుల ఖాతాల్లో పంట డబ్బులు సకాలంలో జమ అయ్యేదాకా నిరంతర సమీక్షలతో పర్యవేక్షించేవారు. కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల నుంచి తమ పంటను కాపాడుకునేందుకు చివరికి టార్పాలిన్లు కూడా సమకూర్చలేని మీ కాంగ్రెస్ సర్కారు ఉండి రైతులకు ఏం ప్రయోజనం అన్నారు. 60 రోజులు గడిచినా కొనుగోలు కేంద్రాల్లో కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు మరణశాసనం రాసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రమంతా రైతుల నిరసనలు హోరెత్తుతున్న ఈ తరుణంలో 23న నిర్వహించే కేబినెట్ సమావేశంలోనైనా లెంపలేసుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టండని కెటిఆర్ తన లేఖలో కోరారు.

## లోన్ రికవరీ ఆగడాలకు కళ్లెం

న్యూఢిల్లీ,మే21(ప్రజాజ్యోతి):
రుణాలు తిరిగి చెల్లించని సందర్భంలో వాటిని వసూలు చేసే విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త ప్రతిపాదనలతో ముందుకొచ్చింది. లోన్ల రికవరీ పేరుతో కస్టమర్లను వేధించే బ్యాంకులకు అడ్డుకట్ట వేసేందుకు కఠిన నిబంధనలను ప్రతిపాదించింది. ఈమేరకు 'కండక్ట్ ఆఫ్ రెగ్యులేటెడ్ ఎంటిటీస్ ఇన్ రికవరీ ఆఫ్ లోన్స్ అండ్ ఎంగేజ్‌మెంట్ ఆఫ్ రికవరీ ఏజెంట్స్' పేరిట ముసాయిదా నిబంధనలను ప్రతిపాదించింది. దీనిపై మే 31 వరకు వాటాదారులు, ప్రజల అభిప్రాయాలను సేకరించనుంది. అక్టోబర్ 1 నుంచి ఈ నిబంధనలు అమలు చేయనుంది. వ్యక్తిగత, కారు, హోమ్‌లోన్ విషయంలో రుణగ్రహీత సకాలంలో తిరిగి చెల్లింపులు చేయనప్పుడు మొబైల్‌ఫోన్‌ను లాక్ చేయడం, దాని ఫీచర్లను నిలిపివేయడం వంటివి బ్యాంకులు చేయకూడదని పేర్కొంది. ఒకవేళ ఆ మొబైల్ ఫోన్ లేదా టాబ్లెట్‌ను కొనుగోలు చేయడానికి సదరు బ్యాంకే లోన్ ఇచ్చి ఉంటే, అప్పుడు మాత్రమే ఫోన్ ఫీచర్లను నిలిపివేసే హక్కు బ్యాంకుకు ఉంటుందని ఆర్‌బీఐ స్పష్టంచేసింది. అది కూడా సదరు లోన్ బకాయి పడి 90 రోజుల గడువు దాటి ఉండాలి.

# హత్నూరలో ధాన్యం కొనుగోలు నిర్లక్ష్యంపై కలెక్టర్ సీరియస్

**డిసిఓ హత్నూర ఎంపీడీవో, ఏపీఎంలకు షోకాజ్ నోటీసులు జారీ**

**ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరిక**

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :
హత్నూర మండలంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో చోటుచేసుకున్న నిర్లక్ష్యం, సమన్వయ లోపాలు, పర్యవేక్షణలో వైఫల్యాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్, హత్నూర ఎంపీడీవో బి.శంకర్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ రాజశేఖర్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.హత్నూర మండలంలో ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు సంతృప్తికరంగా నిర్వహించబడటం లేదని గుర్తించామని, కొనుగోలు కేంద్రాల వద్ద పర్యవేక్షణ, మానిటరింగ్, సమన్వయంలో తీవ్ర లోపాలు ఉన్నట్లు వెల్లడైందన్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ పరిస్థితిలో మార్పు రాకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఫీల్డ్ స్థాయిలో సమర్థవంతమైన పర్యవేక్షణ లేకపోవడం, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జాప్యాలు చోటుచేసుకోవడం, సంబంధిత శాఖలు, ఏజెన్సీల మధ్య సమన్వయం లోపించడం వల్ల కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరుగుతున్నట్లు గుర్తించామన్నారు ,రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు సకాలంలో పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ధాన్యం కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, మూడు రోజుల లోగా తమ వివరణ సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

## సంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం

### జాతీయ రహదారిపై పల్టీలు కొట్టిన కారు!

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :
సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సదాశివపేట పట్టణ పరిధిలోని





జాతీయ రహదారి 65పై, మద్దికుంట చౌరస్తా వద్ద ఓ కారు అదుపుతప్పి పల్టీలు కొట్టింది. జహీరాబాద్ వైపు వెళ్తున్న కారును, ఒక లారీ ఓవర్ టేక్ చేయబోయి పక్కనుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో కారు అదుపుతప్పి హైవేపై నుంచి పల్టీలు కొట్టుకుంటూ కిందకు పడిపోయింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో కారులో ముగ్గురు ప్రయాణికులు ఉన్నారు. వీరంతా మహారాష్ట్రకు చెందిన వారిగా గుర్తించారు. ప్రమాదంలో ఒకరికి తలకు తీవ్ర గాయాలు కాగా, మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ ద్వారా క్షతగాత్రులను సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, మెరుగైన చికిత్స కోసం తాము ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్తామని గాయపడిన వారు అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం.

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ విభాగము

జిల్లా కలెక్టర్ కార్యాలయము, ఆదిలాబాద్

ఫారం-VII

(పబ్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్)

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధకమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ 25(1) అనుసరించి)

జిల్లా కలెక్టరు ఫైల్ నెం. జి1/1371/2024 తేది: .05.2026
ఆర్డీఓ ఫైల్ నెం. బి/225/2025 తేది: .05.2026

ఈ దిగువ నిర్దిష్టపరిచిన ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ (అర్బన్) మండలము మరియు ఖానాపూర్ గ్రామములోని మొత్తము విస్తీర్ణము ఎ.1.20 గుంటలు భూమి ప్రజాప్రయోజనం నిమిత్తం అనగా అమృత్ ప్రాజెక్ట్ 2.0 పథకం క్రింద ఆదిలాబాద్ మునిసిపాలిటీ STPల నిర్మాణం కోసం ప్రాజెక్టు నిర్మాణము నిమిత్తం సదరు భూసేకరణ ప్రకటన జారీ చేయనైనది.

ఇట్టి అమృత్ ప్రాజెక్ట్ 2.0 పథకం, ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.ఆర్.టి.నెం. 762 MA & UD (UBS) శాఖ తేది: 29.09.2023 ననుసరించి భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 చాప్టర్-II మరియు -III పరిధి నుండి మినహాయింపు ఇవ్వబడినది.

కావున ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ (అర్బన్) మండలము మరియు ఖానాపూర్ గ్రామములోని మొత్తం విస్తీర్ణము ఎ.1.20 గుంటలు భూమి ఈ క్రింది అనుబంధంలో చూపిన వానిని పైన చూపిన అమృత్ ప్రాజెక్ట్ 2.0 పథకం క్రింద ఆదిలాబాద్ మునిసిపాలిటీ STPల నిర్మాణము నిమిత్తం నిర్మాణంనకు అవసరమైనందున భూమిని సేకరించుటకు ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

షెడ్యూలు

గ్రామము : ఖానాపూర్ గ్రామము మండలము : ఆదిలాబాద్ (అర్బన్) జిల్లా : ఆదిలాబాద్

| క్రమ సంఖ్య | సర్వే నెం. | బీట్ నెం | సర్వే విస్తీర్ణం | పట్టా | ఎంజాయ్ మెంట్ | పట్టేదార్ పేరు | కాస్తుదారు/ హక్కుదారు | చెట్లు/ బోర్ వెల్/ ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 68 /2 | 68 /79 | 1.20 | పట్టా | 1.20 | శ్రీ వకుళ భరణం వేదవ్యాస్ తండ్రి : వి. ఆదినాథ్ | స్వంతం | లేదు |
| సంపూర్ణ మొత్తం | | | 1.20 | | 1.20 | | | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ (అర్బన్) మండలము మరియు ఖానాపూర్ గ్రామములోని మొత్తం విస్తీర్ణం ఎ.1.20 గుంటల గుర్తించనైనది.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైన పని దినములలో మరియు కార్యాలయము పని వేళలలో జిల్లా కలెక్టరు ఆదిలాబాదు/రాజస్వ మండల రెవెన్యూ అధికారి ఆదిలాబాద్ గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సం/-. రాజస్వ మండలాధికారి మరియు భూసేకరణ అధికారి ఆదిలాబాద్
సం/- అదనపు కలెక్టర్ ఆదిలాబాద్
సం/-. జిల్లా కలెక్టర్, ఆదిలాబాద్

DIPR RO.NO:222/LA/PP/Advt/Pub/2025-26

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967